# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,115 | పేజీలు -12 | శనివారం - 21 - ఫిబ్రవరి - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, Yadadri Bhuvanagiri



లోకల్ గైడ్ www.localguidenews.com తెలంగాణ

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094


## రాజ్యాంగం ఖూనీ అవుతుంటే రాహుల్ ఎందుకు స్పందించరు?



- ఈసీ నిద్రపోతున్నదా?.. కాంగ్రెస్ దౌర్జన్యం చేస్తుంటే ఏం చేస్తున్నది? క్యాతనపల్లిపై గవర్నర్ జోక్యం చేసుకోవాలి
- గాంధేయవాదిగా చెప్పుకొంటున్న మీనాక్షి నటరాజన్ ఏం చేస్తున్నరు?
- చట్టం కాంగ్రెస్‌కు చుట్టం అన్నట్టుగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోబోము
- రేవంత్ ప్రజామోదం కోల్పోయారు
- అందుకే పోలీసు లాఠీని నమ్ముకొని ప్రభుత్వాన్ని నడుపుతున్నరు

# త్వరలో మంత్రుల కమీషన్ల చిట్టా..

## మంత్రుల మెడలు వంచి ఆరు గ్యారంటీలు అమలయ్యేలా చేస్తాం

- ఒవైసీ కళ్లల్లో ఆనందం చూడటం కోసమే జీహెచ్ఎంసీని మూడు ముక్కలు
- 2029 నాటికి దేశంలో ఎక్కడా కాంగ్రెస్ పాలన ఉండదు
- ఐఏఎస్‌ల దందాలు బయటపెడతాం: బండి సంజయ్
- ఢిల్లీ పర్యటనలతో పాలన గాలికి... బీజేపీ చీఫ్ రాంచందర్‌రావు



హైదరాబాద్: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) కాదని...అది తెలంగాణ కరప్షన్, కమీషన్, కలెక్షన్ కాంగ్రెస్ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. వివిధ దర్యాప్తు సంస్థల అధికారులు రాష్ట్ర మంత్రుల అవినీతిపై ఆధారాలు సేకరిస్తున్నారని, మంత్రుల అవినీతికి కొందరు ఐఏఎస్ అధికారులే మధ్యవర్తులుగా ఉన్నారని, అతి త్వరలో మంత్రుల కమీషన్ల చిట్టాతోపాటు ఐఏఎస్ అధికారుల దందాలన్నీ బయటపెడతామని సంజయ్ హెచ్చరించారు. గురువారం రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు, బండి సంజయ్ సమక్షంలో కరీంనగర్ 10వ డివిజన్ ఇండిపెండెంట్ కార్పొరేటర్ సౌగాని కొమరయ్య పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ 2029 నాటికి దేశంలోని ఏ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పాలన మిగతా.. 2లో

## రాజ్యసభ అభ్యర్థులపై త్వరలో స్పష్టత



న్యూఢిల్లీ: తెలంగాణలో ఖాళీ కానున్న రెండు రాజ్యసభ స్థానాలకు పార్టీ అభ్యర్థుల ఎంపికపై అధిష్టానం వద్ద చర్చ జరిగిందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. రెండు, మూడురోజుల్లో తనతో పాటు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మరోసారి చర్చిస్తామని హైకమాండ్ చెప్పిందన్నారు. గురువారం ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో జరిగిన నేతల భేటీ అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. మంత్రివర్గ విస్తరణపై చర్చ జరగలేదని, దీనిపై సీఎం హైకమాండ్‌తో మాట్లాడతారని మహేశ్‌గౌడ్ చెప్పారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని త్వరలోనే ఢిల్లీకి పిలిపించి మాట్లాడతామని ఏఐసీసీ చెప్పిందన్నారు. అన్ని అంశాలపై రాహుల్ ఆరా: ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల విధి విధానాలను, రాష్ట్రానికి సంబంధించి రాజకీయంగా, ప్రభుత్వ పరమైన అన్ని అంశాలపై రాహుల్ గాంధీ ఆరా తీశారని చెప్పారు. మున్సిపల్ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించినందుకు హైకమాండ్ అభినందించిందని చెప్పారు. రాష్ట్ర మంత్రుల అభిప్రాయాలను పార్టీ పెద్దలు విన్నారని, అన్ని అంశాలపై తమకు దిశానిర్దేశం చేశారని తెలిపారు. తమ ప్రభుత్వానికి ఇంకా మూడేళ్ల సమయం ఉందని, హామీలన్నీ అమలు చేసి, శభాష్ అనిపించుకుని, మళ్లీ అధికారంలోకి వస్తామని మహేశ్‌గౌడ్ ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు.

# ఉప్పాడ మత్స్యకారుల అభ్యున్నతికి ప్రణాళిక సిద్ధం

## పిఠాపురం పర్యటనలో ప్రకటిస్తా



- ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ వెల్లడి
- ఆర్అండ్‌బీలో కొత్తగా హిందూపురం డివిజన్ ఏర్పాటు
- ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం

అమరావతి: 'ఉప్పాడ తీరప్రాంత మత్స్యకారుల సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా అన్ని శాఖల సమన్వయంతో సమగ్ర ప్రణాళిక రూపొందించాం. త్వరలో పిఠాపురం పర్యటనలో ఈ ప్రణాళికను ప్రకటించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. నిర్దిష్ట లక్ష్యంతో రూపొందించిన ఈ ప్రణాళిక ఉప్పాడ తీరప్రాంత మత్స్యకారుల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపుతుందని ఆశిస్తున్నా' అని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. 'గత ఏడాది అక్టోబరు 9న కాకినాడ కలెక్టరేట్‌లో మిగతా.. 2లో

## తమిళ రాజకీయాల్లో బిగ్ ట్విస్ట్: స్టాలిన్ కూటమిలోకి 'కెప్టెన్' పార్టీ!



- డీఎంకే, డీఎండీకే మధ్య పొత్తు ఖరారు
- సీఎం స్టాలిన్‌తో ప్రేమలత విజయకాంత్ భేటీ
- అన్నాడీఎంకేకు షాకిస్తూ కీలక రాజకీయ పరిణామం
- డీఎండీకేకు 7 అసెంబ్లీ, ఒక రాజ్యసభ సీటు ఆఫర్
- కెప్టెన్ ఉన్నప్పుడే ఈ పొత్తు కుదరాల్సిందన్న ప్రేమలత

## తండ్రి పేరు అక్కర్లేదు.. బిడ్డకు తల్లే సర్వస్వం

ఒంటరి తల్లుల హక్కులపై బాంబే హైకోర్టు చారిత్రాత్మక తీర్పు



- బిడ్డ గుర్తింపునకు తండ్రి పేరు తప్పనిసరి కాదన్న బాంబే హైకోర్టు
- అత్యాచార బాధితురాలి బిడ్డ స్కూల్ రికార్డుల నుంచి తండ్రి పేరు తొలగించాలని ఆదేశం

# రూ.488 కోట్లతో మరో భారీ ట్రంపెట్!

- బుద్వేల్ వద్ద ఔటర్‌కు అనుసంధానం
- అంతర్జాతీయ హంగులతో నిర్మించనున్న ట్రంపెట్ ఇంటర్‌ఛేంజ్




హైదరాబాద్: అవుటర్ రింగ్ రోడ్డుపై మరో భారీ ట్రంపెట్ ఇంటర్ ఛేంజ్‌కు ప్రణాళిక సిద్ధమవుతోంది. టెండర్లు పిలిచేందుకు హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ(హెచ్ఎండీఏ) కార్యాచరణ షురూ చేసింది. రాజేంద్రనగర్ పరిధి హిమాయత్‌నగర్ చెంత బుద్వేల్ వద్ద హెచ్ఎండీఏ భారీ లేఅవుట్ అభివృద్ధి చేస్తోంది. ఈ భూమిని రెండేళ్లక్రితం వేలం ద్వారా విక్రయించింది. ఇక్కడినుంచి అవుటర్‌కు తొలుత డబుల్ డెక్కర్ ఇంటర్‌ఛేంజ్ కోసం పనులు ప్రారంభించారు. కొంత వరకు పనులు కూడా చేపట్టారు. తాజాగా భారీ ట్రంపెట్ ఇంటర్ ఛేంజ్‌గా మార్పులు చేశారు. శంషాబాద్ ఓఆర్ఆర్ ఎగ్జిట్-17 నుంచి పరిగి ఆర్ఆర్ఆర్ వరకు సుమారు 55 కిలోమీటర్ల పొడవుతో రేడియల్ రోడ్డు-2 నిర్మాణం కోసం హెచ్ఎండీఏ ప్రణాళిక సిద్ధం చేస్తోంది. దీన్ని రాజేంద్రనగర్, శంషాబాద్, బుద్వేల్ నుంచి వాహనాలు వెళ్లేలా అనుసంధానం చేసేందుకు భారీ ట్రంపెట్ ఇంటర్‌ఛేంజ్‌ను నిర్మించనున్నారు. ఈ ఇంటర్‌ఛేంజ్ ద్వారా రేడియల్ రోడ్డు-2, ఓఆర్ఆర్-గచ్చిబౌలి, ఓఆర్ఆర్-శంషాబాద్-విమానాశ్రయం, బుద్వేల్ మధ్య ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా మార్గం సుగమం చేస్తుంది. ఈ ప్రాజెక్టు మొత్తం అంచనా వ్యయం రూ.488 కోట్లు.




## త్వరలో 'ఎస్ఐఆర్'... తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్రాలకు ఈసీ లేఖ

- బీహార్‌లో ఇప్పటికే పూర్తయిన 'ఎస్ఐఆర్' ప్రక్రియ
- ఎస్ఐఆర్ ప్రక్రియ కోసం సన్నాహకాలను త్వరగా పూర్తి చేయాలన్న ఈసీ
- రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్లకు ఈసీ లేఖ

## సర్పంచ్‌లకు ఏపీ సర్కార్ గుడ్ న్యూస్.. నిధుల వినియోగానికి గ్రీన్ సిగ్నల్




- 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగానికి అనుమతిస్తూ ఉత్తర్వులు
- జనవరి 5 నాటి తీర్మానాల మేరకు నిధులు వాడుకోవాలని సూచన
- వేగవంతం కానున్న పంచాయతీల్లో పెండింగ్ బిల్లుల చెల్లింపులు



## కల్తీని వదిలేసి హెరిటేజ్‌పై బురద జల్లడమేంటి

- పాలు లేకుండా నెయ్యి తీసే టెక్నాలజీ తాడేపల్లి ప్యాలెస్‌లో ఉందేమో!
- టీటీడీ నెయ్యి సరఫరాపై జగన్ ఆరోపణలకు మంత్రి అనిత కౌంటర్
- హెరిటేజ్‌కు, ఇందాపూర్ కంపెనీకి ఎలాంటి సంబంధం లేదని స్పష్టీకరణ
- సాక్షి పేపర్, భారతీ సిమెంట్ ధరలు పెరిగిన విషయాన్ని గుర్తుచేసిన అనిత
- వైవీ సుబ్బారెడ్డి హయాంలోనే నెయ్యి కల్తీ జరిగిందని తీవ్ర ఆరోపణలు

అమరావతి: తిరుమల తిరుపతి దేవస్థానానికి (టీటీడీ) నెయ్యి సరఫరా అంశంలో వైసీపీ అధినేత జగన్ ఇవాళ మీడియా సమావేశంలో చేసిన ఆరోపణలపై ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అసలు సమస్య అయిన కల్తీని పక్కనపెట్టి, సంబంధం లేని హెరిటేజ్ సంస్థపై జగన్ బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆమె మండిపడ్డారు. గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె, జగన్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. మిగతా.. 2లో

# 2 లక్షల మందికి ఉద్యోగాలు

## యూనివర్సిటీలు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో అధ్యాపక పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

- ఉగాదికి జాబ్ క్యాలెండర్
- గ్రౌండింగ్ అయిన పరిశ్రమల నుంచి ఈ ఏడాది 2 లక్షల మందికి ఉద్యోగాలు
- వివిధ అంశాలపై సమీక్ష సందర్భంగా విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేశ్
- ఉపాధి కల్పనపై సమీక్షిస్తున్న మంత్రి లోకేశ్



అమరావతి: రాబోయే ఉగాదికి జాబ్ క్యాలెండర్ విడుదల చేయనున్నట్లు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. ఇందులో రాష్ట్రంలోని యూనివర్సిటీలు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో అధ్యాపక పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ కూడా ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల ఆత్మహత్యలు, మానసిక ఒత్తిడి నివారణకు సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా కోచింగ్ సెంటర్ల నియంత్రణ రూపకల్పనపై ప్రజాభిప్రాయాన్ని తీసుకోవాలని సూచించారు. ఉండవల్లి నివాసంలో అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటుకు ముందుకొచ్చిన విదేశీ యూనివర్సిటీలకు ప్రోత్సాహకాలు, విధివిధానాలపై చర్చించారు. మిగతా.. 2లో

### సర్పంచ్‌లకు ఏపీ సర్కార్ గుడ్ న్యూస్..
## నిధుల వినియోగానికి గ్రీన్ సిగ్నల్

అమరావతి: రాష్ట్రంలోని గ్రామ పంచాయతీ సర్పంచ్‌లకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగానికి అనుమతి ఇస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారికంగా ఆదేశాలు ఇచ్చింది. ప్రభుత్వ తాజా నిర్ణయంతో గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న బిల్లుల చెల్లింపు ప్రక్రియ వేగవంతం కానుంది. జనవరి 5వ తేదీన గ్రామ పంచాయతీలు చేసిన తీర్మానాల ఆధారంగా ఈ నిధులను వినియోగించుకోవాలని ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ఇప్పటికే పూర్తి చేసిన పనులకు సంబంధించిన వివరాలను మెజర్‌మెంట్ పుస్తకాలలో నమోదు చేసి ఉంటే, ఆ బిల్లులను చెల్లించవచ్చని తెలిపింది. గ్రామాల్లో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు చాలాకాలంగా పెండింగ్‌లో ఉండటంతో సర్పంచ్‌లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో, 15వ ఆర్థిక సంఘం నిధులను వాడుకునేందుకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడం వారికి ఊరట కలిగించే అంశం. ఈ నిర్ణయంతో పంచాయతీల్లో నిలిచిపోయిన చెల్లింపులకు మార్గం సుగమం అయినట్లయింది.

### రాజ్యాంగం ఖూనీ అవుతుంటే
## రాహుల్ ఎందుకు స్పందించరు?

ఆదిలాబాద్: క్యాతనపల్లి ఘటనపై గవర్నర్ జోక్యం చేసుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని మాజీ మంత్రి హరీశ్‌రావు విజ్ఞప్తి చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. క్యాతనపల్లి, జనగామలో మహిళా కౌన్సిలర్లపై కాంగ్రెస్ కౌన్సిలర్లు దుర్మార్గంగా వ్యవహరిస్తుంటే లైవ్‌లో చూస్తున్న ఎన్నికల కమిషన్ ఏం చేస్తున్నది? నిద్రపోతున్నదా అని ప్రశ్నించారు. ఈసీ విధులు సరిగా నిర్వహించకపోతే ఎన్నికలు పెట్టి ఏం ప్రయోజనం? అని మండిపడ్డారు. ఈ ఘటనలపై గవర్నర్ సమగ్ర నివేదిక తెప్పించుకొని ఎన్నికల్లో రా జ్యాంగబద్ధంగా వ్యవహరించని అధికారులపై, ఎన్నికల కమిషన్‌పై రివ్యూ చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీకి వినాశకాలం దాపురించిందని, తగిన మూల్యం చేయించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

ప్రజాతీర్పును కాలరాసి కాంగ్రెస్ అరాచకం

రాష్ట్రంలో పట్టపగలు ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుంటే చరఖా తిప్పుతూ గాంధేయవాదిగా చెప్పుకొనే రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ ఎందుకు స్పందించడం లేదని హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు. ఇప్పుడు మీ గాంధేయవాదం ఏమైందని మండిపడ్డారు. ఓటరు తీర్పును కాదని పోలీసు లాఠీని నమ్ముకొని కాంగ్రెస్ నాయకులు రాజ్యాంగాన్ని నడిపిస్తుంటే చేతిలో రాజ్యాంగం పట్టుకొని తిరిగే రాహుల్‌గాంధీ ఎందుకు స్పందించరని ప్రశ్నించారు. ఇప్పుడు మీ రాజ్యాంగం ఏమైందని ఆగ్రహం వ్యక్తంచేశారు. క్యాతనపల్లి ప్రజలు 14 స్థానాల్లో బీఆర్ఎస్‌ను గెలిపించి, కాంగ్రెస్‌ను కేవలం 7 స్థానాలకు పరిమితం చేసినా మంత్రి వివేక్ ప్రజాతీర్పును కాలరాసి రాజకీయం చేస్తుంటే ఎన్నికల ప్రక్రియ ఎందుకు జరుపుతున్నారంటూ నిప్పులు చెరిగారు.

నాయకులను భయపెట్టేందుకే పోలీసు కవాతు

బీఆర్ఎస్ కౌన్సిలర్లను బెదిరించేందుకు పోలీసు కవాతు నిర్వహించారని హరీశ్‌రావు విమర్శించారు. ఎక్కడైనా ప్రజల్లో విశ్వాసం పెంపొందించేందుకు పోలీసు కవాతు చేస్తారని జనగామ, ఇబ్రహీంపట్నం, ఆమనగల్లు, తొర్రూరు, క్యాతనపల్లిలో మాత్రం బీఆర్ఎస్ నాయకులను భయపెట్టి.. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ దొడ్డిదారిన పదవులు దక్కించుకుంటున్నారని ధ్వజమెత్తారు. ఇబ్రహీంపట్నంలో బీఆర్ఎస్‌కు మెజారిటీ ఉన్నా కాంగ్రెస్ నాయకులు గొడవ చే సి ఎన్నిక వాయిదా వేయించారని, జనగామలో బీఆర్ఎస్ కౌన్సిలర్ చేయి ఎత్తితే లోపల ఉన్న కాంగ్రెస్ కౌన్సిలర్లు చేతిని లాగారని, ఇదంతా యూ ట్యూబ్‌లో లైవ్‌లో చూస్తున్న ఎన్నికల కమిషన్ ఏం చేస్తున్నదని ప్రశ్నించారు. వరంగల్ కార్పొరేషన్‌లో ఓటు నమోదు చేసుకొన్న అక్కడి ఎంపీ, తొర్రూరులో ఓటు ఎలా నమోదు చేసుకుంటారని ప్రశ్నించారు.

ప్రజాతీర్పును కాలరాస్తే తిరుగుబాటు తప్పదు

ప్రజాస్వామ్యంలో ప్రజాతీర్పును ఏ నాయకుడైనా శిరసా వహించాలని లేకపోతే తిరుగుబాటు తప్పదని హరీశ్‌రావు స్పష్టంచేశారు. క్యాతనపల్లిలో ప్రజల తీర్పును కాలరాసే విధంగా కాంగ్రెస్ కౌన్సిలర్లు వ్యవహరించారని దుయ్యబట్టారు. కౌన్సిల్ వాయిదా వేయవద్దని ఎన్నికలు జరుపాలని కోరినా వినకుండా మంత్రి వివేక్ కనుసన్నల్లో అధికారులు చైర్మన్ ఎన్నిక వాయిదా వేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను కౌన్సిల్ హాల్‌లోకి అనుమతించని పోలీసులు, మంత్రి వివేక్ కాన్వాయ్‌ను ఎలా పంపించారని ప్రశ్నించారు. దీనిని ప్రశ్నిస్తే కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ నాయకులపై రాళ్లతో దాడి చేశారని, అన్యాయంగా బాల్క సుమన్, మూల రాజిరెడ్డి, అనిల్, లక్ష్మీకాంత్‌పై కేసులు పెట్టారని మండిపడ్డారు. రామగుండం, లక్సెట్టిపేట, ఆసిఫాబాద్‌లో జైళ్లు ఉన్నా పోలీసులు కావాలని 200 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆదిలాబాద్ జైలుకు తరలించారని విమర్శించారు.

## త్వరలో ‘ఎస్ఐఆర్‘... తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్రాలకు ఈసీ లేఖ

హైదరాబాద్/అమరావతి: ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)కు సిద్ధంగా ఉండాలని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా 22 రాష్ట్రాలకు కేంద్ర ఎన్నికల సంఘం లేఖ రాసింది. బీహార్, పశ్చిమ బెంగాల్ సహా పలు రాష్ట్రాల్లో అమలు చేసిన ‘ఎస్ఐఆర్‘ ప్రక్రియను దేశవ్యాప్తంగా చేపట్టేందుకు ఈసీ కసరత్తు చేస్తోంది. వీటికి సంబంధించిన సన్నాహకాలను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని 22 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఈసీ సూచించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, చండీగఢ్, దాద్రా నగర్ హవేలీ, డామన్ దయ్యూ, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, జమ్ము కశ్మీర్, జార్ఖండ్, కర్ణాటక, లడఖ్, మహారాష్ట్ర, మణిపూర్, మేఘాలయ, మిజోరం, నాగాలాండ్, ఢిల్లీ, ఒడిశా, పంజాబ్, సిక్కిం, త్రిపుర, ఉత్తరాఖండ్ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్లకు ఎన్నికల సంఘం లేఖ రాసింది. ఏప్రిల్ నుంచి ఈ ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశముంది. దేశవ్యాప్తంగా ‘ఎస్ఐఆర్‘ ప్రక్రియను చేపట్టాలని గత ఏడాది జూన్ నెలలో నిర్ణయించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా బీహార్‌లో ఈ ప్రక్రియ పూర్తయింది. తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో ప్రక్రియ కొనసాగుతోంది. అసోంలో మాత్రం ‘ఎస్ఐఆర్‘కు బదులు ప్రత్యేక సవరణ పేరుతో ఓటరు జాబితా సవరణను పూర్తి చేశారు.

### తమిళ రాజకీయాల్లో బిగ్ ట్విస్ట్
## స్టాలిన్ కూటమిలోకి ‘కెప్టెన్‘ పార్టీ!

తమిళనాడు: తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల సమీకరణాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. ఇన్నాళ్లూ ప్రత్యర్థులుగా ఉన్న అధికార డీఎంకే, ప్రతిపక్ష డీఎండీకే పార్టీల మధ్య పొత్తు ఖరారైంది. గురువారం చెన్నైలోని ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ నివాసంలో డీఎండీకే అధినేత్రి ప్రేమలత విజయకాంత్ ఆయనతో సమావేశమయ్యారు. ఈ భేటీ తర్వాత ఇరు పార్టీలు కలిసి పనిచేయనున్నట్టు అధికారికంగా ప్రకటించాయి. ఈ సందర్భంగా ప్రేమలత మాట్లాడుతూ... “ద్రావిడ మోడల్ పాలన కొనసాగేందుకు, రాష్ట్ర అభివృద్ధి కోసం కలిసి పనిచేయాలని నిర్ణయించుకున్నాం“ అని తెలిపారు. తన భర్త, కెప్టెన్ విజయకాంత్ జీవించి ఉన్నప్పుడే (2016లోనే) ఈ కూటమి ఏర్పడాల్సిందని, పదేళ్ల తర్వాత ఇప్పుడు అది సాధ్యమైందని ఆమె కొంత భావోద్వేగంగా వ్యాఖ్యానించారు. తమ కూటమి 200కు పైగా స్థానాల్లో గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గతంలో 2011 నుంచి అన్నాడీఎంకే మిత్రపక్షంగా కొనసాగిన డీఎండీకే, ఇప్పుడు అనూహ్యంగా డీఎంకే వైపు మొగ్గుచూపడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఉత్తర, మధ్య తమిళనాడులోని కడలూరు, విల్లుపురం వంటి జిల్లాల్లో డీఎండీకేకు చెప్పుకోదగ్గ ఓటు బ్యాంకు ఉంది. ఈ పరిణామంపై అన్నాడీఎంకే నేతలు తీవ్రంగా స్పందించారు. ప్రేమలత నిర్ణయాన్ని విజయకాంత్ ఆత్మ క్షమించదని విమర్శించారు. తాజా సమాచారం ప్రకారం, పొత్తులో భాగంగా డీఎండీకేకు 7 అసెంబ్లీ స్థానాలతో పాటు ఒక రాజ్యసభ సీటును కేటాయించేందుకు డీఎంకే అంగీకరించింది. మార్చి 5తో రాజ్యసభ నామినేషన్ల గడువు ముగియనున్న నేపథ్యంలో ఈ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని ఇరు పార్టీలు భావిస్తున్నాయి.

## తండ్రి పేరు అక్కర్లేదు.. బిడ్డకు తల్లే సర్వస్వం



ఢిల్లీ: సమాజంలో పాతుకుపోయిన పితృస్వామ్య విధానాలకు చరమగీతం పాడుతూ బాంబే హైకోర్టు ఒక చారిత్రాత్మక తీర్పును వెలువరించింది. బిడ్డ గుర్తింపునకు తండ్రి పేరు తప్పనిసరి కాదని, తల్లి పేరు, కులంతోనే అన్ని హక్కులు వర్తిస్తాయని స్పష్టం చేసింది. అత్యాచారం వల్ల జన్మించిన 12 ఏళ్ల బాలిక స్కూల్ రికార్డుల నుంచి ఆమె తండ్రి పేరును పూర్తిగా తొలగించాలని ఆదేశించింది. మహారాష్ట్రలోని బీడ్ జిల్లాకు చెందిన ఒక మహిళ తన 12 ఏళ్ల కుమార్తె తరఫున హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తనపై జరిగిన అత్యాచారం వల్లే పాప జన్మించిందని, ఆ తర్వాత నిందితుడు 2022లో జరిగిన ఒక సెటిల్మెంట్‌లో బిడ్డతో తనకు ఎలాంటి సంబంధం లేదని రాసిచ్చాడని ఆమె పేర్కొన్నారు. అయినప్పటికీ, స్కూల్ రికార్డుల్లో తండ్రి పేరు, ఆయన కులం (మరాఠా) ఉండటం వల్ల తన కుమార్తె సామాజికంగా ఇబ్బందులు పడుతోందని తెలిపారు. తన కుమార్తెకు తన కులమైన ‘మహర్’ (ఎస్సీ)ని వర్తింపజేయాలని కోరారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. ఒంటరి తల్లిని బిడ్డకు పూర్తిస్థాయి సంరక్షకురాలిగా గుర్తించడం రాజ్యాంగం కల్పించిన హక్కు అని, అది దయతో చేసే పని కాదని స్పష్టం చేసింది. బాధ్యతలేని తండ్రి కులాన్ని బిడ్డ మోయాల్సిన అవసరం లేదని, తల్లి సామాజిక హోదానే బిడ్డకు వర్తిస్తుందని తేల్చిచెప్పింది. స్కూల్ నిబంధనల పేరుతో ఈ మార్పులు చేయలేమని విద్యాశాఖ అధికారులు చెప్పడాన్ని కోర్టు తోసిపుచ్చింది. గతంలో సుప్రీంకోర్టు కూడా పాస్‌పోర్ట్, జనన ధ్రువీకరణ పత్రాల విషయంలో తండ్రి పేరు లేకుండా తల్లి అనుమతితోనే జారీ చేయవచ్చని తీర్పు ఇచ్చింది. ఇప్పుడు బాంబే హైకోర్టు కులం విషయంలోనూ స్పష్టత ఇవ్వడం దేశవ్యాప్తంగా ఉన్న ఒంటరి తల్లులకు గొప్ప ఊరటనిచ్చింది.

## త్వరలో మంత్రుల కమీషన్ల చిట్టా..

మొదటి పేజి తరువాయి

2029 నాటికి దేశంలోని ఏ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పాలన ఉండదన్నారు. మంత్రి పదవులను అడ్డుపెట్టుకుని బరితెగించి రాష్ట్రంలో బీజేపీని అడ్డుకోవాలని చూస్తే వారి సంగతి చూస్తామన్నారు. మంత్రుల మెడలు వంచి ఆరు గ్యారంటీలు అమలయ్యేలా చేస్తామన్నారు. తెలంగాణకు చేసిందేమిటో చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. ఒవైసీ కళ్లల్లో ఆనందం చూడటం కోసమే జీహెచ్ఎంసీని మూడు ముక్కలు చేశారన్నారు. కరీంనగర్ స్ఫూర్తితో జీహెచ్ఎంసీ ఎన్నికల్లోనూ కాషాయ జెండాను ఎగరేస్తామన్నారు.

ఢిల్లీ పర్యటనలతో పాలన గాలికి... బీజేపీ చీఫ్ రాంచందర్‌రావు

ఢిల్లీ పర్యటనలు, చిట్ చాట్‌లతో పబ్బం గడుపుతూ సీఎం రేవంత్ రెడ్డి పరిపాలన గాలికి వదిలేసారని బీజేపీ చీఫ్ రాంచందర్‌రావు విమర్శించారు.ఎన్నికలు రాగానే అమలు కాని హామీలిచ్చి ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందన్నారు. విద్యాశాఖను స్వయంగా సీఎం చూస్తున్నా ఎలాంటి మార్పు లేదని, గత ప్రభుత్వం రెసిడెన్షియల్ స్కూళ్ల పేరుతో విద్యావ్యవస్థను భ్రష్టు పట్టిస్తే రేవంత్ ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ అంటూ డ్రామాలు ఆడుతూ విద్యా వ్యవస్థను గాలికి వదిలేసిందన్నారు. కరీంనగర్ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకోవడమంటే భవిష్యత్ తెలంగాణ బీజేపీదేనని అర్థం చేసుకోవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అనేకమంది మేధావులు త్వరలో పార్టీలో చేరేందుకు తనతో సంప్రదింపులు జరుపుతున్నారని రాంచందర్‌రావు తెలిపారు.

### కల్తీని వదిలేసి హెరిటేజ్‌పై
## బురద జల్లడమేంటి

మొదటి పేజి తరువాయి

జగన్ ఆరోపిస్తున్నట్లుగా హెరిటేజ్‌కు, ఇందాపూర్ కంపెనీకి ఎలాంటి యాజమాన్య సంబంధం లేదని అనిత స్పష్టం చేశారు. ఇందాపూర్ అనేది బల్క్ మార్కెటింగ్ చేసే సంస్థ అని, అది చీజ్, పన్నీర్, టెట్రాప్యాక్ పాలు వంటి ఉత్పత్తులను తయారు చేసి హెరిటేజ్ వంటి కంపెనీలకు విక్రయిస్తుందని వివరించారు. హెరిటేజ్ సంస్థ నేరుగా వినియోగదారులకు మాత్రమే నెయ్యిని విక్రయిస్తుందని, ఎన్నడూ బల్క్‌గా ట్యాంకర్ల ద్వారా ఇతర కంపెనీలకు సరఫరా చేయలేదని తెలిపారు. “హెరిటేజ్ నుంచి ఇందాపూర్‌కు నెయ్యి వెళ్లి, అక్కడి నుంచి టీటీడీకి వస్తుందని చెప్పడానికి కనీసం బుర్ర పనిచేస్తుందా?“ అని ఆమె ఎద్దేవా చేశారు. హెరిటేజ్ సంస్థ తన సిద్ధాంతాల ప్రకారం దేవాలయాలకు బల్క్‌గా సరఫరా చేయదని, ఈ విషయం చిన్నపిల్లవాడిని అడిగినా చెబుతాడని అన్నారు. 2015లో రూ.280 ఉన్న నెయ్యి ధర, 2026 నాటికి రూ.650కి ఎందుకు పెరిగిందని జగన్ ప్రశ్నించడాన్ని అనిత తప్పుబట్టారు. కాలంతో పాటు ధరలు పెరగడం సహజమని, ఈ చిన్న లాజిక్‌ను జగన్ ఎలా విస్మరించారని ఆమె ప్రశ్నించారు. “మీరు సాక్షి పేపర్ ప్రారంభించినప్పుడు దాని ధర రూ.2, ఇప్పుడు రూ.6.50. భారతీ సిమెంట్ బస్తా ధర రూ.250 నుంచి రూ.450కి పెరిగింది. 2015లో రూ.19 ఉన్న పాల ప్యాకెట్ ఇప్పుడు రూ.40కి చేరింది. పాల ధర పెరిగితే నెయ్యి ధర పెరగదా? బహుశా పాలు లేకుండానే నెయ్యి తయారుచేసే టెక్నాలజీ మీ తాడేపల్లి ప్యాలెస్‌లో ఉందేమో“ అని ఆమె వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కర్ణాటకలో పాల ధరలు అధికంగా ఉండటం వల్లే నందిని డైరీ టీటీడీకి రూ.700కు నెయ్యి సరఫరా చేసిందని, ఆ విషయం గురించి జగన్ ఎందుకు మాట్లాడరని నిలదీశారు. అసలు సమస్య అయిన నెయ్యి కల్తీ గురించి మాట్లాడకుండా, జగన్ సంబంధం లేని హెరిటేజ్ అంశాన్ని తెరపైకి తెస్తున్నారని అనిత ఆరోపించారు. నెయ్యి కల్తీ జగన్ ప్రభుత్వ హయాంలో, ఆయన బాబాయి వైవీ సుబ్బారెడ్డి టీటీడీ ఛైర్మన్‌గా ఉన్నప్పుడే జరిగిందని అనిత తీవ్ర ఆరోపణలు చేశారు. “నెయ్యిలో రసాయనాలు కలిశాయని సిట్, ఎన్డీబీ రిపోర్టులు స్పష్టంగా తేల్చాయి. కల్తీ జరిగిందని నిర్ధారణ అయ్యాక కూడా అప్పటి మీ ప్రభుత్వం ఆ కంపెనీ టెండర్‌ను ఎందుకు రద్దు చేయలేదు? ఎందుకు ఆ సంస్థను బ్లాక్‌లిస్టులో పెట్టలేదు?“ అని ఆమె సూటిగా ప్రశ్నించారు. కల్తీ జరిగిందని చార్జ్‌షీట్‌లో ఉన్నా, మీ బాబాయి స్వయంగా అంగీకరించినా దాని గురించి మాట్లాడకుండా, ముక్కు ఎక్కడ ఉందంటే చుట్టూ తిప్పి చూపినట్లు హెరిటేజ్ గురించి ఎందుకు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేవలం తమకు నచ్చిన కంపెనీలకు లబ్ధి చేకూర్చేందుకే జగన్ ప్రభుత్వం టెండర్ నిబంధనలను నీరుగార్చిందని అనిత ఆరోపించారు. “ఒక చుక్క పాలు కూడా సేకరించని కంపెనీలు కూడా నెయ్యి సరఫరా చేసేలా నిబంధనలను మార్చారు. రూ.250 కోట్ల టర్నోవర్‌ను రూ.150 కోట్లకు తగ్గించారు. ఇవన్నీ ఎవరికోసం చేశారు? కల్తీపై చర్చకు మేము సిద్ధం. ఆధారాలు చూపించమన్నందుకే ప్రజలకు ఈ వాస్తవాలు వివరిస్తున్నాం. దమ్ముంటే కల్తీ గురించి మాట్లాడండి“ అని జగన్‌కు ఆమె సవాల్ విసిరారు.

## ఉప్పాడ మత్స్యకారుల అభ్యున్నతికి ప్రణాళిక సిద్ధం

మొదటి పేజి తరువాయి

‘గత ఏడాది అక్టోబరు 9న కాకినాడ కలెక్టరేట్‌లో మత్స్యకారులతో సమావేశమయ్యాం. వారు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యకూ పరిష్కార మార్గాలు అన్వేషించాం. తీర కాలుష్య నివారణ, కోత నివారణ, మత్స్య సంపద వృద్ధి, అధునాతన పద్ధతుల్లో వేట, మార్కెటింగ్ సదుపాయాలు, ప్రకృతి వైపరీత్యాల నుంచి రక్షణ వంటి అన్ని అంశాలనూ పరిగణనలోకి తీసుకుని ప్రణాళికలో పొందుపరిచాం’ అని ఉప ముఖ్యమంత్రి వివరించారు. ఆ గ్రామాల్లో మౌలిక సౌకర్యాలు మెరుగుపరచడంతో పాటు వ్యవసాయ అభివృద్ధి, ప్రత్యామ్నాయ ఉపాధి కల్పన తదితర అంశాలను పరిగణనలోకి తీసుకున్నామని ఆయన పేర్కొన్నారు.

ఆర్‌అండ్‌బీలో కొత్తగా హిందూపురం డివిజన్ ఏర్పాటు

ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం

రోడ్లు, భవనాలశాఖ పరిధిలో శ్రీసత్యసాయి జిల్లాలో కొత్తగా హిందూపురం డివిజన్‌ను ఏర్పాటుచేస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీచేసింది. ప్రస్తుతం ధర్మవరం డివిజన్.. ధర్మవరం, కదిరి, పెనుకొండ, మడకశిర సబ్‌డివిజన్లతో 2,486.08 కి.మీ.మేర ఉంది. ఇకపై ధర్మవరం డివిజన్‌లోకి ధర్మవరం, కదిరి సబ్ డివిజన్లు మాత్రమే వస్తాయి. కొత్తగా ఏర్పాటు చేసిన హిందూపురం డివిజన్‌లోకి పెనుకొండ, మడకశిర సబ్‌డివిజన్లు కలిపి 1,336.22 కి.మీ. వస్తాయి. మరోవైపు అనంతపురం జిల్లాలోని కళ్యాణదుర్గం డివిజన్‌ను తొలగించి, అనంతపురం డివిజన్‌కు జతచేశారు. దీంతో కళ్యాణదుర్గం డివిజన్ ఈఈ పోస్టు, అక్కడి 24 మంది సిబ్బంది పోస్టులను కొత్తగా ఏర్పాటైన హిందూపురం డివిజన్‌కు మార్చారు

## 2 లక్షల మందికి ఉద్యోగాలు

మొదటి పేజి తరువాయి



ఈ సందర్భంగా మాట్లాడుతూ “రాష్ట్రానికి పెద్దఎత్తున పారిశ్రామిక పెట్టుబడులు వస్తున్న నేపథ్యంలో ఉపాధి కల్పనపై అధికార యంత్రాంగం దృష్టిసారించాలి. రాష్ట్రంలో గ్రౌండ్ అయిన పరిశ్రమల్లో ఈ ఏడాది 2 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. దానికి అనుగుణంగా అధికారులు రోడ్‌మ్యాప్ రూపొందించాలి. రిలయన్స్ సీబీజీ, జూపిటర్, లారెన్స్ ఫార్మా, హెటెరో డ్రగ్స్‌తో పాటు రాష్ట్రంలో కొత్తగా వస్తున్న రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టులకు అవసరమైన నైపుణ్యాలను గుర్తించి యువతకు స్కిల్లింగ్, రీస్కిల్లింగ్ చేపట్టండి. ఇందుకు అవసరమైన కరికులం రూపకల్పనలో ఆయా రంగాల్లో పేరుగాంచిన పరిశ్రమల సలహాలను తీసుకోవాలి. ఇప్పటికే కొన్ని సంస్థలు నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను నెలకొల్పాయి. అదే తరహాలో ఐటీఐలకు అనుబంధంగా శిక్షణ కేంద్రాలు ఏర్పాటుచేయాలి. ప్రతి నియోజకవర్గ కేంద్రంలో మూడు నెలలకోసారి నిర్వహిస్తున్న జాబ్‌మేళాల ద్వారా యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు లభిస్తున్నాయి. కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ల లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలి” అని సూచించారు.

త్వరలో నైపుణ్యం పోర్టల్ ప్రారంభం

త్వరలో నైపుణ్యం పోర్టల్ ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఈ సందర్భంగా మంత్రి ఆదేశించారు. దీనిపై అధికారులు స్పందిస్తూ... ‘దీనికి ఇప్పటికే మాడ్యూల్స్ సిద్ధమయ్యాయి. 25 రంగాల డేటా ఇంటిగ్రేషన్ పూర్తయింది, వాటిలో 1,14,899 ఉద్యోగాలు ఉన్నాయి. ఇందులో 3,100 విదేశీ ఉద్యోగాలు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన 16 మంది రిక్రూటర్స్ కూడా సిద్ధంగా ఉన్నారు. ఇందులో ట్రయల్ బేసిస్‌లో ఇప్పటికే 20 వేల మందికి పైగా విద్యార్థులు, 60 వేల మంది జాబ్ సీకర్స్‌కు ఏఐ ఆధారిత ఇంటర్వ్యూలు నిర్వహించాం’ అని అధికారులు తెలిపారు.

# ఇండియా టీచింగ్..వరల్డ్ లెర్నింగ్

### దేశీ ఎడ్‌టెక్ ఎక్స్‌పోర్ట్ స్టోరీ స్టార్ట్
### థాయ్, వియత్నాం టార్గెట్
### బెంగళూరు నుంచి బ్యాంకాక్ వరకు ఎడ్‌టెక్ దూకుడు
### యూఏఈ నుంచి ఇండోనేసియా వరకు మన కంపెనీల హవా
### క్యూలో అప్‌గ్రాడ్, సింప్లీలెర్న్, బ్రైట్‌చాన్స్
### అంతర్జాతీయ మార్కెట్ల నుంచి 25 శాతం వరకు ఆదాయం



దేశీ ఎడ్‌టెక్ కంపెనీలు అంతర్జాతీయంగా అవకాశాలను అందిపుచ్చుకునే క్రమంలో విదేశాల బాట పడుతున్నాయి. పశ్చిమాసియా, ఆగ్నేయాసియా దేశాలకు విద్యా వ్యాపారాన్ని దూకుడుగా విస్తరిస్తున్నాయి. అప్‌గ్రాడ్, సింప్లీలెర్న్, బ్రైట్‌చాన్స్ మొదలైనవి ఈ లిస్టులో ఉన్నాయి. మన ఎడ్‌టెక్ కంపెనీలు ప్రధానంగా ఆగ్నేయాసియా, దక్షిణాసియాపై దృష్టి పెడుతున్నాయి. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, సౌదీ అరేబియా, వియత్నాం, థాయ్‌ల్యాండ్, ఇండొనేసియా, ఫిలిప్పీన్స్‌లాంటి మార్కెట్లలో విస్తరిస్తున్నాయి. ఆయా మార్కెట్లలో వినియోగదారుల ప్రొఫైల్ దాదాపు మన దేశం తరహాలోనే ఉండటం ఇందుకు కారణమని పరిశ్రమ వర్గాలు తెలిపాయి.

థాయ్, వియత్నాంలో అప్‌గ్రాడ్: టీమ్‌లీజ్ గణాంకాల ప్రకారం ఆగ్నేయాసియా, ఆఫ్రికా తదితర మార్కెట్లలో 35 ఏళ్ల లోపు వయస్సు గల వారు 2 కోట్ల మంది పైగా ఉన్నారు. ఈ నేపథ్యంలోనే ఆయా ప్రాంతాలపై మన సంస్థలు దృష్టి పెడుతున్నాయి. బెంగళూరుకు చెందిన అప్‌గ్రాడ్ సంస్థ థాయ్‌ల్యాండ్, వియత్నాంలో కార్యకలాపాలు విస్తరించింది. అలాగే యూఏఈ, మేనా ప్రాంతంలో (మధ్యప్రాచ్యం, ఉత్తర ఆఫ్రికా) వర్క్‌ఫోర్స్ శిక్షణకు సంబంధించి వివిధ సంస్థలతో భాగస్వామ్యాలు కుదుర్చుకుంది. నైపుణ్యాల్లో శిక్షణనిచ్చే సింప్లీలెర్న్ కంపెనీ వివిధ సంస్థలు, ప్రభుత్వాల భాగస్వామ్యాలతో అమెరికా, బ్రిటన్, పశ్చిమాసియావ్యాప్తంగా కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఇక కిడ్స్ లెర్నింగ్ ప్లాట్‌ఫాం అయిన బ్రైట్‌ఛాంప్స్ సంస్థ ఏకంగా 30 పైగా దేశాల్లో విస్తరించింది. యూఏఈ, సౌదీ అరేబియా, వియత్నాం మొదలైనవి వీటిలో ఉన్నాయి.

ఆకర్షణీయంగా ఆగ్నేయాసియా: వియత్నాం, థాయ్‌ల్యాండ్ లాంటి ఆగ్నేయాసియా దేశాలు వేగంగా డిజిటల్ ఎకానమీలుగా వృద్ధి చెందుతున్నాయి. దీంతో కెరియర్ పురోగతికి సంబంధించిన కోర్సులను నేర్చుకోవడంపై పెరుగుతున్న ఆసక్తిని అవకాశంగా మల్చుకోవడంపై ఎడ్‌టెక్ కంపెనీలు దృష్టి పెడుతున్నాయి. 2024--25లో అప్‌గ్రాడ్ ఆదాయంలో అంతర్జాతీయ మార్కెట్ల వాటా 20--25 శాతంగా నమోదైంది. అటు సింప్లీలెర్న్ అంతర్జాతీయ యూజర్లలో 11 శాతం మంది బ్రిటన్, పశ్చిమాసియాలో ఉన్నారు. ఇక తమ గ్లోబల్ యూజర్లలో 30 శాతం మంది ఆగ్నేయాసియా, దక్షిణాసియా వారు ఉన్నారని బ్రైట్‌ఛాంప్స్ పేర్కొంది.

అంతర్జాతీయంగా పోటీ: మన కంపెనీలు ప్రపంచవ్యాప్తంగా ఎదుగుతున్నప్పటికీ అంతర్జాతీయ దిగ్గజాల నుంచి పోటీ ఎదుర్కొనాల్సి వస్తోంది. యుడెమి, ఎరుడైటస్, యుడాసిటీ, కోర్సెరాలాంటి గ్లోబల్ సంస్థలు కూడా ఈ ప్రాంతాల్లో దూకుడుగా విస్తరిస్తున్నాయి. తమకు విదేశీ మార్కెట్లలో కోర్సెరా, ఎరుడైటస్ నుంచి పోటీ ఉంటోందని అప్‌గ్రేడ్ వర్గాలు తెలిపాయి. పశ్చిమాసియాలో ఎమెరిటస్, కోర్సెరా, యుడాసిటీలను సింప్లీలెర్న్ ఢీకొంటోంది. మిగతా సంస్థలతో పోలిస్తే తక్కువ వ్యయాలతో, స్థానిక అవసరాలకు అనుగుణంగా, నాణ్యమైన శిక్షణ అందించడం ద్వారా దేశీ కంపెనీలు.. ఆయా మార్కెట్లలో పటిష్టపడేందుకు ప్రయతి?నస్తున్నాయి. లీడ్ గ్రూప్ ఈ ఏడాది 1,200 పాఠశాలలతో భాగస్వామ్యాలను లక్ష్యంగా పెట్టుకుంది.

# ‘సేవా’ కుటుంబం



కుటుంబం అంతా కలిసి పాల్గొనే సేవా కార్యక్రమాలు పిల్లల వ్యక్తిత్వాన్ని చక్కగా రూపుదిద్దటమే కాకుండా, వారిని బాధ్యత గల పౌరులుగా తీర్చి దిద్దుతాయని తాజా అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. అంతేకాదు, ఒక మంచి పని కోసం కుటుంబం అంతా కలిసికట్టుగా శ్రమించటం వల్ల, పిల్లలు పెరిగి పెద్దయ్యాక అవి తీపి జ్ఞాపకాలుగామిగిలిపోతాయని మనోవికాస నిపుణలు చెబుతున్నారు. ఇతరులకు సహాయం చేయడంలోని గొప్పతనం, ఔన్నత్యం ‘వాలంటీరింగ్’ ద్వారా పిల్లలకు అర్థం అవుతుంది. దీనివల్ల వారిలో జాలి, దయ, కరుణ, ఓర్పు, కృతజ్ఞతా భావం వంటి మంచి గుణాలు ఏర్పడతాయి. మనం చేసే చిన్న సాయమైనా ఒకరి జీవితంలో ఎంత పెద్ద మార్పును తీసుకురాగలదో పిల్లలు స్వయంగా తెలుసుకుంటారు.

### ఆత్మ విశ్వాసం పెరుగుతుంది

తల్లిదండ్రులు పిల్లల్ని తరచూ సేవా కార్యక్రమాలలో పాలుపంచుకోవటానికి తీసుకెళ్లటం వల్ల పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. ఇతరుల పట్ల ప్రేమతో మెలుగుతారు. నలుగురితో కలిసి పని చేయటం నేర్చుకుంటారు. సమస్యలను ఎదుర్కొనే నైపుణ్యాలను అలవరచుకుంటారు.

### కుటుంబ బంధం బలపడుతుంది

ఇంట్లో అందరూ కలిసి సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల, రోజూవారీ పనుల ఒత్తిడి లేకుండా కుటుంబ సభ్యులందరూ ఆహ్లాదకరమైన సమయాన్ని గడపవచ్చు. ఫోన్లకు, టీవీలకు లేదా ఇంటి పనులకే పరిమితం అయిపోకుండా.. ఒక మంచి లక్ష్యం కోసం అందరూ కలిసి పనిచేసినట్లవుతుంది. ఇది కుటుంబ సభ్యుల మధ్య అనుబంధాలను బలపరుస్తుంది.

### ఎలాంటి సేవల్ని ఎంచుకోవాలి?

పిల్లల వయసును బట్టి, వారికి ఆసక్తి ఉన్న పనులు ఎంచుకోవడం ముఖ్యం. చిన్న పిల్లలైతే చేతులతో చేసే చిన్న చిన్న పనులను ఇష్టపడతారు, అదే కొంచెం పెద్ద పిల్లలైతే బాధ్యత తీసుకునే పనులను లేదా నాయకత్వం వహించే పనులకు చొరవ చూపుతారు. ఏమైనా, అది వారికి సరదాగా అనిపించాలి. ఆ పని తప్పక చేయాలనే ఉత్సాహం వారిలో కలగాలి. పనుల ఎంపికకు ఇవే గీటురాళ్లు. నెలకు ఒక్కసారి.. కుదరకపోతే రెండునెలలకు ఒక్కసారైనా వాలంటీరింగ్ చేసినా చాలు, అది పిల్లల జీవితాల్లో గొప్ప మార్పు తెస్తుంది.

### నివేదికలు..అధ్యయనాలు

‘పాయింట్స్ ఆఫ్ లైట్’ అనే స్వచ్ఛంద సంస్థ ఏటా ‘ఫ్యామిలీ వాలంటీర్ డే’ ని నిర్వహిస్తుంది. కుటుంబంతో కలిసి సేవ చేయడం వల్ల పిల్లల్లో సహానుభూతి పెరుగుతుందని, సామాజిక బాధ్యత అలవడుతుందని వారి అధ్యయనాలు చెబుతున్నాయి. యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్ సర్వే ప్రకారం, స్వచ్ఛంద సేవల్లో పాల్గొనే పిల్లల్లో ఆందోళన, డిప్రెషన్ వంటి సమస్యలు 18 నుంచి 35 శాతం వరకు తక్కువగా ఉంటున్నాయి. ఇండియానా యూనివర్సిటీ జరిపిన సర్వేలో టీనేజర్లు, బాలలు సేవా కార్యక్రమాలలో పాల్గొనటం ద్వారా సమాజం తీరును గ్రహిస్తున్నారు. సానుకూల దృక్పథాన్ని ఏర్పరచుకుంటున్నారు. చిన్నప్పటి నుండి సేవ చేసే అలవాటు ఉన్న పిల్లలు, పెద్దయ్యాక కూడా సమాజానికి సేవ చేసే అవకాశం 50 శాతం ఎక్కువగా ఉంటుందని ‘కార్పొరేషన్ ఫర్ నేషనల్ అండ్ కమ్యూనిటీ సర్వీస్’ గణాంకాలు చెబుతున్నాయి.

## మరణించి జీవిస్తున్న బింగి అశోక్ కుమార్...
## నేత్రదానంతో ఇద్దరు అందుల జీవితంలో వెలుగులు....



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం బాబుక్యాంపు బస్తికి చెందిన విశ్రాంత సింగరేణి ఉద్యోగి బింగి అశోక్ కుమార్(63) శుక్రవారం తెల్లవారుజామున మరణించారు.ఆయన కుటుంబ సభ్యులు ఉదార స్వభావంతో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపాలని భావించి నేత్రదానం



చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు రావడంతో సదశయా ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్ లింగమూర్తి సహకారంతో ఎల్ వి ప్రసాద్ ఐ బ్యాంక్ సిబ్బంది ప్రదీప్ ఆయన నేత్రాలు స్వీకరించారు.ఈ సందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతు బింగి అశోక్ కుమార్ సతీమణి బింగి రాజ కుమారి,కుమారులు బింగి శ్రావణ్ కుమార్,సంతోష్ కుమార్,తల్లి బింగి వెంకమ్మ,సోదరుడు బింగి మల్లేష్ లు నేత్ర దానం ద్వారా ఇద్దరి అందులకి చూపునివ్వాలని నేత్ర దానానికి ముందుకు రావడం అభినందనీయం అని వారి స్ఫూర్తితో ప్రజలందరు స్వచ్ఛందంగా ముందుకు రావాలని,అయితే ఏ వ్యక్తి అయినా మరణించిన తరువాత నేత్ర,అవయవ,శరీరాలు కాల్చి వృధా చేయకుండా అవయవాలు దానం చేసి సమాజానికి ఉపయోగపడాలని కోరారు.ఒక వ్యక్తి మరణించిన తరువాత 8గంటలలోపు కళ్లలోని కార్నియా పొరని మాత్రమే సేకరిస్తారని,నేత్ర దానం ద్వారా మరో ఇద్దరు అందులకి చూపు ప్రసాదించి వారి ద్వారా మరణించిన వ్యక్తి ఈ ప్రపంచాన్ని చూసే అవకాశం ఉందని ఈ అవకాశాన్ని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అంతేకాకుండా ఒక వ్యక్తి బ్రెయిన్ డెడ్ అయినప్పుడు వారి అవయవాలు దానం చేయడం వల్ల ప్రాణాపాయ స్థితిలో ఉండి శరీర అవయవాలు అవసరం ఉన్న మరో 8మంది ప్రాణాలు కాపాడే అవకాశం ఉందని,శరీర దానం ద్వారా పార్థివ దేహాన్ని వైద్య కళాశాలకి అందించి కొన్ని వేల వైద్య విద్యార్థుల బోధనకు ఉపయోగపడి ప్రజల వైద్య చికిత్సలకు ఉపయోగపడే అవకాశం ఉందని సూచించారు.ప్రజలు అపోహలు వీడి నేత్ర,అవయవ,శరీర దానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.నేత్రదానం అనంతరం కుటుంబ సభ్యులకు ఎల్ వి ప్రసాద్ ఐ బ్యాంక్ నేత్ర దాన సర్టిఫికెట్ ను అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నీలి కృష్ణ,సామాజిక కార్యకర్త గజేల్లి మోహన్,జనహిత సేవా సమితి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల రమాదేవి,ప్రధాన కార్యదర్శి ఇప్ప రవి,కోశాధికారి కొడిపెల్లి గిరిప్రసాద్,కార్యవర్గ సభ్యులు డోలి సుకుమార్ కుటుంబ సభ్యులు బంధు మిత్రులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన ...



బెల్లంపల్లి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని 31వ వార్డు మొహమ్మద్ ఖాసిం బస్తీలోని అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు శుక్రవారం అన్న ప్రాసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కౌన్సిలర్ బండారి ప్రవంతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె చిన్న పిల్లలకు అన్నప్రాసన చేసి,పలువురు గర్భిణులు,బాలింతలకు,పిల్లలకు కోడిగుడ్లు బాలమృతం పంపిణీ చేసారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు చిన్నారులకు అంగన్వాడి పాఠశాలల్లో ఆరోగ్యకరమైన ఆహారం అందించడమే కాకుండా మంచి విద్యను అందిస్తున్నారని అన్నారు.తల్లిదండ్రులు చిన్నారులను అంగన్వాడి కేంద్రాలలో చేర్పించి వారి ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పాటును అందించి సహకరించాలని ఆమె కోరారు.అనంతరం అంగన్వాడీ టీచర్ ఒడ్డేపల్లి రాజేశ్వరి నూతన కౌన్సిలర్ ను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సహాయకులు సునీత,బస్తీ వాసులు పాల్గొన్నారు.

## అన్ని దానలలో అన్న దానం గొప్పది.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20 (లోకల్ గైడ్)అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పదని రామగిరి రామాలయం మాజీ డైరెక్టర్ యాట జయాప్రద రాంరెడ్డి పేర్కొన్నారు.స్వచ్ఛంద సంస్థలతో పాటు నల్గొండ లయన్స్ ఫ్రీ ఫౌండేషన్ చేపడుతున్న అన్నదానం కార్యక్రమంలో ఔత్సాహికులు ఇతోధికంగా తోడ్పాటు నందించాలని ఆమె కోరారు.శుక్రవారం రోజున యటా జయప్రద రాంరెడ్డి,ఊట్కూరి సురేందర్ రెడ్డి,అంశమ్మ దంపతుల కుమారుడు,కుమార్తె యాట దినేష్ రెడ్డి,సౌమ్యా రెడ్డి నాలుగవ వివాహ వార్షికోత్సవం తో పాటు వారి మనుమరాలు చిరంజీవి యాట హాన్వీక రెడ్డి జన్మదినోత్సవాని పురస్కరించుకుని నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రిలో "నల్గొండ లయన్స్ ఫ్రీ ఫౌండేషన్" ఆధ్వర్యంలో శుక్రవారం రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జయప్రదా రెడ్డి మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుండి చికిత్సల నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలి వచ్చే వారికి వారి వెంట వచ్చే బంధువులకు నల్లగొండ లయన్స్ ఫ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం అనిర్వచనీయమైనదని ఇందుకు ప్రతీ ఒక్కరూ చేయూత నందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలోనల్గొండ లయన్స్ ఫ్రీ ఫౌండేషన్ నిర్వాహకులతో పాటు యాట రాంరెడ్డి,ఊట్కూరి సురేందర్ రెడ్డి,అంశమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మా గ్రామానికి నిధులు కేటాయించండి

రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ సాంస్కృతిక శాఖ కో కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను కలిసి సమస్యను పరిశీలించిన నరేందర్ రెడ్డి



లోకల్ గైడ్ కేశంపేట :కేశంపేట మండలం పరిధిలోనీ సంతాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గ్రామ అభివృద్ధికోసం వినతి పత్రం అందచేసిన కర్రెడ్ల నరేందర్ రెడ్డి మాట్లాడుతు గ్రామంలో అతి పెద్ద సమస్య డ్రైనేజీ ఉందని దానికి వెంటనే నిధులు విడుదల చేయాలని అదేవిధంగా శ్రీ పాలకాల లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి విద్యుత్ సరఫరాను అందిస్తామని ఇప్పటికి అందించలేదని దయచేసి వెంటనే విద్యుత్ అందించాలని కోరారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్ల వాటాలో కేంద్ర ప్రభుత్వం వాటా కూడా ఉందని గ్రామాల అభివృద్ధికి కేంద్రం నిధులు ఇస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం పెత్తనం చెలాయిస్తుందని పేర్కొన్నారు.

## పల్లె ప్రకృతి వనన్ని పరిశీలిస్తున్న చింతకుంటపల్లి సర్పంచ్ పోషమోని రమేష్



లోకల్ గైడ్ కేశంపేట :కేశంపేట మండల పరిధిలోని చింతకుంటపల్లి గ్రామ పల్లె ప్రకృతి వనం లో కలుపు మొక్కలను తొలగించలి మంచి మొక్కలను నాటాలి పల్లె ప్రకృతి పనులను పర్యవేక్షణ చేస్తున్న గ్రామ సర్పంచ్ రమేష్ యాదవ్ &గ్రామ సెక్రటరీ మురళి

## సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ బోధనలు సమాజానికి మార్గదర్శకం

జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



జగిత్యాల జిల్లా ప్రతినిధి ( లోకల్ గైడ్ ) :శుక్రవారం తెలంగాణ ప్రభుత్వం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూసంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి శుభాకాంక్షలు తెలుపుతూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సమాజంలోని ప్రజలు అందరు తమ సాంప్రదాయాలు, సంస్కృతులను కాపాడుకుంటూ అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని కోరారు. సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, వారి అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఆయన ఆలోచనలు, బోధనలు గిరిజన జాతులకు అపారమైన స్ఫూర్తినిచ్చాయని , వారి బోధనలను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. చెడు అలవాట్లను విస్మరించి మంచి అలవాట్లను అలవర్చుకోవాలని ఉన్నతమైన జీవన విధానాన్ని పెంపొందించుకోవడానికి మంచి సంస్కృతులు, సాంప్రదాయాలను కొనసాగించాలని తెలిపారు. వారి ఆలోచనలు, బోధనలు, గిరిజన జాతులకు, తెగలకు ఎంతో గొప్ప స్ఫూర్తిని అందించాయని అలాంటి మహనీయుల బాటలో సమాజంలో అందరు కలిసికట్టుగా ముందుకు సాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో గిరిజన సాంప్రదాయ వేషధరణ ధరించి సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు చేసిన చిన్నారులను ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ అభినందించి శాలువాలతో సత్కరించారు.ఈ జయంతిని పురస్కరించుకొని చిన్నారుల సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు మరియు కళాకారుల పాటలు ప్రత్యేకంగా అలరించాయి.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కె.రాజ్ కుమార్, జిల్లా అధికారులు, గిరిజన సంఘ నాయకులు, ఉద్యోగులు, విద్యార్థులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులతో కలిసి భోజనం

ప్రభుత్వ పాఠశాల లో మధ్యన భోజనన్ని పరిశీలించిన చింతకుంటపల్లి సర్పంచ్ పోచమోని రమేష్ యాదవ్



లోకల్ గైడ్ కేశంపేట :కేశంపేట మండల పరిధిలోని చింతకుంట పల్లి గ్రామ పాఠశాల లో మధ్యాహ్నం భోజనన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. సర్పంచ్ పోచమోని రమేష్ యాదవ్ మాట్లాడుతూ పాఠశాల ఉపాధ్యాయులతో మరియు విద్యార్థులను అడిగి వంట కాలు బాగున్నాయా అని తెలుసుకున్నారు.విద్యార్థుల భోజనం చాలా బాగుంది ఎలాంటి ఇబ్బంది లేదని రోజు వారి షెడ్యూల్ ప్రకారం భోజనం అందిస్తున్నారు అని తెలిపారు.

## షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ లను సన్మానించిన మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి



లోకల్ గైడ్ కేశంపేట :షాద్నగర్ మున్సిపల్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ మరియు వైస్ చైర్మన్ అందె మోహన్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన కేశంపేట మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి శుక్రవారం పదవి భాధ్యతలు చేపట్టిన సందర్భంగా పలువురు నేతలు వారిని కలిసి ఘనంగా సత్కరించారు.

## ఖమ్మం నగరంలోని 28వ డివిజన్ ప్రకాష్ నగర్ లో నిర్వహించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ శ్రీమతి



ఖమ్మం :లోకల్ గైడ్ :పునుకొల్లు నీరజ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొత్తగా నిర్మించిన గృహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు



తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న గృహ పథకాల ద్వారా పేద కుటుంబాలు సొంతింటి కలను సాకారం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నగరపాలక సంస్థ కృషి చేస్తోందని అన్నారు. గృహప్రవేశానికి వచ్చినందుకు ఇంటి యజమానులు మేయర్ మర్యాదపూర్వకంగా సన్మానించారు.కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గజ్జల లక్ష్మి వెంకన్న ఇందిరమ్మ ఇల్లా సభ్యులు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్డీవో కార్యాలయం ఆకస్మిక తనిఖీ



జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 20 ( లోకల్ గైడ్ ) :జగిత్యాల జిల్లాలో శుక్రవారం రోజున ఆర్డీవో కార్యాలయంను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.జాతీయ రహదారి పనులకు సంబంధించిన అవార్డు కాపీలను రైతులకు త్వరగా ఇవ్వాలని, పెండింగ్ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తును శూన్యంగా పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని, మీసేవ సర్టిఫికెట్లను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ ను మరింత వేగవంతం చేస్తూ అలాగే మ్యాపింగ్ లో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా, తప్పు ఎంట్రీ లు జరగకుండా ప్రతి ఓటరు మ్యాప్ అయ్యేవిధంగా ప్రతి ఇంటినుండి ఖచ్చితమైన మరియు నిర్దిష్టమైన వివరాలు సేకరించేలా అన్ని స్థాయి ల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ పరిశీలనలో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధు సూదన్, తహసీల్దార్ లు రామ్మోహన్, వరందన్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువు తో పాటు క్రీడలలో రాణించాలి....

క్రీడాకారులకు సి ఎం కప్ పోటీల ద్వారా గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు గుర్తింపు....

రాష్ట్రస్థాయి సీఎం కప్ కోకో పోటీలను ప్రారంభించిన నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఫిబ్రవరి 20.(లోకల్ గైడ్). మేకల అభినవ స్టేడియంలోరాష్ట్ర స్థాయి కోకో పోటీలనుప్రారంభ కార్యక్రమంలో భాగంగా క్రీడా పతాకాన్ని నగర మేజర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించి, క్రీడా జ్యోతిని (టార్చ్) వెలిగించి మ్యాచ్ ను ప్రారంభించారు. అనంతరం శాంతి,



సామరస్యానికి చిహ్నంగా పావురాలను ఎగురవేసి, రంగురంగుల బెలూన్లను ఆకాశంలోకి వదిలినారు .ఈ సందర్భంగా నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడల ద్వారా ఎంతో మంది మట్టిలో మాణిక్యాలు వెలుగులోకి వస్తున్నారని,విద్యార్థులు చదువుతోపాటు క్రీడలులో రాణించాలి గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో ప్రతిభ గుర్తించి వారిని వెలికి తీయడానికి ప్రతి సంవత్సరం సీఎం కప్పు నిర్వహిస్తుందని క్రీడలు విద్యార్థులకు మానసిక ఉల్లాసంతో పాటు శారీరత్వాన్ని కలిగిస్తాయి. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుంది అన్నారు. జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి జూనియర్ కోకో పోటీలు నిర్వహించడం 33 జిల్లాల క్రీడాకారులు కష్టపడి గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని ,గ్రామీణ స్థాయి నుంచి విద్యార్థులను గుర్తించి తోడ్పడదించడమే సి ఎం కప్ పోటీల ముఖ్య ఉద్దేశం అని అన్నారు.భవిష్యత్‌లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే క్రీడాకారులు ఇలాంటి పోటీల ద్వారానే తయారవుతారని,క్రీడలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు సీఎం కప్ వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు.రాష్ట్రస్థాయిజూనియర్ బాలికలకు బాలురకు కోకో పోటీలను జిల్లాలో నిర్వహించడం గర్వంగా ఉందని జిల్లాలో క్రీడాకారులకు అవసరమైన వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా అధికారి అక్బర్ అలీ, జెడ్పీ సీఈవో శ్రీనివాసరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి,మాజీ జెడ్పిటిసి గుమ్మలమోహన్ రెడ్డి,కార్పొరేటర్ ఖలీల్,ప్రజాప్రతినిధులు, క్రీడా శాఖ అధికారులు, కోచ్‌లు, పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్‌లో మెరిసిన బీసీ గురుకుల ఎంజేపీ విద్యార్థులు

-అభినందనలు తెలిపిన ప్రిన్సిపాల్ బి.స్రవంతి



పఠాన్ చెరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): పఠాన్ చెరు మండలంలోని చిన్న కంజర్లలో ఉన్న బీసీ గురుకుల మహాత్మా జ్యోతిబా పూలే (ఎంజేపీ) గురుకుల పాఠశాల విద్యార్థులు జేఈఈ మెయిన్స్-2026లో కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ఉత్తమ ఫలితాలు సాధించారు. జేఈఈ మెయిన్స్‌లో హెచ్.సాయి ప్రణీత్ (80.95 శాతం), జె.దేనిష్ కార్తీక్ (79.42 శాతం), డి.కార్తీక్ (76.66 శాతం) ప్రతిభ కనబర్చి మంచి శాతం సాధించారు. ప్రభుత్వ గురుకుల పాఠశాలలో చదువుతూ ఈ స్థాయి ఫలితాలు సాధించడం విశేషమని అధ్యాపకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎంజేపీ గురుకుల ప్రిన్సిపాల్ బి. స్రవంతి మాట్లాడుతూ.. అనుభవజ్ఞులైన అధ్యాపకుల బోధనతో పాటు విద్యార్థుల నిరంతర శ్రమ వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని అన్నారు. కార్పొరేట్ కళాశాలలకు ఏమాత్రం తీసిపోకుండా గురుకులాలలో నాణ్యమైన విద్య అందిస్తున్నామని తెలిపారు. ఈ ఫలితాలను స్ఫూర్తిగా తీసుకొని వచ్చే ఏడాది మరింత మంచి ర్యాంకులు సాధించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు ప్రభుత్వం పుస్తకాలు, విద్యా సదుపాయాలు వంటి అన్ని రకాల ప్రోత్సాహం అందిస్తోందని తెలిపారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఏటీపీ రేఖాలక్ష్మి, అధ్యాపక బృందం కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## గణాంక శాస్త్రం బోధించడం ద్వారా. విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించవచ్చు.

-తెలంగాణ ఉన్నత విద్య జాయింట్ డైరెక్టర్.ప్రొఫెసర్ పి. బాల భాస్కర్




మిర్యాలగూడ ఫిబ్రవరి 20 (లోకల్ గైడ్, తెలంగాణ )కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న మూడు రోజుల బేసిక్ క్వాంటిటీటివ్ టెక్నిక్స్ ఇన్ టీచింగ్ ఆఫ్ ఎకనామిక్స్ అనే వర్క్షాప్కు సంబంధించి చీఫ్ గెస్ట్ గా తెలంగాణ ఉన్నత విద్య జాయింట్ డైరెక్టర్ అయినటువంటి ప్రొఫెసర్ పి బాల భాస్కర్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా బాల భాస్కర్ మాట్లాడుతూ డిగ్రీ కళాశాల విద్యార్థులకు క్వాంటిటీటివ్ టెక్నిక్స్ కు సంబంధించిన సబ్జెక్టు పైన మరింత మెలకువలను నేర్పించే ఉద్దేశంతో కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అర్థశాస్త్ర విభాగం డాక్టర్ గుమ్మడి నరేష్ తలపెట్టిన ఈ మూడు రోజుల వర్క్షాప్ ద్వారా అధ్యాపకుల్లో సృజనాత్మకత పెంచడంతోపాటు అధ్యాపకులు విద్యార్థులకు సులభంగా బోధించడానికి ఉపయోగపడుతుంది. అంతేకాక క్వాంటిటీ టు మెథడ్స్ అంటే విద్యార్థుల్లో కొంత భయాందోళనలు ఉంటాయి. వాటిని దూరం చేయడం ఉపాధ్యాయుల యొక్క కర్తవ్యం ముఖ్యంగా ఉపాధ్యాయులు కఠిన తరమైనటువంటి సబ్జెక్టులను సులభతరంగా చేసి



బోధించడంలో క్రియాశీలక పాత్ర పోషిస్తారు కాబట్టి వారికి ట్రైనింగ్ ఇచ్చినట్లయితే విద్యార్థులకు మరింత సౌకర్యంగా పాఠాలు అర్థమవుతాయి.సో ఇందుకుగాను రోసా నుంచి ఆర్థిక సహకారాన్ని పొందే విషయంలోనూ వర్క్ షాప్ నిర్వహణలోనూ డాక్టర్ గుమ్మడి నరేష్ కు మేము అన్ని రకాలుగా న వ ా క రి ం చ డ ం జరిగింది.ఈ కార్యక్రమం భవిష్యత్తులో కూడా మరి మరోసారి తలపెట్టే స్టాటిస్టిక్స్ ప్రోగ్రాం కూడా ఆర్థిక సహకారాన్ని అందిస్తానని ప్రొఫెసర్ బాల భాస్కర్ అర్థశాస్త్ర విభాగం కు సంబంధించిన డాక్టర్ నరేష్ కు హామీ ఇవ్వడం జరిగింది. అంతేకాక కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అడ్మిషన్లు పెంచుకోవడంలోనూ విద్యార్థుల ఉత్తీర్ణతను పెంపొందించడంలోనూ మరింత దృష్టి పెట్టాలని తెలియజేయడం జరిగింది. అలాగే విద్యార్థులకు కూడా బయోమెట్రిక్ విధానాన్ని వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమలు చేస్తున్నట్లు తెలియజేశారు. అలాగే కళాశాల ప్రిన్సిపల్ భీమార్జున రెడ్డి యొక్క పనితీరును గురించి మరింత ప్రశంసలు కురిపించడం జరిగింది. భీమార్జును రెడ్డి సారధ్యంలో కళాశాల మరింత అభివృద్ధి చెందాలని ప్రొఫెసర్ బాల భాస్కర్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అర్థశాస్త్ర విభాగం తలపెట్టిన క్వాంటిటీటివ్ మెథడ్స్ వర్క్ షాప్ కు సంబంధించి ఆర్టిసిపెంట్స్ ను కూడా ప్రశంసించడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల జాయింట్ డైరెక్టర్ బాల భాస్కర్ అధ్యక్ష ఉపన్యాసాన్ని గురించి వర్క్ షాప్ డైరెక్టర్ డాక్టర్ గుమ్మడి నరేష్ మాట్లాడుతూ బాల భాస్కర్ సార్ లాంటి జెడి విద్య అనుభవంతో పాటు పరిపాలన అనుభవం కలిగినటువంటి వ్యక్తి కావడం అధ్యాపకులు మనసులో కళాశాలలో ఉన్న సమస్యల పైన స్పష్టమైన అవగాహన ఉన్నటువంటి వ్యక్తి జెడి గా ఉండడం ద్వారా అధ్యాపకుల యొక్క సమస్యలను సులభంగా పరిష్కరించే అవకాశం దొరికిందని కేఎన్ఎం కళాశాలలో జరిగే వర్క్ షాప్ కు చీఫ్ గెస్ట్ గా విచ్చేసి వర్క్ షాప్ పార్టిసిపెంట్స్ తో పాటు వర్క్ షాప్ జరుగుతున్న విధానాన్ని అభినందించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఒక ఉన్నత విద్య ఆఫీసర్ బ్లెస్సింగ్స్ దొరకడం మా పూర్వజన్మ సుకృతం అని కొనియాడారు. కళాశాల ప్రిన్సిపల్ శ్రీ భీమార్జునా రెడ్డి మాట్లాడుతూ జాయింట్ డైరెక్టర్ పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టడమే కాకుండా కళాశాల అడ్మిషన్స్ మరింత పెంచి విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచి కళాశాల ఉన్నత శిఖరాలను అధిరోహించడంలో తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని బాల భాస్కర్ గారికి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి వర్క్ షాప్ నిర్వహణ నిర్వాహకుడు డాక్టర్ గుమ్మడి నరేష్, కళాశాల ప్రిన్సిపల్ భీమార్జున రెడ్డి క్వాంటిటీ టు మెథడ్స్ పార్టిసిపెంట్స్ కళాశాల బోధన బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## పాపిరెడ్డి కాలనీ ముదిరాజ్ సంఘం నుండి మారబోయినా రవి యాదవ్‌కు పూర్తి మద్దతు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ వెస్ట్ జోన్ స్టాఫ్ రిపోర్టర్ కృష్ణ): శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పాపిరెడ్డి కాలనీకి చెందిన ముదిరాజ్ సంఘం సభ్యులు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మారబోయిన రవి యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. రానున్న ఎన్నికలలో రవి యాదవ్‌కు పూర్తి మద్దతు అందిస్తామని సంఘం నాయకులు స్పష్టంగా ప్రకటించారు. ఈ భేటీ సంఘం అధ్యక్షుడు సాయి నందన్ నేతృత్వంలో జరిగింది. ఈ సందర్భంగా రవి యాదవ్‌ను శాలువాతో సత్కరించి, సమాజ ఆరాధ్య దైవమైన పండగ సాయన్న చిత్రాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో సంఘానికి చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజల విశ్వాసం, మద్దతుతో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ మరింత బలోపేతం అవుతుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి నందన్, కృష్ణ, మల్లేష్, రాజు, రాజ్‌కుమార్, అంజయ్య, సురేష్, మందుల మల్లేష్, నాగరాజు, ఈశ్వరయ్య, చంద్రయ్య, నవనీత్, కార్తీక్, విజయ్, సాయి కిరణ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## అమీన్ పూర్ లో రాజన్న టీ కొట్టు ప్రారంభించిన

-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): అమీన్పూర్ డివిజన్ పరిధిలోని సాయి అంబికా కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన "రాజన్న టీ కొట్టు" ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై టీ కొట్టును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..స్థానిక వ్యాపారాలు అభివృద్ధి చెందడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. చిన్నతరహా వ్యాపారాలు ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు. టీ కొట్టు నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వ్యాపారంలో విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ కౌన్సిలర్ కల్పన ఉపేందర్ రెడ్డి, కొల్లూరు చంద్రకళ గోపాల్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు తల్లారి రాములు, సీనియర్ నాయకులు నర్సింగ్ రావు, తుమ్మల ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస్, యువ నాయకులు తుమ్మల రుష్వంత్ రెడ్డి, టీ కొట్టు నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను పరిశీలించిన ఎక్లాస్ ఖన్ పేట సర్పంచ్ ఎల్గానామోని హరి శేఖర్



లోకల్ గైడ్ కేశంపేట :కేశంపేట్ మండల పరిధిలోనిఎక్లాస్ ఖంపెట్ గ్రామంలో గ్రామ సర్పంచ్ ఎల్గానమోని హరి శేఖర్ యాదవ్, పాఠశాల ఆవరణలో పరిశీలించి విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు ను కలిసి సమస్యలు పరిశీలించిరూ . ఈ సందర్భంగా విద్యార్థుల భోజనం నాణ్యతగా ఉండాలి అని చెప్పారు. ఎలాంటి ఇబ్బందులు లేవని ఉపాధ్యాయులుతెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన రోజు వారీ షెడ్యూల్ ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నారని పేర్కొన్నారు. పిల్లల ఆరోగ్యం, పోషకాహారం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని సూచించారు.అలాగే డెప్యూటీ సర్పంచ్ దండే రాంచెంద్రయ్య ,వార్డ్ సభ్యులు వై.శివ,దండే రమేష్ ,మరియు వై సురేష్ ,వై ద్గర్షన్ పర్యవేక్షించారు. పాఠశాలలో స్వచ్ఛత, పచ్చదనం పరిరక్షణకు ఈ చర్యలు ఎంతో అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమాలలో గ్రామ ప్రజలు మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీ లు నిర్వహించుకోవడం గర్వం గా ఉంది

మంత్రి వాకిటి శ్రీహరి



నారాయణపేట ఫిబ్రవరి 20లోకల్ గైడ్:రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీలు మక్తల్ లో నిర్వహించుకోవడం గర్వంగా ఉందని రాష్ట్ర క్రీడలు యువజన, మత్స్య ,పాడి పరిశ్రమ శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. గురువారంమక్తల్ లో సీఎం కప్ సెకండ్ ఎడిషన్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు అట్టహాసంగా ప్రారంభం అయ్యాయి. రాష్ట్ర మం త్రి వాకిటి శ్రీహరి ముఖ్య అతిథి గా హాజరై జ్యోతి వెలి గించి ఈ పోటీలను ప్రారంభిం చారు. రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల నుండి వచ్చిన 60 జట్లు ఈ పోటీల్లో తలపడ నున్నాయి. గ్రౌండ్ లో మంత్రి క్రీడాకారులతో కబడ్డీ ఆడి లాంచనంగా ప్రారంభించారుప్రారంభ సభలో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ మక్తల్ లో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నం దుకు సీఎం కు ధన్యవాదాలు తెలిపారు.నేను చిన్న తనం లో ఇక్కడే ఈ మట్టి లో ఆడే వాళ్ళమనీ.ఈ మట్టిలో ఆడిన వ్యక్తి గా ఇక్కడ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించు కోవడం గర్వంగా ఉందన్నా రు.మక్తల్ లో 25 కోట్ల తో స్టేడియం ను త్వరలో ఏర్పాటు చేయబోతున్నామనీ చెప్పారు.రాష్ట్ర స్థాయిలో క్రీడాకారులు ఆటలో నైపు ణ్యం ప్రదర్శించాలనీ జాతీయ స్థాయికి ఎదగాలన్నారు.జాతీయ స్థాయిలో ఆడితే క్రీడాకారులకు సంబంధించిన ఖర్చు అంతా ప్రభుత్వమే భరిస్తుందనీ తెలిపారు.గ్రామీణ స్థాయి క్రీడా కారుల ను వెలికితేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం స్పోర్ట్స్ పాలసీ తీసుకొచ్చిందన్నారు.బడ్జెట్ లో ఈ సారి స్పోర్ట్స్ కు అధిక నిధులు కేటాయించబో తున్నామని చెప్పారు.గ్లోబల్ సుమ్మిట్ లో క్రీడా శాఖ కి 25 వేల కోట్ల రూపాయల పెట్టుబ డులు వచ్చాయన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చిన క్రీడాకా అనే రులకు 3 కోట్ల రూపాయల పారితోషికం ఇస్తున్నామ న్నారు.కబడ్డీ క్రీడ మట్టి వాసన నుండి పుట్టిన క్రీడఅని పేర్కొన్నారు.క్రీడా కారుల కోసం గచ్చిబౌలి లో 25 కోట్ల తో హాస్పిటల్ నిర్మిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నారాయణ పేట జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్, ఎస్పీ వినీత్ రాజ్, ,మక్తల్ మున్సిపల్ చైర్ పర్సన్ మానస హన్మంతు, వైస్ చైర్ పర్సన్ శైవీ రెడ్డి, మక్తల్ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ రాధా లక్ష్మా రెడ్డి,జిల్లా స్పోర్ట్స్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## పేటలో ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు



నారాయణపేట ఫిబ్రవరి 20లోకల్ గైడ్:నారాయణపేట జిల్లా కేంద్రంలో గురువారం గిరిజనుల ఆరాధ్య గురువు సంత్ సేవాలాల్ 287 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ తండాల నుంచి మహిళలు,పురుషులు,యువకులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.పట్టణంలో గిరిజనులు సాంప్రదాయ నృత్యాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం సేవాలాల్ చిత్రపటానికి పూజలు నిర్వహించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లా డుతూ అడవి బిడ్డలుగా ఉండి అజ్ఞానంతో ఉండిన గిరిజనులను చైతన్యం పరు స్తూ విజ్ఞులను చేశాడని అన్నారు.ఆయన చూపిన బాటలో నడిచి అభివృద్ధి చెందాలని అన్ని రంగాల్లో రాణించాలని కోరారు.ఈ ఉత్సవాల్లో లంబాడా అధికా రులు,నాయకులు,ప్రజాప్రతినిధులు ఫణినాయక్,లక్ష్మన్ నాయక్,శరణ్య నాయక్,రవి నాయక్,విజయ్నాయక్,వెంకట్ నాయక్,రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా పై సి ఎం ప్రకటన చేయాలి సామాజిక కార్యకర్త నర్సింహ



నారాయణపేట ఫిబ్రవరి 20లోకల్ గైడ్:తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి లేదా సంబంధిత మంత్రులు యాసంగి రైతు భరోసా ఇస్తారా లేదా స్పష్టం చేయాలని సామాజిక కార్య కర్త హెచ్.నర్సింహా ఒక ప్రకట నలో కోరారు.మున్సిపల్ ఎన్నికల కోడ్ ముగిసిన తర్వా త కూడా ప్రభుత్వం రైతు భరో సా ఇవ్వకుండా కాలయాపన చేయడం చూస్తూ ఉంటే ఈ సారి కూడా యాసంగి సీజన్ రైతు భరోసా ఎగ్గొట్టేటట్లు ఉంది అన్న అనుమానం వ్యక్తం చేశారు. యాసంగి సీజన్ ప్రారంభం అయి రెండు నెలలు పూర్తి అయిన కూడా రైతు భరోసా డబ్బులు ఇవ్వ నందుకు రైతులు ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల ద్వారా డబ్బులు తెచ్చి పెట్టుబడులు పెడుతు న్నారని తెలిపారు.ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం ఖరీఫ్, యాసంగి తో సంబంధం లేకుండా పంటలు సాగు చేసే భూములకు సంవత్సరానికి 12 వేల రైతు భరోసాను సరి అయిన సమయంలో రైతుల ఖాతాలలో జమ చేయాలని డిమాండ్ చేశారు.

## బేతంచర్ల నర్సవేణి చర్ల బీఆర్ఎస్ పార్టీలో చేరిక

ఉప్పరిగూడెం సర్పంచ్ గా గెలుపొందిన సోయం నాగలక్ష్మికి శాలువాతో ఘన సన్మానం



చర్ల : లోకల్ గైడ్ :చర్ల రఘు థియేటర్ రోడ్డులోని పామేడ్ రామారావు సతీమణి బేతంచర్ల నర్సవేణి బీఆర్ఎస్ పార్టీకి ఆకర్షితులై గురువారం బీఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో భద్రాచలం నియోజకవర్గం సీనియర్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ, మండల కన్వీనర్ దొడ్డి తాతారావు ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం నర్స వేణి మాట్లాడుతూ కేసీఆర్ గత 10 సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్రన్ని ఎంతో అభివృద్ధి చేశారని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు అవుతున్నా చెప్పిన ఏ ఒక్క హామీని కూడా ఇప్పటివరు అమలు చేయలేదని మళ్లీ కేసీఆర్ తో నే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ప్రజలు బాగుపడతారని ఆమె అన్నారు. అనంతరం ఉప్పరిగూడెం సర్పంచ్ గా గెలుపొందిన సోయం నాగలక్ష్మిని శాలువాతో సన్మానిశేచారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయి కళ్యాణ మండపం నిర్మాణానికి పూర్తి సహకారం

- అభివృద్ధి పనుల శంకుస్థాపనలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్.



రాజేంద్రనగర్ ఫిబ్రవరి 20, ( లోకల్ గైడ్ ) : ప్రజల ప్రయోజనార్థనం సత్యసాయి పరస్పర సహాయక, సహకారం పొదుపు సంఘం లిమిటేడ్ చేపట్టే కార్యక్రమాలకు తనవంతు పూర్తి సహకారం ఉంటుందని రాజేంద్రనగర్ శాసన సభ్యుడు టి. ప్రకాష్ గౌడ్ అన్నారు. ప్రగతి భాటలో పయనిస్తున్న ఆ పొదుపు సంఘం ఆర్థికంగా మరింత ఉన్నతి సాధించాలని కాంక్షిస్తున్నట్లు ఆయన చెప్పారు. గురువారం మార్కండేయనగర్ లోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం ప్రాంగాణంలో సత్యసాయి పరస్పర సహాయక సహకారం పొదుపు సంఘం ఆర్థిక సహకారంతో నిర్మించ తలపెట్టిన 'సత్యసాయి కళ్యాణ మండపం' అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి లక్ష్యంతో కళ్యాణ మండపం నిర్మించాలని సంఘ పాలకవర్గ 25వ వార్షిక మహా సభలో తీర్మాణం ప్రవేశ పెట్టి ఏకగ్రీవ ఆమోదంతో కావలసిన ఆర్థిక వనరులు సమకూర్చడానికి ముందుకు రావడం సంతోషకరమైన విషయమన్నారు. స్థానికంగా నిరుపేద, మధ్య తరగతి కుటుంబాలు అత్యధికంగా నివాసం ఉండే మార్కండేయనగర్ లో ప్రస్తుతం దేవాలయాల నిర్వాహణకు చేయుతనిస్తున్న సత్య సాయి పొదుపు సంఘం తలపెట్టిన కళ్యాణ మండపం నిర్మాణం పూర్తి చేసి ఇతర బస్తీలు, కాలనీలకు ఆదర్శనీయంగా నిలవాలని కోరుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. సత్యసాయి పొదుపు సంఘం అధ్యక్షుడు పగిడిమర్రి సూర్యనారాయణ అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం సలహదారుడు, ఆలయ కమిటీ అధ్యక్షుడు గద్దె క్రిష్ణ, పొదుపు సంఘం వ్యవస్థాపకుడు, సలహాదారుడు గద్దె యాదగిరి, సలహాదారులు ఏర్వ సత్యనారాయణ, పగిడిమర్రి వాసు, ఉపాధ్యక్షుడు మునగపాటి విష్ణు, ప్రధాన కార్యదర్శ కోట శ్యామ్ కుమార్, సహాయ కార్యదర్శి కర్నాటి శ్రీనివాస్, కోశాధికారి కోట పవన్ కుమార్, పాలకవర్గ సభ్యులు విడెం రమేష్, గంజి నరేష్, శిరందాసు నరేందర్, కైరంకొండ శంకర్, కంది అశోక్, బాత్కు విజయ్ కుమార్, గంజి ధనంజయ్, బూసం భాను చందర్ , స్థానికులు కోట జగదీష్, మామిడిశెట్టి శ్రీనివాస్, తిరునగర్ గోపాల్, వర్కాల చందు, తిరునగర్ లక్ష్మణ్, శిరందాసు ప్రభాకర్, ఉడుత సురేష్, మూశం నరేష్, తోపాటు మైలార్ దేవ్ పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధనంజయ్, నాయకులు టి. ప్రేమ్ గౌడ్ , టి. సంతోష్ గౌడ్, మసున వెంకటేష్, బాస శ్రీనివాస్, కళ్లెం లక్ష్మారెడ్డి, అడికె అర్జున్, బోనకుర్తి రాము, అనిల్ ,శేఖర్, నాని, ఎల్లప్ప , కలీల్, స్థానిక మహిళలు గంజి పద్మమ్మ, గద్దె పద్మ, కుకుడాల వెంకటమ్మ, ఏర్వ ఇందిర, పగిడిమర్రి ఉమాదేవి, పారెపల్లి చంద్రకళ, అవ్వారి సావిత్రీ, కూనల అనిత,చల్లారత్నం, పులిజాల మాధవి తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంబరాల్లో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి



లోకల్ గైడ్ కేశంపేట :కేశంపేట మండల పరిధిలోనీ కాకునూర్ గ్రామంలో శ్రీ మహాలింగేశ్వర స్వామి సన్నిధిలో బండలాగుడు పోటీలను ప్రారంభించారు. బండ లాగుడు పోటీలొ అంతర్ రాష్ట్ర ఒంగోలు గిత్తలు మరియు నగర్ కర్నూల్. నంద్యాల వాసుల గిత్తలు పోటీలలొ పాల్గొన్నారు.మొత్తం ఎనిమిది జతలు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో పాటు పాల్గొన్న కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి మరియు కేశంపేట మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి ఆల్వాల్ సర్పంచ్ సురేష్ రెడ్డి మండల నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం నాయకులు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి వినతి.



రంగారెడ్డి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 20, ( లోకల్ గైడ్ ): గెజిటెడ్ అధికారులకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మాల్ రెడ్డి రంగారెడ్డికి తెలంగాణా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు డాక్టర్ రామారావు, కార్యదర్శి శ్రీనేష్ కుమార్ నోరి సంఘం సభ్యులతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అయనను కలిసి రంగారెడ్డి జిల్లా టీజీఓల డైరీ-2026, క్యాలెండర్ ను అందచేశారు. రంగారెడ్డి జిల్లా గెజిటెడ్ ఆఫీసర్లకు ఇంటి స్థలాల కోసం రంగారెడ్డి జిల్లా గెజిటెడ్ ఆఫీసర్ల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సొసైటీ కి భూమిని కేటాయించాలని కోరారు. ఉద్యోగులకు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని, వీలైనంత త్వరగా పరిష్కరించడానికి ఏర్పాట్లు చేయాలని నివేదించారు.ఈ సమావేశంలో శాంతిశ్రీ, సైదమ్మ, జ్యోత్స్న, రాణి, పావని, మసూద్ అలీ, ఇంద్రసేనారెడ్డి, డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ అజయ్ వీర్ రెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.

## పార్ నంది నాగులకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నేత గుండె గణేష్ ముదిరాజ్ బృందం



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ వెస్ట్ జోన్ స్టాఫ్ రిపోర్టర్ కృష్ణ): మియాపూర్ డివిజన్‌కు చెందిన పార్ నంది నాగులకు భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సీనియర్ నాయకులు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. డివిజన్ బీజేపీ సీనియర్ నేత గుండె గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నాగులకు శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ..పార్ నంది నాగులు సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ ప్రజల విశ్వాసాన్ని పొందుతున్నారని పేర్కొన్నారు. ఆయనకు ఆయురారోగ్యాలు కలగాలని, భవిష్యత్తులో ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జాజేరావు శ్రీను, రాము, గంగారం నర్సింగ్ రావు తదితర పార్టీ కార్యకర్తలు పాల్గొని నాగులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో జరిగింది.

## 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2026

-హోరాహోరీగా పోలీస్ క్రీడలు



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో సైబరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరుగుతున్న 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2026 మూడో రోజు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలు, జోన్లు, కమిషనరేట్లు, స్పెషల్ ఫోర్సెస్‌ల నుంచి తరలివచ్చిన వందలాది మంది పోలీస్ అథ్లెట్లు తమ క్రీడా ప్రతిభతో మైదానాన్ని హోరెత్తించారు. అథ్లెటిక్స్, వాలీబాల్, కబడ్డీ వంటి ప్రధాన విభాగాలతో పాటు పలు గ్రూప్ ఈవెంట్ లలోనూ క్రీడాకారులు గెలుపే లక్ష్యంగా పోటీపడ్డారు. ప్రతి విభాగంలోనూ పోటీలు హోరాహోరీగా సాగి ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా మహిళా పోలీసు సిబ్బంది గణనీయ సంఖ్యలో పాల్గొని, అద్భుత నైపుణ్యాన్ని ప్రదర్శించడం ఈ క్రీడల ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వారి ప్రదర్శనకు ఉన్నతాధికారులు ప్రశంసలు కురిపించారు. క్రీడల ద్వారా పోలీసు సిబ్బందిలో శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యం, జట్టు సమన్వయం పెంపొందుతాయ ని అధికారులు అభిప్రాయపడ్డా రు. వివిధ యూనిట్ల మధ్య స్నేహపూర్వక వాతావరణంలో సాగుతున్న ఈ పోటీలు శనివారం ముగియనున్నాయి.

## కాంగ్రెస్ పార్టీ లో ఉన్న చీడపురుగులను వేరేయాలి...!!

ఆర్యవైశ్య మహిళలపై అవాక్కులు, చివాకులు చేస్తే ఊరుకోం..!!

38 ఏళ్ల సుదీర్ఘ కాలంగా కాంగ్రెస్ లో పనిచేస్తున్న... ఏ ఒక్కరోజు పార్టీలైన్ తప్పలేదు...!!

రాష్ట్రంలోనే 2014లో ఎక్కడ టిడిపి పార్టీకి మున్సిపల్ పీఠం తగ్గలేదు..!!

చందర్ అమ్ముడుపోయి.. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయకుండా టీడీపీకి ఓటేసిన నీచమైన చరిత్ర నీది..

విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజిత ఘాటుగా విమర్శ...




వనపర్తి జిల్లా (లోకల్ గ్రేడ్) ఫిబ్రవరి...... 20కాంగ్రెస్ పార్టీలో ఉంటూ.. కాంగ్రెస్ పార్టీనీ అబ్బాస్ పాలు చేస్తూ, పార్టీకి విరుద్ధంగా పనిచేసే చీడపురుగులను పార్టీ నుంచి బహిష్కరించాలని ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత డిమాండ్ చేశారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ఆర్యవైశ్యులు రాజకీయంలో అరుదుగా వస్తారని, జనరల్ స్థానాల్లో ఆర్యవైశ్య మహిళ మున్సిపాలిటీ చైర్మన్ పదవి వస్తే... వక్రబుద్ధి ఉన్న కొందరికి గిట్టకపోవడంతో రాద్ధాంతం చేస్తున్నారన్నారు. ఆర్యవైశ్యులు ఎవ్వరి వద్దకు వెళ్లారు.. ఎవరిని దూషించారు , సామాజికంగా ఆర్థికంగా తోడ్పాటు ఉంటూ ఎవరికైనా అండగా నిలబడతారన్నారు. ఆకలిగా ఉన్న వాళ్లకు అన్నం పెడతాం... ఆర్యవైశ్య జోలికొస్తే సున్నం పెడతామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీలో చందర్ లాంటి దుర్మార్గులు ఉండడం వల్ల కాంగ్రెస్ పార్టీ అప్రతిష్ట పాలవుతుందన్నారు. సాగర సంగం రాష్ట్ర అధ్యక్షులు శేఖర్, చందర్ బేషరతుగా ఆర్యవైశ్య సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. చందర్ కాంగ్రెస్ పార్టీకి ఎప్పుడు నిబద్ధతగా పనిచేసే పనుల కన్నా అబ్బాస్ పాలు తెచ్చే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. చందర్ ఆర్యవైశ్య మహిళ పై , ఆర్యవైశ్యులు చేస్తున్న వ్యాపారాలపై అవహేళన చేస్తున్న తీరుపై టీపీసీసీ అధ్యక్షులకు ఫిర్యాదు చేస్తానన్నారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు ఉపాధ్యక్షులు జిల్లెల్ల చిన్నారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి లు చందర్ ను పార్టీ నుండి సస్పెండ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు శ్యాంసుందర్, చందర్, కాంగ్రెస్ నాయకులు తిరుపతయ్య, శ్రీనివాస్ గౌడ్, జానకి రాములు, ఆర్యవైశ్య సంఘం మహిళలు, పలువురు ఉన్నారు.

## జీవన్ రెడ్డికి అస్వస్థత... కిమ్స్ కు తరలింపు ఆందోళనకు గురైన జీవన్ అభిమానులు పరామర్శించిన రాష్ట్ర మంత్రి లక్ష్మణ్ కుమార్



జగిత్యాల జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 20 ( లోకల్ గైడ్ ):మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తాటిపర్తి జీవన్ రెడ్డి అస్వస్థకు గురి కాగా కుటుంబ సభ్యులు వెంటనే జగిత్యాల ఆసుపత్రిలో చికిత్స చేయించగా మెరుగైన చికిత్స కోసం గురువారం రాత్రి హైదరాబాద్ లోని కిమ్స్ ఆసుపత్రికి తరలించారు.ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆయన వర్గానికి కౌన్సిలర్ టికెట్ల కేటాయింపులోను, ఛైర్పర్సన్ ఎన్నిక విషయంలోనూ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తో పాటు ఆయన వర్గానికే ప్రాధాన్యత ఇవ్వడంతో కొంత ఇబ్బందికి గురయ్యారు.అయితే గురువారం జగిత్యాల నియోజకవర్గంలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొని ఇంటికి చేరుకున్నారు.ఉన్నటుంది జీవన్ రెడ్డి అస్వస్థతకు గురికాగా వెంటనే సమీపంలోని ప్రయివేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా పరీక్షించిన డాక్టర్ మరింత మెరుగైన వైద్య కోసం హైదరాబాద్ తీసుకెళ్లాలని సూచించగా కుటుంబ సభ్యులు కిమ్స్ ఆసుపత్రిలో చేర్పించగా జీవన్ రెడ్డి చికిత్స పొందుతున్నారు. పరీక్షించిన డాక్టర్లు ఆయనకు బ్లడ్ తక్కువగా ఉందని, అలాగే ఒత్తిడి గురవుతున్నారని చెబుతూ చికిత్స అందిస్తున్నారని తెలిసింది.విషయం తెలుసుకున్న రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆసుపత్రికి వెళ్లి జీవన్ రెడ్డిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు.జీవన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ స్పందిస్తూ జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఆస్తి అని పేర్కొంటూ ఆయన నూరేళ్లు ఆరోగ్యాంగా ఉండాలని, మంచి వైద్యం అందేలా చూస్తూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.జీవన్ రెడ్డి అస్వస్థతకు గురైన విషయం తెలుసుకున్న ఆయన అభిమానులు, కాంగ్రెస్ నాయకులు ఆందోళన కు గురయ్యారు.మాజీ తాటిపర్తి జీవన్ రెడ్డి రెగ్యులర్ మెడికల్ చెకప్ లో భాగంగానే ఆస్పత్రికి వెళ్లారని, జీవన్ రెడ్డి ఆరోగ్యంగానే ఉన్నారని ఎవరూ ఆందోళన చెందవద్దని కుటుంబ సభ్యులు ధైర్యం చెప్పారు.

# గీతంలో డాక్టర్ శాంతి స్వరూప్ భట్నాగర్ స్మారకోపన్యాసం



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): హైదరాబాదులోని గీతం యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ సైన్స్ (జీఎస్ఎస్)లో డాక్టర్ శాంతి స్వరూప్ భట్నాగర్ 132వ జయంతిని పురస్కరించుకుని స్మారకోపన్యాసం నిర్వహించారు. భట్నాగర్ పేరిట నెలకొల్పిన అవార్డు గ్రహీత, ప్రస్తుతం ఐఐటి హైదరాబాద్ బయోటెక్నాలజీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ జి.నరహరి శాస్త్రి ముఖ్యోపన్యాసం చేశారు. దేశంలో శాస్త్రీయ పరిశోధన మౌలిక సదుపాయాల రూపకల్పనలో భట్నాగర్ మార్గదర్శక పాత్రను వక్తలు కొనియాడారు. ప్రొఫెసర్ జి.నరహరి శాస్త్రి తన ప్రసంగంలో జాతీయ ఆర్థిక వ్యవస్థల అభివృద్ధిలో సాంకేతికత, పరిశోధనల పరివర్తన శక్తిని విశదీకరించారు. పారిశ్రామిక విప్లవం అనంతరం సాంకేతిక పురోగతిని స్వీకరించిన దేశాలు వేగవంతమైన వృద్ధి సాధించాయని పేర్కొన్నారు. భారతదేశం ప్రాథమిక, అనువర్తిత శాస్త్రాలపై దృష్టి బలోపేతం చేయాలని సూచిస్తూ, జీడీపీలో పరిశోధన, అభివృద్ధి వ్యయాలు తగ్గడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఆవిష్కరణలకు కొత్త పెట్టుబడులు అవసరమని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏం. విశ్వేశ్వరయ్య, జగదీష్ చంద్రబోస్, సత్యేంద్రనాథ్ బోస్, వంటి దార్శనిక భారతీయ శాస్త్రవేత్తల సేవలను స్మరించుకున్నారు. యువత ఆవిష్కరణ, వ్యవస్థాపకత ద్వారా జ్ఞానాన్ని సంపదగా మలుచుకోవాలని, కనీసం 20 శాతం మంది గ్రాడ్యుయేట్లు ఉద్యోగ సృష్టికర్తలుగా మారాలని ఆకాంక్షించారు. శాస్త్రీయ దృక్పథం, ప్రయోగాలు, మోడలింగ్ ద్వారా సామాజిక ప్రయోజనానికి జ్ఞానాన్ని వినియోగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి స్కూల్ ఆఫ్ సైన్స్ విశిష్ట ఆచార్యుడు, డీ.ఎస్.టీ.పూర్వ కార్యదర్శి డాక్టర్ ఎస్. చంద్రశేఖర్ స్వాగతం పలికారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం.రెజా, విభాగాధిపతులు, అధ్యాపకులు అతిథిని సత్కరించారు. రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం వందన సమర్పణ చేశారు. సైనిక్ పురిలోని భారతీయ విద్యా భవన్ డిగ్రీ కళాశాల నుంచి సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# అద్భుత ప్రతిభ తో బంగారు పతకాం కైవసం బ్యాడ్మింటన్‌లో వరంగల్ ఏసీపీల జోడీకి స్వర్ణం!



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి20(లోకల్ గైడ్ న్యూస్):సైబరాబాద్ కమిషనరేట్ వేదికగా జరుగుతున్న 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో వరంగల్ అధికారులు సత్తా చాటారు. 55 ఏళ్ల గెజిటెడ్ అధికారుల బ్యాడ్మింటన్ విభాగంలో వరంగల్ కమిషనరేట్‌కు చెందిన ఏసీపీలు జితేందర్ రెడ్డి, మధుసూదన్ జోడీ అద్భుత ప్రదర్శనతో బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. కోర్టులో పదునైన ఆటతీరుతో ప్రత్యర్థులను చిత్తు చేసి ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు.

# గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో 'డిజైన్ ద్వారా నాణ్యత (క్యూబిడి)' జాతీయ సదస్సు విజయవంతంగా ముగింపు



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): హైదరాబాద్‌లోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో 'డిజైన్ ద్వారా నాణ్యత (క్యూబిడి): ఫార్మా స్యూటికల్ పరిశోధనలో ప్రయోగాల రూపకల్పన (డోర్ డిఓఈ)ను సమగ్రపరచడం' అంశంపై నిర్వహించిన జాతీయ సదస్సు శుక్రవారం విజయ వంతంగా ముగిసింది. ఔషధ ఆవిష్కరణ, సూత్రీకరణ అభివృద్ధి, విశ్లేషణాత్మక శాస్త్రాలు, నాణ్యత హామీ, నియంత్రణ శాస్త్రం వంటి రంగాలలో డిఓఈ అధునాతన గణాంక సాధనాల వినియోగంపై నిపుణులు సమగ్ర మార్గ నిర్దేశనం చేశారు. న్యూహీట్ ఫార్మా టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు కీలకోపన్యాసం చేయగా, సౌరభ్ గుప్తా 'క్యూబిడి లో ప్రమాద అంచనా, ప్రయోగాల రూపకల్పన, జీవితచక్ర నిర్వహణ'పై ప్రసంగించారు. ఏజీఎస్ ఫార్మా కన్సల్టింగ్ వ్యవస్థాపకుడు డాక్టర్ గౌతమ్ సమంత 'ఔషధ అభివృద్ధి కోసం క్యూబిడిలో డిఓఈ ప్రధాన సాధనం' అనే అంశాన్ని వివరించారు. సదస్సు సారాంశాలతో రూపొందించిన పుస్తకాన్ని అతిథులు ఆవిష్కరించారు. గోడ పత్రికల ప్రదర్శన ఆకట్టుకుంది. సదస్సు నిర్వాహకురాలు డాక్టర్ పూజా మిట్టల్ స్వాగత ప్రసంగం చేయగా, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. శివకుమార్ సదస్సు లక్ష్యాలను వివరించారు. డాక్టర్ శ్రీకాంత్ గటాడి పాటతో ప్రారంభమైన కార్యక్రమం, డాక్టర్ బప్పాదిత్య ఛటర్జీ వందన సమర్పణతో ముగిసింది. సమన్వయ బాధ్యతలను డాక్టర్ పవన్ కుమార్ చింతమనేని నిర్వహించారు. పాల్గొన్న వారికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఆవిష్కరణ, నాణ్యత ఆధారిత ఔషధ పరిశోధనకు, పరిశ్రమ, విద్యా సహకారానికి గీతం నిబద్ధతను ఈ జాతీయ సదస్సు పునరుద్ఘాటించింది.

# బీసీ సబ్ ప్లాన్ ప్రవేశపెట్ట లనీ. మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి వినతి

ఈ బడ్జెట్ లో బీసీల సంక్షేమానికి 20వేల కోట్లు కేటాయించాల్సిందే.

బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్



మిర్యాలగూడ ఫిబ్రవరి 20 (లోకల్ గైడ్,తెలంగాణ)వచ్చే ఆర్థిక సంవత్సరానికి తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో కామారెడ్డి డిక్లరేషన్ లో పేర్కొన్న విధంగా బీసీల సంక్షేమానికి 20వేల కోట్లు కేటాయించడంతోపాటు చట్టబద్ధమైన బీసీ సబ్ ప్లాన్ తీసుకురావాలని కోరుతూ బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ ఆధ్వర్యంలోస్థానిక మిర్యాలగూడ పట్టణంలో సాగర్ రోడ్ మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరుతో తాము అధికారంలోకి రాగానే ప్రతి ఆర్థిక సంవత్సరానికి బీసీల బడ్జెట్ను 20 వేల కోట్లు పెంచుతామని, మహాత్మ జ్యోతిబా పూలే పేరుతో చట్టబద్ధమైన బీసీ సబ్ ప్లాన్ తీసుకొస్తామని, ప్రభుత్వ కాంట్రాక్టులలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని బీసీ కులవృత్తుల ఉపాధి కోసం బడ్జెట్ కేటాయిస్తామని ప్రకటించిందని కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన కామారెడ్డి హామీని అమలు చేయడం లేదని ఆయన అన్నారు ఈ ఆర్థిక సంవత్సరంలోనైనా బీసీ సబ్ ప్లాన్ తెచ్చి బీసీలను ఆదుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ::బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి దుర్గయ్య, రజక, లవన్ కుమార్, వెంకటేష్, సుదర్శన్,రవి,అశోక్,బాలు, సందీప్,సంతులాల్,ధర్మయ్య, కిషన్,రాజేష్,మహేష్, రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

# వారానికోవార్డు చొప్పున వనపర్తి పట్టణాన్ని అభివృద్ధి చేస్తాం ప్రణాళిక బద్ధంగా పనిచేసి పట్టణ ప్రజల మన్ననలు పొందుతాం



వనపర్తి జిల్లా (లోకల్ గ్రేడ్) ఫిబ్రవరి ......20వనపర్తి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ల పదవి బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలోవనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రణాళిక బద్ధంగా పనిచేసే వనపర్తి మున్సిపాలిటీ అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని, వారానికి వార్డు సందర్శించి సమస్యల పరిష్కారానికి పాటుపడతామని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు శుక్రవారం వనపర్తి మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్ల పదవీ బాధ్యత స్వీకరణ కార్యక్రమంలో భాగంగా భారీ ర్యాలీ చేపట్టారు వనపర్తి ఇందిరాపార్క్ నుంచి భారీ ర్యాలీగా బయలుదేరి వివేకానంద చౌరస్తా పాలిటెక్నిక్ కళాశాల రాజీవ్ గాంధీ చౌరస్తా అంబేద్కర్ మీదుగా మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ గా మాధవి రమేష్ వైస్ చైర్మన్ గా మధుసూదన్ గౌడ్ గారితో పాటు మరో 20 మంది కౌన్సిలర్లు ఎమ్మెల్యే సమక్షంలో పదవీ బాధ్యతలు చేపట్టారు బాధ్యతలు



స్వీకరించిన మున్సిపల్ చైర్మన్ మాధవి తన మొట్టమొదటి సంతకాన్ని మున్సిపల్ ఉద్యోగులకు అందించే అలవెన్స్ ఫైల్ పై, తాగునీటి సమస్యల పరిష్కారం ఫైల్ పై సంతకం చేశారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పది ఏళ్లలో నాలుగు రోడ్లు రెండు చెరువు చెరువు కట్టలపై రెవిట్మెంట్లు కట్టి మామూలు దొబ్బిన నాయకులు అదే అభివృద్ధి అనుకున్నారుఅభివృద్ధి అంటే గల్లీ నుంచి మొదలై మెయిన్ రోడ్డుకు చేరుకోవాలని వనపర్తి పట్టణంలోని ప్రతి గల్లీని సందర్శించి సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారుఇప్పటికే 54 కోట్ల రూపాయలతో ప్రతి వార్డులో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టామని 50 కోట్లు వనపర్తి పట్టణానికి 20 కోట్లు పెబ్బేరు పట్టణానికి మంజూరు చేయించి పట్టణాన్ని అన్ని రంగాల్లో సుందరీకరణ తీర్చిదిద్దుతామని ఆయన అన్నారు వనపర్తి పట్టణానికి 2000 ఇందిరమ్మ ఇండ్లు, పెబ్బేరు పట్టడానికి 500 ఇందిరమ్మ ఇండ్లు అధినంగా మంజూరు చేయించి ఇల్లు లేని ప్రతి నిరుపేదకు సొంత ఇంటి కల నెరవేరుస్తామన్నారు గత పాలకుల లాగా పంచ కట్టుకుని సోకులకు పోయే రకం కాదని పని చేస్తూ ప్రజల మనలను పొందుతూ ముందుకెళతామన్నారుగత రెండేళ్లుగా వనపర్తి నియోజకవర్గంలో సర్పంచుల బాధ్యతలు, ఎంపిటిసి బాధ్యతలు, కౌన్సిలర్ల బాధ్యతలు కూడా ఎమ్మెల్యేగా నేనే చూసుకున్నానని నేటి నుంచి ఎవరి బాధ్యతలు వారు బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని ఎక్కడ ఎలాంటి తప్పులకు తావు లేకుండా మున్సిపల్ అభివృద్ధి కోసం పెద్ద జీతగాళ్లలా పనిచేస్తామని ఎమ్మెల్యే చెప్పారు ప్రతి వార్డు అభివృద్ధి చెందాలని అభివృద్ధి పనులకు నిధులు లేవనే మాట రాకుండా అవసరమైతే తననిధుల నుంచి కూడా ఖర్చు చేసి అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తామన్నారునేటి నుంచి అందరిపై గురుదరమైన బాధ్యతలు ఉన్నాయని వాటిని విస్మరించకుండా నిర్లక్ష్యం చేయకుండా అవినీతి అక్రమాలకు తావు లేకుండా ఉపయోగించి పట్టణ ప్రజల మన్ననలు పొందుతామని ఎమ్మెల్యే చెప్పారుఈకార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు కల్వ సుజాత వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ వనపర్తి మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్దలు మహిళలు యువకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# మహిళా న్యాయవాదుల సదస్సును జయప్రదం చేయండి

వరంగల్, హనుమకొండ జిల్లాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలస సుధీర్, పులి సత్యనారాయణ....వెల్లడి




హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి20(లోకల్ గైడ్ న్యూస్):అవనిలో సగమైన మహిళలు సమాజంలో ఎన్నో సమస్యలు ఎదుర్కుంటున్న న్యాయ వ్యవస్థలో కూడా ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని అట్టి సమస్యలపై ఈ నెల 28న ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో జరుగు మహిళా న్యాయవాదుల తెలంగాణ రాష్ట్ర సదస్సుకు మహిళా న్యాయవాదులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని వరంగల్, హనుమకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలస సుధీర్, పులి సత్యనారాయణ లు పిలుపునిచ్చారు. హనుమకొండ జిల్లా కోర్టు ఆవరణలో మహిళా న్యాయవాదులతో కలసి శుక్రవారం సదస్సు గోడ పత్రికలను, కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. మహిళలు న్యాయ వ్యవస్థలో రాణిస్తునపటికీ వివక్షను ఎదుర్కొంటున్నారని, ఐక్యతతో ఆ వివక్షను ఎదుర్కొని సమాన అవకాశాలను పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐ ఎల్ పి ఎ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిని నరేందర్ మాట్లాడుతూ మహిళా న్యాయవాదుల సదస్సుకు ముఖ్య అతిథిగా పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క, విశిష్ట అతిథులుగా జస్టిస్ తిరుమలదేవి,ప్రత్యేక ఆహ్వానితులుగా ఐ ఎల్ పి ఎ జాతీయ అధ్యక్షురాలు సుజాత చౌదంటే హాజరవుతారని, భారతీయ న్యాయ వ్యవస్థ దాని పితృస్వామ్య స్వభావం మహిళా న్యాయమూర్తులు, న్యాయవాదులు, ప్రాసిక్యూటర్లు వారి వృత్తిపరమైన అభివృద్ధి పరిష్కారాలలో ఎదుర్కొంటున్న సమస్యలు అనే అంశంపై హై కోర్టు రిటైర్డ్ జడ్జి జి రాధారాణి సందేశం ఇస్తారని తెలిపారు. న్యాయ రక్షకులను రక్షించండి, మహిళా న్యాయవాదులపై ప్రత్యేక దృష్టి సారించి న్యాయవాదుల రక్షణ చట్టం యొక్క రాజ్యాంగ అవసరం అనే అంశంపై ఆంధ్రప్రదేశ్ న్యాయవాది ఆర్ గంగాభవాని, ఉన్నత న్యాయస్థానాలలో మహిళా న్యాయమూర్తులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు పదవీకాల స్థానాలతో సహా జనాభా దామాషా రిజర్వేషన్లను అమలు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ల నియామకం, బార్ కౌన్సిల్‌లు బార్ అసోసియేషన్ల ఎన్నికలలో మహిళా వాటాలో బహుజన కోటా తగిన ప్రాతినిధ్యం అనే అంశంపై ఇండియన్ డిఫెన్స్ అకౌంట్స్ సర్వీస్ రిటైర్డ్ అధికారి పి సత్యనారాయణ మూర్తి సందేశం ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ రేవూరి శశిరేఖ, ఐ ఎల్ పి ఎ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చిల్ల రాజేంద్రప్రసాద్, వరంగల్ జిల్లా కన్వీనర్ విలాసాగరం సురేందర్ గౌడ్, హనుమకొండ బార్ కన్వీనర్ పూసపల్లి శ్రీనివాస్, న్యాయవాదులు చింత సాంబశివరావు, సి మల్లేష్, సుందర్ రామ్, రమాదేవి, ఉమా గౌడ్, శ్రీలత, అన్నపూర్ణ, అనిత, రాధిక, సుప్రజ, సుల్తానా, పద్మ యాదవ్, సంధ్య, జయశ్రీ, రజిత, బిందు ప్రియ, మౌనిక, జలజ, జి ఆర్ శ్రీనివాస్, దండు మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# నాటి పోరాట వీరుల చరిత్ర నేటి యువతకు ఆదర్శం.

మిర్యాలగూడ ఫిబ్రవరి 20 (లోకల్ గైడ్,తెలంగాణ )భూమికోసం గుత్తి కోసం మానవాళి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ పోరాటం లో పాల్గొన్న నాయకుల జీవితం ఆదర్శనీయమని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దబికార మల్లేష్ తెలిపారు. శుక్రవారం నాడు స్థానిక సిపిఎం కార్యాలయంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు మాజీ శాసనసభ్యులు నంద్యాల శ్రీనివాస్ రెడ్డి ఏడవ వర్ధంతి జరిగింది .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు చరమగీతం పాడి గ్రామ రాజ్యాల ఏర్పాటుకు కారణమైన నా టీ పోరాటం చిరస్మరణీయమైందన్నారు ఆ పోరాట పటిమ నేటి యువతకు ఆదర్శం కావాలని వారు అనుసరించి మార్గం మరువలేనిదని వారన్నారు. నేడు పాలకుల అనుసరిస్తున్న దివాలా కోరు విధానాలపై పోరాటం కొనసాగించాలని అందుకు ప్రజలు సమాయత్తం కావాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మాయ మాటలు చెప్పి కాలం వెళుతుంది తప్ప ప్రజా ఉపయోగకరమైన పనులు ఏమీ చేయలేదని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు జిల్లా కమిటీ సభ్యులు మంగారెడ్డి రవి నాయక్, పాదురి శశిదర్ రెడ్డి,రెమడాల పరుశు రాం,అదేవిధంగా నంద్యాల కృపాకర్ రెడ్డి నంద్యాల వేణుధర్ రెడ్డి సిఐటియు నాయకులు తిరుపతి రామ్మూర్తి,రామకృష్ణ ,కోడిరెక్క మల్లయ్య, ఆశీర్వాదం, రామచంద్రు, కోటిరెడ్డి,రామారావు,కరీం, సైదులు,ఏఎస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రోక్తంగా అక్షరాభ్యాసాలు, అన్నప్రాస,లలితా సహస్ర పారాయణ పఠనం...



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా :నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం కొల్లాపూర్ చౌరస్తా సమీపంలోని శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో శుక్రవారం నాడు శాస్త్రోక్తంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన చిన్నారులకు అక్షరాభ్యాసాలు అన్నప్రాసకార్యక్రమాలు అమ్మవారి సన్నిధిలో ఆలయ ప్రధాన అర్చకులు పి.నవీన్ కుమార్ నిర్వహించారు.శ్రీజ్ఞాన సరస్వతి లలిత సహస్ర పారాయణ కమిటీ మహిళా సభ్యులచే లలితా సహస్ర పారాయణ పఠనం,మణిద్వీప వర్ణన,లింగాష్టకం భక్తి శ్రద్ధలతో పారాయణం,కుంకుమార్చన చేశారు.భక్తులకు వేదఆశీర్వచనం,తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.అనంతరం ఆలయంలోని నిత్య అన్నప్రసాద శాలలో సామూహిక అన్న ప్రసాద పంపిణీ చేశారు.భక్తులు అక్షరాభ్యాసాలు,అన్నప్రాస,వివిధ పూజాలకు వివరాలకు 9441303182 లో సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది అల్లంపల్లి శివకుమార్,జె.నవీన్ కుమార్,భూపాల్ రెడ్డి,భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షల నిర్వహణలో జాగ్రత్తలు తప్పనిసరి, డిఈఓ రమేష్ కుమార్



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా :నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి (డిఇఓ) ఏ రమేష్ కుమార్ పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణలో చీఫ్ సూపరింటెండెంట్లు మరియు డిపార్ట్మెంట్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని స్పష్టం చేశారు. మార్చి 14వ తేదీ నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి వార్షిక పరీక్షలను సజావుగా, పారదర్శకంగా మరియు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించేందుకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని డిఇఓ సూచించారు.శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ అధికారులతో పదో తరగతి పరీక్షల నిర్వహణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో పరీక్షల నిర్వహణకు సంబంధించి పలు ముఖ్య అంశాలపై సమగ్రంగా చర్చించారు. ముఖ్యంగా పరీక్షా కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, ప్రశ్నాపత్రాల రహస్యత మరియు భద్రత, సమయపాలన, సిబ్బంది బాధ్యతలు, పర్యవేక్షణ విధానాలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.డిఇఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ....., ప్రతి పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. తాగునీరు, విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, సరిపడా బెంచీలు, శుభ్రమైన మరుగుదొడ్లు వంటి ప్రాథమిక సదుపాయాలు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. అలాగే అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వైద్య సదుపాయాలు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు.ప్రశ్నాపత్రాల రవాణా మరియు భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోరాదని హెచ్చరించారు. పరీక్షల గోప్యతను కాపాడటంలో చీఫ్ సూపరింటెండెంట్లు పూర్తి బాధ్యత వహించాలని పేర్కొన్నారు. ప్రశ్నాపత్రాలు సమయానికి కేంద్రాలకు చేరేలా, సీల్స్ దెబ్బతినకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే పరీక్షల సమయంలో నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని, మాల్ ప్రాక్టీసులకు తావులేకుండా పర్యవేక్షణ బలపరచాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలు, అనుమానాస్పద వ్యక్తులపై నిఘా, మొబైల్ ఫోన్ల వినియోగంపై నియంత్రణ వంటి అంశాలపై కూడా స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు.అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి విద్యార్థుల భవిష్యత్తుకు కీలకమైన ఈ పరీక్షలను విజయవంతంగా నిర్వహించాలని డిఇఓ పిలుపునిచ్చారు. అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేసి, జిల్లా స్థాయిలో పదో తరగతి పరీక్షలు ఆదర్శవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు, నోడల్ అధికారి కురుమయ్య, నాగర్ కర్నూల్ ఎంఈఓ భాస్కర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిని కలిసిన మున్సిపల్ చైర్ పర్సన్



లోకల్ గైడ్ తెలంగాణా కామారెడ్డి ప్రతినిధి :జిల్లా కేంద్రానికి పర్యటన నిమిత్తం విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావ్ కి స్వాగతం పలికి సత్కారం చేసిన నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్.ఈ సందర్భంగా మంత్రి చైర్ పర్సన్ ని అభినందిస్తూ కామారెడ్డి నగరాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని చెప్పడం జరిగింది.ఇప్ప ఉమారాణి మాట్లాడుతూ నగర అభివృద్ధికి ప్రభుత్వం తరుపున తమ వంతుగా సహాయ సహకారాలు అందించాలని కోరుతూ షాలువాతో సత్కరించడం జరిగింది.అలాగే జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్ మరియు జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర,ఏఎస్పీ చైతన్య రెడ్డిలను మున్సిపల్ చైర్ పర్సన్ మర్యాద పూర్వకంగా షాలువా తో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, కామారెడ్డి మండల అధ్యక్షులు గూడెం శ్రీనివాస్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు, సీనియర్ నాయకులు ఇప్ప శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యాయులకు రాష్ట్ర స్థాయి పప్పెట్రీ బహుమతి



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా : రాజు=ు ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ప్రభుత్వ, లోకల్ బాడీ పాఠశాలల ఉపాధ్యాయుల కోసం నిర్వహించిన "జెండర్ ఈక్వాలిటీ అవేర్నెస్ అమెంగ్ ఆడోలిసెంట్స్" రాష్ట్ర స్థాయి పప్పెట్రీ షో కాంపిటీషన్‌లో నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యాయులు శ్రీశైలం (గ్రాఊ, రాజాపూర్) మరియు పద్మ (వీశాా, మర్లపాడు తాండ) ద్వితీయ బహుమతి సాధించారు.జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి కిరణ్ కుమార్ తెలిపారు. జిల్లా విద్యా శాఖాధికారి రమేష్ కుమార్ ఉపాధ్యాయులను అభినందించి, పప్పెట్రీ ద్వారా బోధన మరింత సరళమవుతుందని, విద్యార్థుల విద్యలో దోహదం చేస్తుందని చెప్పారు.బహుమతులు రాజు=ు డైరెక్టర్ రమేష్ చేతుల మీదుగా ప్రదానమైనాయి. ఙజూా కార్యాలయం సూపరింటెండెంట్ నాగేందర్, సుజాత,ూమీా కిరణ్ కుమార్, జమీా వెంకటయ్య,ూాజ మురళీధర్ రెడ్డి, +జుజూ శోభారాణి మరియు ఆఫీస్ సిబ్బంది ఉపాధ్యాయులను అభినందించారు

## ఎమ్మెల్యే తుడిమేగా రెడ్డిని కలిసిన జర్నలిస్టులు అక్రిడేషన్ మరియు పలు సమస్యల పట్ల వివరణ



వనపర్తి జిల్లా (లోకల్ గ్రేడ్) ఫిబ్రవరి ...20 వనపర్తి పట్టణంలోని మున్సిపాలిటీ నూతన పాలకవర్గ పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే తుడిమేగారెడ్డి మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ వార్డ్ కౌన్సిలర్లు లను శాలువాలతో సత్కరించి అభినందించారు పెబ్బేరు మున్సిపాలిటీ వనపర్తి మున్సిపాలిటీ ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డి ఆధ్వర్యంలో అధిక మొత్తంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ సీట్లు సాధించి మున్సిపాలిటీలను విజయవంతంగా కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తుడిమేగా రెడ్డిని కలిసి అభినందనలు తెలియజేసి అనంతరం అక్రిడేషన్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పట్ల ఎమ్మెల్యేకు వివరించగా సానుకూలంగా స్పందించి అర్హులైన ప్రతి ఒక్కరికి అక్రిడేషన్ కార్డులు అందుతాయని ప్రభుత్వం నుండి జర్నలిస్టులకు వచ్చే లబ్ధిలను అందరికీ అందించేలా కృషి చేస్తానని జర్నలిస్టులు ఎవరు కూడా అధైర్య పడొద్దని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ సురేష్ జర్నలిస్టు ఆంజనేయులు జర్నలిస్టు శేఖర్ స్వామి వెంకటేష్ తదితర జర్నలిస్టు మిత్రులు పాల్గొన్నారు

## దోమకొండ నుంచి జేబీఎస్ కు ఎక్స్ ప్రెస్ బస్సు ప్రారంభం




లోకల్ గైడ్ తెలంగాణా ప్రతినిధి షబ్బీర్ అలీ సూచన మేరకుదోమకొండ నుంచి జేబీఎస్ కి శుక్రవారం కామారెడ్డి ఆర్టీసీ డిపో వారు ఎక్స్ ప్రెస్ బస్సు సర్వీసును ప్రారంభించారు. ఈ బస్సు ప్రతిరోజు ఉదయం 5:40 నిమిషాలకు దోమకొండ నుంచి జెబీఎస్ కు బయలుదేరుతుందని ఆర్టీసీ అధికారులు తెలిపారు. పెద్ద మల్లారెడ్డి, రామాయంపేట మీదుగా జేబీఎస్ కు 8:30 గంటల వరకు చేరుకుంటుందని అన్నారు. ఎక్స్ ప్రెస్ బస్సు ప్రారంభించినందున మాజీ జెడ్పిటిసి సభ్యుడు తీగల తిర్మల్ గౌడ్ ఈ బస్సు కండక్టర్ సుభాష్ రెడ్డి, డ్రైవర్ పర్వయ్యలను శాలువతో సన్మానించారు. గతంలో హైదరాబాద్ కు బస్సు నడిపించాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ దృష్టికి తాను తీసుకెళ్లానని అయన అన్నారు. షబ్బీర్ అలీ సహకారంతో ఎక్స్ప్రెస్ సర్వీస్ ప్రారంభించినందున రవాణా శాఖ మంత్రి, ఆర్టీసీ ఆర్ఎం, డిపో మేనేజర్లకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు, ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు ఈ అవకాశం మును వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యుడు కటికే శ్రీనివాస్, స్థానికులు పాల్గొన్నారు. దోమకొండ నుంచి జెపిఎస్ బస్సు ప్రారంభమైనందున ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేశారు.

## దేవుళ్ళ గుడిలో దొంగల బీభత్సవం

## కడియాల కుంట తండా లోని రెండు గుళ్లో హుండీలు చోరీ

**కడియాల కుంట తండా సేవాలాల్ మహారాజ్ మరియు బూరుగడ్డ తండా ఆంజనేయ స్వామి హుండీలు చోరీ ఆగ్రహం వ్యక్తం చేస్తున్న తండా ప్రజలు**



( లోకల్ గైడ్ షాద్ నగర్)రంగారెడ్డి జిల్లా ఫరూక్నగర్ మండలం కడియాల కుంట తండా గ్రామపంచాయతీ పరిధిలోని సేవాలాల్ మహారాజ్ గుడిలో మరియు బూరుగడ్డ తండా ఆంజనేయ స్వామి గుడిలో గత రాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. బంజారాలారా ఆరాధ్య దైవమైన సేవాలాల్ మహారాజ్ గుడిలో గత కొన్ని రోజుల క్రితమే నూతనంగా హుండీ నీ ఏర్పాటు చేయడం జరిగింది. అంతలోనే దొంగలు దోచుకుపోవడంతో భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా బూరుగడ్డ తండాలోని ఆంజనేయస్వామి గుడిలోని హుండీ నీ సైతం దొంగలు ఎత్తుకెళ్లడం జరిగింది. ఆంజనేయ స్వామి గుడిలోని హుండిని ఎత్తుకెళ్లి సమీపంలోని వ్యవసాయ పొలంలో పగలగొట్టి కానుకలను ఎత్తుకుపోవడం జరిగింది.దీంతో తండా ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. తండ పరిధిలోని రెండు గుళ్లో ఒకేరోజు చోరీ జరగడంతో తాండ ప్రజలు మరియు భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## జుక్కల్‌లో ఇంద్రమ్మ ఇంటి గృహప్రవేశం ఘనంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు కృషికి ఫలితం, డిసిసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు



కామారెడ్డి జిల్లా ( లోకల్ గైడ్:జుక్కల్ నియోజకవర్గం నిజాంసాగర్ మండల కేంద్రంలో జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ తోట లక్ష్మీకాంతరావు గారి కృషితో ఇంద్రమ్మ ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్న కురుమ దస్తయ్య గారి గృహప్రవేశం కార్యక్రమానికి కామారెడ్డి జిల్లా డిసిసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ గారు ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ఇంటిని ప్రారంభించారు. అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొని, తీర్థప్రసాదాలు స్వీకరించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.పేదల సొంతింటి కల సాకారం చేయడంలో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు గారి కృషి అభినందనీయం

## ఐకేపీ పనుల పురోగతి పై ఐ బి డి. డి పి ఎం శ్రీనివాస్ సార్ బ్యాంక్ లింకేజి డి పి ఎం రాజయ్య సర్ మరియు స్త్రీనిధి ఆర్ ఎం కిరణ్ కుమార్ గార్లు సమీక్ష సమావేశం





లోకల్ గైడ్ తెలంగాణ కామారెడ్డి ప్రతినిధి :ఎల్లారెడ్డి మండల సమాఖ్య కార్యాలయం లో ఎల్లారెడ్డి ఏరియా లోని నాలుగు మండలాల ఏపీఎం లు, సీసీ లతో ఐకేపీ పనుల పురోగతి పై ఐ బి డి. డి పి ఎం శ్రీనివాస్ సార్ బ్యాంక్ లింకేజి డి పి ఎం రాజయ్య సర్ మరియు స్త్రీనిధి ఆర్ ఎం కిరణ్ కుమార్ గార్లు సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ రివ్యూ లో బ్యాంకు లోన్లు, స్త్రీనిధి లోన్లు, బకాయి వసూళ్ల పై సీసీ వారిగా మండలం వారీగా సమీక్ష చేయడం జరిగింది... ఈ సమీక్ష సమావేశం లో డీపీఎం శ్రీనివాస్ మరియు రాజయ్య సర్, స్త్రీనిధి ఆర్ ఎం కిరణ్ కుమార్, ఏపీఎం లు రామ్ నారాయణ్ గౌడ్, వినోద్, రాజు మరియు 4మండలాల సీసీ లు మరియు అకౌంట్ టెంట్ మరియు ఎస్ ఎన్ మేనేజర్ పాల్గొనడం జరిగింది...

# ఆయిల్ ఫాం ప్లాంటేషన్ పై రైతులకు అవగాహన కల్పించాలి

**ఆయిల్ ఫాం సాగుకు రైతులు ముందుకు రావాలి**

**రైతులు ఈ పంటల సాగు తో**

**లాభాలు పొంది ఆనందంగా జీవించాలి:**

**పచ్చని పొలాలతో కళకళలాడాలి లివ్యవసాయ శాఖ మంత్రి**

**తుమ్మల నాగేశ్వరరావు**

లోకల్ గైడ్ తెలంగాణ కామారెడ్డి ప్రతినిధి :పాల్వంచ మండల కేంద్రంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం పాల్వంచ శివారులో వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ ఫాం మాస్ ప్లాంటేషన్ మొక్కలను హార్టికల్చర్ డైరెక్టర్ యాస్మిన్ బాషా , శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ లతో కలసి మొక్కలు నాటారు. కామారెడ్డి జిల్లా పాల్వంచ మండల కేంద్రంలో నిర్వహించిన మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమంలో శుక్రవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన రైతు సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లాతో తనకు



ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. ఆయిల్ పామ్ సాగులో అంతర పంటలను కూడా సాగు చేసి అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జాతీయ మిషన్ వంటనూనెలు ఆయిల్ పామ్ పథకం కింద ప్రభుత్వం సబ్సిడీలు అందిస్తున్నదని, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఆదాయం పెంచుకోవాలని సూచించారు. జిల్లాలో ఏర్పాటు చేయనున్న పామాయిల్ మిల్ ద్వారా ప్రభుత్వం నిర్ణయించిన ధరకు గెలలను కొనుగోలు చేసి, 14 రోజుల్లోపే రైతుల ఖాతాల్లో నేరుగా నగదు జమ చేయనున్నట్లు తెలిపారుప్రపంచంలో అత్యధికంగా వంటనూనెల దిగుబడిని ఇచ్చే పంటలలో ఆయిల్ పామ్ ప్రధానమైనదని సంవత్సరానికి హెక్టారుకు 4 నుండి 6 మెట్రిక్ టన్నుల (మీ) నూనె దిగుబడిని ఇచ్చే ఈ పంట, ప్రపంచ వంటనూనెల ఉత్పత్తిలో ప్రముఖ పాత్ర పోషిస్తోంది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జాతీయ మిషన్ వంటనూనెలు ఆయిల్ పామ్ (చీవీజూా-ఞూ) పథకాన్ని పురస్కరించుకుని, కేంద్ర వ్యవసాయ శాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరస్పర



సమన్వయంతో ఉద్యానశాఖ ద్వారా కామారెడ్డి జిల్లాలో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తోందన్నారు. ఈ క్రమంలో బహుళజాతి సంస్థ హిందూస్తాన్ యూనిలీవర్ లిమిటెడ్ (హల్ ) కు జిల్లాలో ఆయిల్ పామ్ తోటల అభివృద్ధి బాధ్యతలు అప్పగించడం జరిగిందని, ఆయిల్ పామ్ చట్టం 1993 ద్వారా రైతుల ప్రయోజనాల పరిరక్షణకు చర్యలు తీసుకోబడినవి. జిల్లాకు కేటాయించిన కంపెనీ నర్సరీలను అభివృద్ధి చేసి రైతులకు నాణ్యమైన మొక్కలు సరఫరా చేయడంతో పాటు సాంకేతిక సలహాలు అందిస్తుంది. అదేవిధంగా జిల్లాలో పామాయిల్ మిల్‌ను ఏర్పాటు చేసి, ప్రభుత్వం నిర్ణయించిన ధరకు రైతుల వద్ద నుండి ఆయిల్ పామ్ గెలలను కొనుగోలు చేసి, 14 రోజులలోపే రైతుల ఖాతాల్లో నేరుగా నగదు జమ చేయబడుతుంది.వంటనూనెల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలనే లక్ష్యంతో ఎన్ ఎం ఈ ఓ. ఓపి పథకం క్రింద ప్రభుత్వం మొదటి నాలుగు సంవత్సరాల కాలానికి ఎకరాకు గరిష్టంగా రూ. 50,918 వరకు (పథకం నిబంధనల ప్రకారం) రాయితీ అందిస్తుంది. ఈ రాయితీ మొక్కలు, ఎరువులు, అంతరపంటసాగు , సాగు పరికరాల ఏర్పాటు కోసం అందించబడుతుంది.మొక్కల కోసం రైతు తన వాటాగా ఒక్క మొక్కకు రూ. 20 చెల్లించవలసి ఉంటుంది. బిందు సేద్యం (డ్రిప్ ఇరిగేషన్) పరికరాల ఏర్పాటు కోసం కూడా పథకం మార్గదర్శకాల ప్రకారం రైతు వాటా చెల్లించాలి. హెచ్ యు ఎల్ సంస్థ ప్రత్యేక పథకం కింద, ఎన్ ఎం ఈ ఓ. ఓ పి పథకానికి అదనంగా రైతులను ప్రోత్సహించేందుకు ఎకరాకు రూ. 5,000/- ఒకేసారి డ్రిప్ ఇరిగేషన్ మద్దతు అందించబడుతుంది. ఈ మొత్తం నేరుగా డ్రిప్ ఇరిగేషన్ సంస్థకు చెల్లించబడుతుందనీఆయిల్ పామ్ సాగుకు దాదాపు అన్ని రకాల నేలలు అనుకూలం. అయితే నీటి వసతి తప్పనిసరి. నీరు నిల్వ ఉండని, అధిక సేంద్రియ పదార్థం కలిగి నీరు సులభంగా జొరబడే నేలలు ఉత్తమం. ఉదజని సూచిక (జూం) 6.5 నుండి 7.5 మధ్య ఉండడం అనుకూలమని అన్నారు.ఈ సందర్భంగా మంత్రి రైతులకు ఆయిల్ పామ్ సాగు వల్ల కలిగే లాభాలను వివరించి, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను వినియోగించుకొని ఆదాయం పెంచుకోవాలని ఈ కార్యక్రమాన్ని హిందూస్తాన్ యూనిలీవర్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సందర్భంగా అత్యధిక లాభాలు అందించే ఆయిల్ పామ్ సాగుకు రైతులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా అనేక ఉత్పత్తులు తయారు చేసే ప్రముఖ సంస్థ హిందూస్తాన్ యూనిలీవర్ లిమిటెడ్‌కు కామారెడ్డి జిల్లాలో ఆయిల్ పామ్ సాగు బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. రైతులు ఆర్థికంగా బలపడేలా కంపెనీ పూర్తి సహకారం




అందించాలని సంస్థ ప్రతినిధులకు సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయిల్ పామ్ సాగు రైతులకు దీర్ఘకాలిక ఆదాయం అందించే పంటగా మారుతుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ మిషన్ వంటనూనెలు ఆయిల్ పామ్ ఎన్ ఎం ఈ ఓ. ఓ పి పథకం ద్వారా అందిస్తున్న సబ్సిడీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు అధికారులు పూర్తి స్థాయిలో సహకారం అందిస్తారని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, పాల్వంచ మండలంలో ఆయిల్ పామ్ సాగుకు అనుకూలమైన నేలలు, నీటి వనరులు ఉన్నాయని పేర్కొన్నారు. రైతులు సంప్రదాయ పంటలతో పాటు ఆయిల్ పామ్ సాగు చేయడం ద్వారా స్థిరమైన ఆదాయం పొందవచ్చని అన్నారు. జిల్లాలో బాధ్యతలు నిర్వహిస్తున్న హిందూస్తాన్ యూనిలీవర్ లిమిటెడ్ రైతులకు నాణ్యమైన మొక్కలు, సాంకేతిక సలహాలు అందించడంతో పాటు గెలల కొనుగోలులో పారదర్శకత పాటించాలని సూచించారు.ఆయిల్ ఫాం పై రైతులు మాట్లాడుతూ తమ ఆసక్తిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ మధుమోహన్, ఎం ఆర్ ఓ.వ్యవసాయ శాఖ, హార్టికల్చర్ , సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆకు రౌడీల వ్యవహరిస్తున్న ఎమ్మెల్యేవెంకటరమణారెడ్డి:

**కామారెడ్డి కీ పట్టిన శని**

**మండిపడ్డ కాంగ్రెస్ శ్రేణులు..**

**ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం!**

**లోకల్ గైడ్ తెలంగాణ కామారెడ్డి ప్రతినిధి:పాల్వంచ: కామారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి వైఖరిపై కాంగ్రెస్ పార్టీ నిప్పులు చెరిగింది. అభివృద్ధి చేతకాని ఎమ్మెల్యే, ఒక "ఆకు రౌడీ"లా వ్యవహరిస్తూ ప్రజల మధ్య కులమతాల చిచ్చు పెడుతున్నారని ధ్వజమెత్తింది.పాల్వంచ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పల్లె రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ**

**సొంత నిధులు ఏవి? కామారెడ్డి ప్రజలను నమ్మించి మోసం చేశావు!**

ఎన్నికల సమయంలో 150 కోట్ల సొంత నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని ప్రగల్భాలు పలికిన వెంకటరమణారెడ్డి, నేడు ప్రజలను నిలువునా మోసం చేశారని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. "నూతనంగా ఏర్పడిన పాల్వంచ మండలానికి 9 కోట్లు ఇస్తానన్న వాగ్దానం ఏమైంది? నీ సొంత అజెండా ఎక్కడ పోయింది?" అని నిలదీశారు. కనీసం మండల కేంద్రంలో అధికారులకు సొంత భవనాలు లేక ఇబ్బంది పడుతుంటే, ఆ సమస్యలను గాలికి వదిలేసి కేవలం ప్రోటోకాల్ రగడ చేస్తూ కాలక్షేపం చేస్తున్నారని విమర్శించారు.ఎషబ్బీర్ అలీపై విమర్శలు చేస్తే సహించేది లేదు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారు చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక, ఎమ్మెల్యే ఒక సైకోలా ప్రవర్తిస్తున్నారని కాంగ్రెస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి."మా నాయకుడికి వస్తున్న ప్రజాదరణను చూసి తట్టుకోలేక అవాకులు చెవాకులు పేలుతున్నావు. భాష మార్చుకో.. లేకపోతే ప్రజలే నీకు బుద్ధి చెప్తారు. నువ్వు మా నాయకుడికి గౌరవం ఇవ్వనప్పుడు, నిన్ను ఎమ్మెల్యేగా గుర్తించాల్సిన అవసరం మాకు లేదు."

**హెచ్చరిక: గ్రామాలలోకి వస్తే అడ్డుకుంటాం!**

ఎమ్మెల్యే తన తీరు మార్చుకోకపోతే నియోజకవర్గంలోని గ్రామాల్లో తిరగనివ్వకుండా ప్రత్యక్ష దాడికి దిగుతామని నాయకులు హెచ్చరించారు. "దమ్ముంటే అభివృద్ధిలో పోటీ పడు, అంతే కానీ కులమతాలను అడ్డుపెట్టుకొని యువతను పక్కదారి పట్టించకు. చేతకాకపోతే రాజీనామా చేసి ఇంట్లో పడుకో" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులుబాశెట్టి నాగరాజు,కొయ్యల జ్యోతి భూమయ్య జగడం లలిత నర్సింలు,ూా లత అంజయ్య ,ఉపసర్పంచ్ రాకేశ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గంగయ్య, నర్సింలు, రాజు,తిరుపతి, మజార్,నరేష్,కార్యకర్తలు నిఖిల్,శ్రీకాంత్, ప్రేమ్, నవీన్ ,సత్యం రాజు ,దేవరాజు, శ్రీకాంత్ , లక్ష్మణ్, నారాగౌడ్ ,చంద్రం ,సత్యం రెడ్డి ,వెంకటేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## మనసున్న మహారాజు మా కెపి అన్న గుడి అభివృద్ధికి 11,000 విరాళం



( లోకల్ గైడ్ షాద్ నగర్)లక్ష్మీదేవుని పల్లి గ్రామంలో జరుగుతున్న దేవాలయ అభివృద్ధి మరియు ప్రతిష్టాపన కార్యక్రమాలకు మద్దతుగా కేపీ గుడికి 11,000 (పదకొండు వేల రూపాయలు) విరాళంగా అందజేశారు.ముస్లిం సమాజానికి చెందిన ఆయన, మత భేదాలు లేకుండా గ్రామ అభివృద్ధి మరియు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సహకరించడం నిజమైన సామరస్యానికి నిదర్శనమని గ్రామ పెద్దలు పేర్కొన్నారు."మతాలు వేరు అయినా మనసు ఒకటే" అనే సందేశాన్ని కార్యరూపంలో చూపించిన కేపీ సేవాభావం ప్రశంసనీయం అని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.గ్రామ ప్రజలు ఆయనను "మనసున్న మహారాజు"గా అభివర్ణిస్తూ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామంలో సౌభ్రాతృత్వం, ఐక్యత మరింత బలపడాలని కోరుకున్నారు.

## మైనార్టీల సంక్షేమానికి రెండు ప్రత్యేక పథకాలు




నారాయణపేట ఫిబ్రవరి 20( లోకల్ గైడ్ : మైనార్టీల సంక్షేమ కోసం రాష్ట్ర ప్రభుత్వం రెండు ప్రత్యేక పథకాలు అమలులోకి తీసుకువచ్చినట్లు జిల్లా మైనారిటీ అధికారి ఎం. ఏ.రషీద్ తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల ఆర్థికాభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల కల్పన లక్ష్యంగా తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయ పథకం క్రింద రెండు ముఖ్యమైన పథకాల ను 202526 ఆర్థిక సంవత్సరానికి అమలులోకి తీసుకువచ్చినట్లు జిల్లా మైనారిటీస్ సంక్షేమ అధికారి, తెలిపేరు.లబ్ధిదారులుఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ అవ కాశాన్ని సిద్దిపేట జిల్లాలోని అర్హులైన తుర్కా కశా ముస్లిం ,మైనారిటీ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## పది పరీక్షల సన్నద్ధతపై జిల్లా కలెక్టర్ సమీక్ష



నారాయణపేట ఫిబ్రవరి 20:( లోకల్ గైడ్ :జిల్లాలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల, కేజీబీవీలు మోడల్ స్కూళ్ల ప్రధానోపాధ్యాయుల తో 10వ తరగతి పరీక్షల సన్నద్ధతపై శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఐఏఎస్, జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజు ఈ సమావే శానికి అధ్యక్షత వహించారు. సమావేశంలో వివిధ పాఠశా లల పనితీరును వివరంగా సమీక్షించారు.పదవ తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్న టాప్ 10 పాఠశాలల ప్రధానోపాధ్యాయులపై కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశా రు. ప్రతి ప్రధానోపాధ్యా యుడు తమ సబ్జెక్టు ఉపా ధ్యాయులతో కలిసి విద్యా ర్థుల పరీక్ష ఫలితాలు, ఉపా ధ్యాయుల పనితీరుపై నిరం తర సమీక్షలు నిర్వహించా లని ఆమె సూచించారు.విద్యార్థులు ఏ సబ్జెక్టులో తక్కువ మార్కులు సాధిస్తు న్నారో గుర్తించి, ఆ విషయా లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. పనితీరు బాగా లేని పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు, సబ్జెక్టు ఉపా ధ్యాయులతో వెంటనే సమా వేశాలు నిర్వహించాలని డీఈ ఓని ఆదేశించారు.కఠినమైన గణితం, భౌతిక శాస్త్రం వంటి సబ్జెక్టుల్లో విద్యార్థులకు మెరు గైన శిక్షణ ఇచ్చి, వారు మంచి మార్కులతో పాస్ అయ్యేలా వివరణాత్మక ప్రణాళికలు రూపొందించి అమలు చేయా లని సూచించారు.త్వరలోనే ఈ నెల 26 న నిర్వహించ నున్న ప్రీ-ఫైనల్ పరీక్షల ఫలి తాల సమావేశంలో మెరుగైన పనితీరు కనబరచాలని ప్రధా నోపాధ్యాయులను ఆదేశించా రు. ఉపాధ్యాయుల పనితీరు సరిగా లేని పక్షంలో వారిపై చర్యలు తీసుకోవాలని డీఈ ఓకి సూచించారు.అన్ని ప్రధా నోపాధ్యాయులు ప్రీమియర్ స్కాలర్‌షిప్‌లలో విద్యార్థుల రిజిస్ట్రేషన్‌ను సోమవారం సాయంత్రం లోపు పూర్తి చేయాలని ఆదేశించారు.అన్ని మండల కేంద్రాల్లో 10వ తరగతి విద్యార్థులకు మోటి వేషనల్ తరగతులు నిర్వహిం చాలని ఎంఈఓలకు సూచిం చారు.డీసీఈబీ సెక్రటరీ రాజేం ద్ర కుమార్ మాట్లాడుతూ పదవ తరగతి వార్షిక పరీక్షల మధ్యలో ఉన్న నాలుగు రోజుల వ్యవధిని విద్యార్థులు కీలకంగా వినియోగించుకో వాలని వివరించారు.ఈ సమీ క్ష సమావేశం ద్వారా జిల్లాలో 10వ తరగతి పరీక్షల్లో మెరుగై న ఫలితాలు సాధించేందుకు కీలక చర్యలు చేపట్టాలనే జిల్లా అధికారుల కు సూచిం చండం జరిగింది.ఈ సమావే శంలో విద్యాశాఖ సెక్టోరల్ అధికారులు విద్యాసాగర్, శ్రీనివాస్, జిల్లాలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యా యులు, మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# పపెట్రి పోటీల్లో పేట జిల్లా ఉపాధ్యాయులకు ప్రథమ స్థానం

నారాయణపేట ఫిబ్రవరి 20:( లోకల్ గైడ్ :రాష్ట్రంలో తొలిసారిగా నిర్వ హించిన పపెట్రీ పోటీలలో నారాయణపేట జిల్లా ఉపా ధ్యాయులు ప్రథమ స్థానం పొందారు.రాష్ట్ర విద్యా పరిశోధన,శిక్షణ మండలి ఆధ్వర్యంలో రాష్ట్రంలో తొలిసారిగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి పపెట్రీ షో పోటీలు యువతలో లింగ సమానత్వ అవగాహన కార్యక్రమంలో నారాయణ పేట జిల్లాకు చెందిన అంబిక ( ధన్వాడ), శ్వేత కంసాన పల్లి) ప్రథమ బహుమతి సాధించి జిల్లాకు గర్వకా రణంగా నిలిచారు.ఈ పోటీ లలో ప్రతి జిల్లాకు ఒక ఉపా ధ్యాయ బృందానికి మాత్రమే అవకాశం ఉండగా, బృందం లో గరిష్టంగా 23 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నా రు. ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలల ఎస్ జి టి,ఎస్ ఏ ఉపాధ్యాయులు అర్హులుగా ఎంపికయ్యారు. కార్యక్రమం ప్రధాన థీమ్ "యువతలో లింగ సమానత్వ అవగా హన" కాగా, బాలురు-బాలి కలు సమానమే, ఇద్దరికీ సమానహక్కులు-బాధ్యతలు ఉన్నాయనే సందేశాన్ని సృజనాత్మకంగా ప్రదర్శిం చడం ప్రధాన లక్ష్యంగా నిలి చింది.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి గోవింద రాజు మాట్లాడుతూ, "రాష్ట్రం లో తొలిసారిగా నిర్వహించిన ఈ పోటీలలో ప్రథమ బహు మతి సాధించడం జిల్లావిద్యా రంగానికి గర్వకారణమ న్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో సృజనాత్మకత, విలువలు, సామాజిక అవగాహన పెంపొందించడం లో చూపిన కృషి అభినంద నీయనన్నారు. ఇలాంటి విజ యాలు జిల్లా విద్యా ప్రమాణా లను మరింత ఉన్నత స్థాయి కి తీసుకెళ్తాయి" అని అభినందించారు.పపెట్రీ కళకు సంబంధించిన శిక్షణను సి సి ఆర్ టి ద్వారా నిర్వహిస్తూ ఉపాధ్యాయులను ప్రోత్సహి స్తున్నందుకు ప్రత్యేకంగా ప్రశంసించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం తోనే నిరుపేదల కల సహకారం అవుతుంది

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

నందిగామ,కొత్తూరు మండలం లో సుడిగాలి పర్యటన

కొత్తూరు మండలంలో 9.92 కోట్ల పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే



( లోకల్ గైడ్ షాద్ నగర్)కాంగ్రెస్ ప్రభుత్వం తోనే నిరుపేదల కల సాకారం అవుతుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.నందిగామ, కొత్తూరు మండలంలో శుక్రవారం పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ.. ఎన్నికలలో ఇచ్చిన హామీల ప్రకారం దశలవారీగా సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నామని అన్నారు. ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలనే సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా లక్షల ఇండ్లు మంజూరు చేస్తున్నామని చెప్పారు.కొత్తూరు మండల పర్యటనలో భాగంగా 9.00 లక్షల హెచ్ ఎం డిఏ నిధులతో పెద్దగుట్ట తాండ లో డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.అలాగే ౩ కోట్ల గిరిజన సంక్షేమ శాఖ నిధులతో గూడూరు నుండి పెద్దగుట్ట తాండ కు బీటి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. గూడూరు గ్రామంలో 10 లక్షలతో (హెచ్ఎండిఏ నిధులతో) సిసి రోడ్డు , 8 లక్షలతో డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.గూడూరు గ్రామంలో 10 లక్షల హెచ్ఎండిఏ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు.5.75 కోట్లతో తిమ్మాపూర్ రైల్వే స్టేషన్ నుండి గూడూరు వరకు బీటి రోడ్డు , 75.00 లక్షలతో రెడ్డిపాలెం గేట్ నుండి రాగ్య తాండ వరకు బిటి రోడ్డు, అలాగే రెడ్డిపాలెం గ్రామంలో 15 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ కొత్తూరు పట్టణ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, సర్పంచ్ ల సంఘం జిల్లా అధ్యక్షులు కొమ్ము కృష్ణ, నందిగామ పార్టీ మండల అధ్యక్షుడు జంగ నర్సింహులు యాదవ్, చేగూర్ సర్పంచి మంకాల శ్రీశైలం, నర్సప్పగూడ మాజీ సర్పంచ్ కావాలి కృష్ణ, మాజీ ఎంపీటీసీలు చంద్రపాల్ రెడ్డి,దేపల్లి కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


# నాగరంజిత్ కు అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే అభినందనలు



అశ్వారావుపేట, లోకల్ గైడ్ : రాష్ట్రస్థాయిలో హైదరాబాద్ లోని దోమల్ గూడ వ్యాయామ కళాశాలలో ప్రత్యేక అవసరాల విద్యార్థులకు జరిగిన ఆటల పోటీలలో 50 మీటర్ల రన్నింగ్ లో అశ్వారావుపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి నాగరంజిత్ రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతి సాధించిన విషయం పాఠకులకు విదితమే. ఈ సందర్భంగా అశ్వారావుపేట శాసన సభ్యులు జారే ఆదినారాయణ పాఠశాలలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి అభినందించి సత్కరించారు. విద్యార్థి శిక్షణ అవసరాల నిమిత్తం రెండువేల రూపాయలు బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి ప్రత్యేక అవసరాలు కలిగి ఉన్నప్పటికీ వైకల్యం దేనికీ అడ్డుకాదని నిరూపిస్తూ ప్రథమస్థానంలో నిలబడడం గర్వించదగిన విషయమని ఈ విషయంలో విద్యార్థులను తీర్చిదిద్దుతూ అన్ని రంగాల్లో పాఠశాలను అభివృద్ధి చేస్తూ ఉపాధ్యాయులను సమన్వయ పరుస్తూ విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ప్రధానోపాధ్యాయురాలు పరుచూరి హరిత అభినందనీయులని అన్నారు. అశ్వారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుటకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని పాఠశాలలో ఆడిటోరియం నిర్మిస్తామని విద్యార్థులు క్రీడల్లో రాణించే విధంగా అశ్వారావుపేటలో క్రీడామైదానం పనులు జరుగుతున్నాయని, దొంతికుంట పార్కును అందంగా తీర్చిదిద్దుతామని, ఎకోపార్క్ ఏర్పాట్లు కూడా జరుగుతున్నాయని పాఠశాల ఎదురుగా ఇబ్బంది లేకుండా సిసి రోడ్ ను నిర్మాణానికి శంకుస్థాపన చేశామని విద్యార్థులంతా చదువులో రాణించి ఉన్నత అవకాశాలను అందిపుచ్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలోద మండల విద్యాధికారి పి ప్రసాదరావు, పాఠశాల ప్రధానోపాధ్యయురాలు హరిత, పాఠశాల ఉపాధ్యాయులు, సి.ఆర్.పి ప్రభాకరాచార్యులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుడి మృతి బాధాకరం.

- మంచి కార్మికుడిని కోల్పోయాము.
- గ్రామ సర్పంచ్ డివై చిన్న నరసింహులు.
- మృతుడి కుటుంబానికి రూ.10 వేల నగదు అందజేత.



లోకల్ గైడ్/తాండూర్:పెద్దేముల్ గ్రామపంచాయతీలో వాటర్ మెన్ గా విధులు నిర్వహిస్తున్న కార్మికుడు చాకలి నరసింహులు మృతి బాధాకరమని గ్రామ సర్పంచ్ డివై చిన్న నరసింహులు, ఉపసర్పంచ్ డివై ప్రసాద్ సంతాపం తెలిపారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం ఆరోగ్య పరిస్థితి విషయమించడంతో, కుటుంబ సభ్యులు వైద్యం నిమిత్తం తాండూర్ జిల్లా ఆసుపత్రికి తరలించే క్రమంలో, మార్గమధ్యలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ డివై నర్సింలు, ఉప సర్పంచ్ డివై ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి లాలప్ప... మృతుడి కుటుంబానికి పంచాయతీ తరపున అంత్యక్రియల నిమిత్తం రూ.10 వేల నగదనం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, కార్యదర్శి మాట్లాడుతూ... గ్రామపంచాయతీ సిబ్బందిలో ఎవరికి ఆపద వచ్చినా ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. కాగా చాకలి నరసింహులు మృతి మా అందరి హృదయాలను కలిసి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. నర్సింలు మంచి వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి. ఎప్పుడు పలకరించిన ఆప్యాయత అనురాగాలతో పలకరించే వారిని స్మరించుకున్నారు. తప్పకుండా ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, అంబరయ్య,సీను, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బంజారాల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్.

- సాక్షాత్తు ఆయన పర బ్రహ్మస్వరూపం.
- భవాని మాత పరమ భక్తుడు.
- డీజే శబ్దాలతో ఊరేగిస్తే ఆయన ఆత్మ శాంతించదు.
- పౌర దేవి పీఠాధిపతి బాబుసింగ్ మహారాజు.




లోకల్ గైడ్/తాండూర్: బంజారాల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ మహారాజ్ అని పౌర దేవి పీఠాధిపతి బాబు సింగ్ మహారాజ్ కొనియాడారు. శుక్రవారం పెద్దేముల్ మండల పరిధిలోని కందనెల్ల తాండ సమీపంలో గల యాడి బాపుగాడ్ దేవస్థానం ఆధ్యాత్మిక కేంద్రంలో సేవాలాల్ 316వ అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో భోగ్ పూజ నైవేద్యం, ధర్మసభ కార్యక్రమం నిర్వహించి.. భక్తులందరికీ అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు సురేందర్ నాయక్ మహారాజ్ మాట్లాడుతూ... సంతు సేవాలాల్ మహారాజ్ పేరుతో బంజారా జాతిని భ్రష్టు పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు బంజారా సమాజం ఉనికిలో ఉందంటే అది సేవాలాల్ మహారాజుకే దక్కుతుందని అన్నారు. సేవాలాల్ బోధనల వల్ల బంజారా సమాజంలో అనేక మార్పులు వచ్చాయని గుర్తు చేశారు. సేవాలాల్ స్త్రీలను గౌరవించాలి, మద్యపానం నిషేధం, ఏక దైవం, నైతిక విలువలు, కులమత భేధాలు లేకుండా సమాజంలో మనుషులందరూ సమానమే అనే బోధనలతో బంజారా జాతిని మేల్కొల్పారని అన్నారు. సేవాలాల్ పేరు చెప్పి చాలామంది జాతిని అంధకారంలోకి నెట్టేస్తున్నారని దుయ్యబట్టారు. కేవలం ఆయన జయంతి రోజు డీజే పాటలతో ఊరేగించినంత మాత్రాన ఆయన ఆత్మ శాంతించదని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పకుండా అతి త్వరలో యాడి బాబుగాడ్ దేవస్థానం యావత్తు తెలంగాణ రాష్ట్రం గుర్తించే విధంగా ఆయన గుడి నిర్మిస్తామని తెలిపారు. ఎవరు ఎన్ని కుట్రలు పండిన సంతు సేవాలాల్ మహారాజ్ దేవాలయం తో పాటు ఎల్లమ్మ, శివాలయం వంటి దేవాలయాలు నా సొంత ఆస్తిలో నిర్మించబోతున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ భక్తులు, బంజారా ప్రజలు, రాజకీయ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుల పోషణ విస్మరిస్తే జైలు కే



జగిత్యాల జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 20 ( లోకల్ గైడ్ ) : వృద్ధ తల్లి దండ్రులను నిరా దరిస్తున్న కొడుకులకు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అస్సోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ శుక్రవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కౌన్సిలింగ్ కేంద్రానికి జిల్లా లోని జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి డివిజన్లలోని వివిధ మండలాలకు చెందిన వృద్ధులు చేసిన ఫిర్యాదులపై వారి కొడుకులను పిలిపించి వృద్ధ తల్లిదండ్రులను పోషించకుండా వేధింపులకు, నిరాధరణకు గురిచేస్తే సంబందించిన ఆర్డీవోలు 6మాసాల జైలు శిక్ష తో పాటు, తల్లి దండ్రుల నుంచి తీసుకున్న ఆస్తులను తిరిగి ఆ తల్లి దండ్రుల పేరిట పట్టా మార్పిడి చేయించడం జరుగుతుందని ఆ కొడుకులను హెచ్చరించారు. జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి డివిజన్ల లో కొందరికి పడ్డ శిక్ష లను వివరించారు. అనంతరం వారు స్టాంప్ పేపర్ పై ఒప్పంద పత్రాలు రాసిచ్చి తల్లి దండ్రులను వెంట తీసుకెళ్లారు. ఈ కౌన్సిలింగ్ లో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాతం, ఉపాధ్యక్షులు పి. సి. హన్మంత్ రెడ్డి, పి. అశోక్ రావు, వి. ప్రకాష్ రావు, ఎం. డి. యా కూబ్, కరుణ లు పాల్గొన్నారు.

# త్రివేణి 'ఫన్ ఫెస్ట్'లో విద్యార్థుల ప్రతిభా పాటవాల సందడి

ముఖ్య అతిథిగా మైండ్ మేనేజ్‌మెంట్ నిపుణులు శ్రీ వంగీపురపు రవికుమార్

32 ఏళ్లుగా విద్యార్థులను విజేతలుగాతీర్చిదిద్దుతున్నాం: సిఎస్ ఓ సుబ్బారావు



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 19( లోకల్ గైడ్ ప్రతినిధి)నగరంలోని పివిఆర్ గార్డెన్స్ వేదికగా త్రివేణి విద్యాసంస్థల నర్సరీ నుండి తొమ్మిదో తరగతి విద్యార్థుల వార్షికోత్సవం 'ఫన్ ఫెస్ట్' అత్యంత వైభవంగా జరిగింది. రంగురంగుల విద్యుత్ దీపాల కాంతులు, చిన్నారుల కేరింతల మధ్య ఈ కార్యక్రమం కన్నుల పండువగా సాగింది.మనస్సును గెలిస్తేనే విజయం మీ సొంతం: వంగీపురపు రవికుమార్ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ హెచ్ఆర్ & మైండ్ మేనేజ్‌మెంట్ నిపుణులు శ్రీ వంగీపురపు రవికుమార్ ప్రసంగిస్తూ.. విద్యార్థులు చిన్నతనం నుండే మానసిక దృఢత్వాన్ని, క్రమశిక్షణను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. త్రివేణి విద్యాసంస్థలు పిల్లల్లోని సృజనాత్మకతను వెలికితీస్తూ, వారిని భావి భారత విజేతలుగా తీర్చిదిద్దడం అభినందనీయమని ఆయన కొనియాడారు. తల్లిదండ్రులు పిల్లల మానసిక వికాసానికి తోడ్పడాలని సూచించారు.32 ఏళ్ల నమ్మకం.. వేలమంది విజేతలు: జూూ సుబ్బారావుసంస్థల సెంట్రల్ సైన్స్ ఆఫీసర్ ( సి ఎస్ ఓ) శ్రీ సుబ్బారావు మాట్లాడుతూ.. "త్రివేణి విద్యాసంస్థల్లో గత 32 సంవత్సరాలుగా కొనసాగుతున్న మా ప్రయాణం ఎంతో సంతృప్తిని ఇస్తోంది. నర్సరీలో అడుగుపెట్టిన చిన్నారి పదవ తరగతికి వచ్చేసరికి ఒక సంపూర్ణ వ్యక్తిగా, బాధ్యతాయుతమైన పౌరుడిగా ఎదిగేలా మేము అందిస్తున్న శిక్షణ ఈరోజు ఈ ఫన్ ఫెస్ట్ వేదికపై ప్రతిబింబిస్తోంది," అని పేర్కొన్నారు. మూడు దశాబ్దాల నమ్మకానికి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలుఈ ఫన్ ఫెస్ట్‌లో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను మంత్రముగ్ధులను చేశాయి. నర్సరీ చిన్నారుల ముద్దుముద్దు మాటలు, దేశభక్తిని చాటిచెప్పే నృత్య రూపకాలు ప్రేక్షకులను అబ్బురపరిచాయి.

**పాల్గొన్న ప్రముఖులు:**

ఈ వేడుకలో త్రివేణి సంస్థ సి.ఆర్.ఓ శ్రీ వెంకట్రావు, ప్రిన్సిపల్ శ్రీమతి శివకీర్తన, వైస్ ప్రిన్సిపల్ నళిని, ఉపాధ్యాయ బృందం మరియు పెద్ద ఎత్తున విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విధినిర్వాహణలో నిర్లక్ష్యం తగదు.

- గర్భిణీ, చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలి.
- సమస్య ఏదైనా తన దృష్టికి తీసుకురావాలి.
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.



లోకల్ గైడ్/ తాండూర్: విధి నిర్వహణలో నిర్లక్ష్యం తగలదని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వైద్యులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ రోడ్డు మార్గంలో గల మాతా శిశు హాస్పిటల్ ను జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ గారితో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. ఈ క్రమంలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అనంతరం వైద్యులతో మాట్లాడుతూ... ఆస్పత్రిలో సమస్యలను, ఎదురవుతున్న ఇబ్బందులను తక్షణమే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ముఖ్యంగా ఈ మధ్యకాలంలో శిశు మరణాలు, గర్భిణులు మరణించడం వంటి వార్తలు వినిపిస్తున్నాయి. గర్భిణులు, నవజాత శిశువు పట్ల అప్రమత్తత వాయించాలని, అలాంటివి పునరావృత్తం కావద్దని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్,మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ల నీరజ బాల్ రెడ్డి , వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, డిసిహెచ్ఎస్ ఆనంద్ ,హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ వినయ్ కుమార్ , కౌన్సిలర్లు మరియు ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు,వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుల పోషణ విస్మరిస్తే జైలు కే



జగిత్యాల జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 20 ( లోకల్ గైడ్ ) : వృద్ధ తల్లి దండ్రులను నిరా దరిస్తున్న కొడుకులకు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అస్సోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ శుక్రవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కౌన్సిలింగ్ కేంద్రానికి జిల్లా లోని జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి డివిజన్లలోని వివిధ మండలాలకు చెందిన వృద్ధులు చేసిన ఫిర్యాదులపై వారి కొడుకులను పిలిపించి వృద్ధ తల్లిదండ్రులను పోషించకుండా వేధింపులకు, నిరాధరణకు గురిచేస్తే సంబందించిన ఆర్డీవోలు 6మాసాల జైలు శిక్ష తో పాటు, తల్లి దండ్రుల నుంచి తీసుకున్న ఆస్తులను తిరిగి ఆ తల్లి దండ్రుల పేరిట పట్టా మార్పిడి చేయించడం జరుగుతుందని ఆ కొడుకులను హెచ్చరించారు. జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి డివిజన్ల లో కొందరికి పడ్డ శిక్ష లను వివరించారు. అనంతరం వారు స్టాంప్ పేపర్ పై ఒప్పంద పత్రాలు రాసిచ్చి తల్లి దండ్రులను వెంట తీసుకెళ్లారు. ఈ కౌన్సిలింగ్ లో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాతం, ఉపాధ్యక్షులు పి. సి. హన్మంత్ రెడ్డి, పి. అశోక్ రావు, వి. ప్రకాష్ రావు, ఎం. డి. యా కూబ్, కరుణ లు పాల్గొన్నారు.

# త్రివేణి 'ఫన్ ఫెస్ట్'లో విద్యార్థుల ప్రతిభా పాటవాల సందడి

ముఖ్య అతిథిగా మైండ్ మేనేజ్‌మెంట్ నిపుణులు శ్రీ వంగీపురపు రవికుమార్

32 ఏళ్లుగా విద్యార్థులను విజేతలుగాతీర్చిదిద్దుతున్నాం: సిఎస్ ఓ సుబ్బారావు

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 19( లోకల్ గైడ్ ప్రతినిధి)నగరంలోని పివిఆర్ గార్డెన్స్ వేదికగా త్రివేణి విద్యాసంస్థల నర్సరీ నుండి తొమ్మిదో తరగతి విద్యార్థుల వార్షికోత్సవం 'ఫన్ ఫెస్ట్' అత్యంత వైభవంగా జరిగింది. రంగురంగుల విద్యుత్ దీపాల కాంతులు, చిన్నారుల కేరింతల మధ్య ఈ కార్యక్రమం కన్నుల పండువగా సాగింది.మనస్సును గెలిస్తేనే విజయం మీ సొంతం: వంగీపురపు రవికుమార్ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ హెచ్ఆర్ & మైండ్ మేనేజ్‌మెంట్ నిపుణులు శ్రీ వంగీపురపు రవికుమార్ ప్రసంగిస్తూ.. విద్యార్థులు చిన్నతనం నుండే మానసిక దృఢత్వాన్ని, క్రమశిక్షణను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. త్రివేణి విద్యాసంస్థలు పిల్లల్లోని సృజనాత్మకతను వెలికితీస్తూ, వారిని భావి భారత విజేతలుగా తీర్చిదిద్దడం అభినందనీయమని ఆయన కొనియాడారు. తల్లిదండ్రులు పిల్లల మానసిక వికాసానికి తోడ్పడాలని సూచించారు.32 ఏళ్ల నమ్మకం.. వేలమంది విజేతలు: జూూ సుబ్బారావుసంస్థల సెంట్రల్ సైన్స్ ఆఫీసర్ ( సి ఎస్ ఓ) శ్రీ సుబ్బారావు మాట్లాడుతూ.. "త్రివేణి విద్యాసంస్థల్లో గత 32 సంవత్సరాలుగా కొనసాగుతున్న మా ప్రయాణం ఎంతో సంతృప్తిని ఇస్తోంది. నర్సరీలో అడుగుపెట్టిన చిన్నారి పదవ తరగతికి వచ్చేసరికి ఒక సంపూర్ణ వ్యక్తిగా, బాధ్యతాయుతమైన పౌరుడిగా ఎదిగేలా మేము అందిస్తున్న శిక్షణ ఈరోజు ఈ ఫన్ ఫెస్ట్ వేదికపై ప్రతిబింబిస్తోంది," అని పేర్కొన్నారు. మూడు దశాబ్దాల నమ్మకానికి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలుఈ ఫన్ ఫెస్ట్‌లో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను మంత్రముగ్ధులను చేశాయి. నర్సరీ చిన్నారుల ముద్దుముద్దు మాటలు, దేశభక్తిని చాటిచెప్పే నృత్య రూపకాలు ప్రేక్షకులను అబ్బురపరిచాయి.

**పాల్గొన్న ప్రముఖులు:**

ఈ వేడుకలో త్రివేణి సంస్థ సి.ఆర్.ఓ శ్రీ వెంకట్రావు, ప్రిన్సిపల్ శ్రీమతి శివకీర్తన, వైస్ ప్రిన్సిపల్ నళిని, ఉపాధ్యాయ బృందం మరియు పెద్ద ఎత్తున విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విధినిర్వాహణలో నిర్లక్ష్యం తగదు.

- గర్భిణీ, చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలి.
- సమస్య ఏదైనా తన దృష్టికి తీసుకురావాలి.
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.



లోకల్ గైడ్/ తాండూర్: విధి నిర్వహణలో నిర్లక్ష్యం తగలదని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వైద్యులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ రోడ్డు మార్గంలో గల మాతా శిశు హాస్పిటల్ ను జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ గారితో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. ఈ క్రమంలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అనంతరం వైద్యులతో మాట్లాడుతూ... ఆస్పత్రిలో సమస్యలను, ఎదురవుతున్న ఇబ్బందులను తక్షణమే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ముఖ్యంగా ఈ మధ్యకాలంలో శిశు మరణాలు, గర్భిణులు మరణించడం వంటి వార్తలు వినిపిస్తున్నాయి. గర్భిణులు, నవజాత శిశువు పట్ల అప్రమత్తత వాయించాలని, అలాంటివి పునరావృత్తం కావద్దని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్,మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ల నీరజ బాల్ రెడ్డి , వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, డిసిహెచ్ఎస్ ఆనంద్ ,హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ వినయ్ కుమార్ , కౌన్సిలర్లు మరియు ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు,వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# పేదోడి సొంతింటి కళ కాంగ్రెస్ తోనే సాధ్యం.

- అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇల్లందిస్తాం.
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.
- కలెక్టర్ తో కలిసి ఇందిరా మహిళ ఇళ్ల పరిశీలన.



లోకల్ గైడ్/ తాండూర్: పేదోడి సొంతింటి కల సహకారం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తాండూర్ పట్టణ శివారులో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్స్ ను ఇళ్లను జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికే నియోజకవర్గంకు 3500 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని,కొన్ని గ్రామాలలో గృహప్రవేశం కూడ చేయడం జరిగిందన్నారు. లబ్ధిదారులకు పూర్తిగా మౌళిక సదుపాయలు కల్పించిన వెంటనే ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో అర్హుల జాబితా సిద్ధం చేయడం జరుగుతుంది అని తెలిపారు.నిరుపేదలై ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి ఖాళీ స్థలం లేని అర్హులైన వారికీ నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్స్ ను కేటాయించడం జరుగుతుందనీ ఎవరు కూడా అధైర్యం, ఆందోళన చందోద్దని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్ ,మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ల నీరజ బాల్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్ , కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# టేబుల్ టెన్నిస్‌లో వరంగల్‌కు స్వర్ణం!

హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 20 (లోకల్ గైడ్ న్యూస్):రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడల్లో వరంగల్ కమిషనరేట్ పతకాల వేట కొనసాగింది అన్నారు. సైబరాబాద్‌లో నిర్వహిస్తున్న 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్‌లో భాగంగా శుక్రవారం జరిగిన టేబుల్ టెన్నిస్ ఓపెన్ కేటగిరీలో కానిస్టేబుల్ తులసీదాస్ అద్భుత ప్రదర్శన కనబరిచారు. ప్రత్యర్థులపై పైచేయి సాధించి స్వర్ణ పతకాన్ని సాధించారు. ఈ సందర్భంగా పతక విజేతను టీమ్ మేనేజర్‌తో పాటు సహచర క్రీడాకారులు అభినందించారు.

# బీసీ సబ్ ప్లాన్ అమలుకు గన్ పార్క్ వద్ద టీఆర్పి భారీ ధర్నా

**-55 వేల కోట్లు కేటాయించి హామీ నిలబెట్టాలని డిమాండ్**

**-ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, సుధాగాని హరిశంకర్**




హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హైదరాబాద్‌లోని గన్ పార్క్ వద్ద బీసీ సబ్ ప్లాన్ అమలు కోసం తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నేతృత్వంలో జరిగిన ఈ నిరసనలో రంగారెడ్డి జిల్లా టీఆర్పి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీ అధ్యక్షులు తీన్మార్ మల్లన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ సుధగాని హరిశంకర్ గౌడ్ సూచన మేరకు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బండారు రమేష్ యాదవ్, రాష్ట్ర నాయకులు పటేల్ కృష్ణ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. "కామారెడ్డి హామీ నిలబెట్టాలి. రూ.55 వేల కోట్లు కేటాయించి బీసీ సబ్ ప్లాన్‌ను వెంటనే అమలు చేయాలి" అనే ప్రధాన డిమాండ్‌తో ఈ నిరసన చేపట్టారు. బీసీల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రకటించిన హామీలను తక్షణమే అమలు చేసి, సబ్ ప్లాన్‌కు ప్రత్యేక నిధులు కేటాయించి చట్టబద్ధంగా అమలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. బీసీ హక్కుల పరిరక్షణ కోసం టీఆర్పి పోరాటం కొనసాగు తుందని, ప్రభుత్వం స్పందించక పోతే ఉద్యమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విస్తరిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్ నేత, విజయలక్ష్మి, వాసుకి, పద్మ, శ్రీకాంత్, జెట్టి శ్రీనివాస్, యాదమ్మ, సుధాకర్, మహిళా నాయకురాళ్లు, శేరిలింగంపల్లి టీఆర్పి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేశారు

# జే.ఎల్ సంఘం డైరీ ఆవిష్కరణ



నారాయణపేట ఫిబ్రవరి 20(లోకల్ గైడ్: ప్రభుత్వ జూనియర్ లెక్చరర్స్ సంఘం 2026 డైరీ ని, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి, నారాయణపేట సుదర్శన్ రావు గురువారం నారాయణపేట జిల్లా కేంద్రం లో ఆవిష్కరించారు, దానిని ఆయా కళాశాలల ప్రాచార్యు లకు,అధ్యాపకులకు లైబ్రేరి యన్స్ కు అందజేషారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూని యర్ కళాశాలల సంఘం రాష్ట్ర బాధ్యులు పి నరసిం హ రెడ్డి , జిల్లా ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం నారాయణపేట జిల్లా అధ్యక్షులు ఏ శ్రీనివాసులు, కార్యదర్శి పి విజయ లక్ష్మి ,ప్రిన్సిపాల్ ప్రతాప్ రెడ్డి శ్రీనివాసులు,అబ్దుల్ ముజీబ్, రవీందర్,వసుంధర, అంబాజీ,రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఏప్రిల్ 20 నుండి ఓపెన్ పరీక్షలు

లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా :నాగర్ కర్నూల్..... ఏప్రిల్ 20వ తేదీ నుండి పదవ మరియు ఇంటర్మీడియట్ ఓపెన్ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ కంచర్ల శివప్రసాద్ జిల్లా విద్యాశాఖాధికారి రమేష్ బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించే పరీక్షలకు విద్యార్థులు సకాలంలో హాజరుకావాలని వారు కోరారు 20న తెలుగు 21న ఆంగ్లం 22న మ్యాస్ మరియు పొలిటికల్ సైన్స్ 24న పదవ తరగతి సైన్స్ మరియు టెక్నాలజీకి ఇంటర్మీడియట్ కామర్స్ మరియు బిజినెస్ స్టడీస్ కు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని. 25న పదవ తరగతి సోషల్ ఇంటర్ విద్యార్థులకు చరిత్ర పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని 26న పదవ తరగతి విద్యార్థులకు ఎకనామిక్స్ ఇంటర్ విద్యార్థులకు ఎకనామిక్స్ మరియు మాస్ కమ్యూనికేషన్ బయాలజీ పరీక్షలు నిర్వహించడం 27న వృత్తి విద్యా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని వారు వివరించారు

# పబ్లిక్ గార్డెన్ లో "చిన్నారుల చిత్ర కళలు



హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి20(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండకు చెందిన ప్రముఖ చిత్రకారిణి డాక్టర్ సాగంటి మంజుల సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ స్థాపించి మూడు సంవత్సరాలుగా ప్రతి నెల చిత్ర కళా పోటీలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే...అదే క్రమంలో ఈ నెల 8-14 తేదీల మధ్య సాగంటీస్ వన్ వీక్ ఆర్ట్ ఛాలెంజ్ నిర్వహించి రోజుకో టాపిక్ తో పిల్లలకు ఛాలెంజ్ ఇస్తూ 7 చిత్రాలు గీయించి వారి లోని ప్రతిభను వెలికి తీసే ప్రయత్నం చేస్తున్నట్లు సాగంటి మంజుల తెలిపారు. ఈ చిత్రాలన్నిటిని కలిపి ఈ నెల 22 ఆదివారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్ లోని నేరెళ్ళ వేణుమాధవ్ కళా ప్రాంగణం లో చిత్ర కళా ప్రదర్శనను ఏర్పాటు చేస్తున్నట్టు ఇందులో రెండు తెలుగు రాష్ట్రాల నుండి 436 మంది చిన్నారులు పాల్గొనగా హనుమకొండ వారే 170 మంది ఉన్నారని పేర్కొన్నారు. వీరందరికీ కండువా, మెడల్, ట్రోఫీ, సర్టిఫికేట్ అందజేస్తున్నామని తెలిపారు. ఛాలెంజ్ లో పాల్గొన్న పిల్లలతో జరిగే ఈ ఎగ్జిబిషన్ ను పిల్లలు, పెద్దలు పెద్ద ఎత్తున సందర్శించి చిన్నారి ఆర్టిస్టులను దీవించాలని మంజుల కోరారు.

# ఘనంగా చకిలం జయంతి....



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20 ( లోకల్ గైడ్ ).మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ శాసనసభ్యులు,నల్లగొండ మాజీ డిసిసి అధ్యక్షులు సర్దార్ చకిలం శ్రీనివాసరావు జయంతి వేడుకలు తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమైక్య రాష్ట్ర అధ్యక్షులు పోచనపల్లి రమణారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.భువనగిరి ప్రిన్స్ చౌరస్తా లో మాజీ ఎమ్మెల్యే, ఎంపీ సుదీర్ఘకాలం నల్లగొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా పనిచేసిన సర్దార్ చకిలం శ్రీనివాసరావు జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు హాజరై మాట్లాడారు. ఒక ఎమ్మెల్యేగా ఒక ఎంపీగా గల్లీ నుండి ఢిల్లీ దాకా సర్దార్ చకిలం శ్రీనివాసరావు సేవలందించారు అని వారిని కొనియాడారు. త్వరలో సర్దార్ చ కీలం శ్రీనివాసరావు విగ్రహాన్ని భువనగిరిలో నెలకొల్పనున్నట్టు చెప్పారు. నల్లగొండలోని కాంగ్రెస్ కార్యాలయం పేరు సర్దార్ చ కిలంశ్రీనివాసరావు కార్యాలయముగా పెట్టాలని నల్గొండ స్థానిక ఎమ్మెల్యే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి , ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి విజ్ఞాపన పత్రాన్ని ఇస్తామని అన్నారు. ఇంకా ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులుపోతున్నక్ ప్రమోద్ కుమార్, బిరైజాంగిర్ గౌడ్, జ్ఞానేశ్వర్, ఈడేంనరసింహ, సాకేతశర్మ, చందుపాట్ల విశ్వేశ్వరరావు,ఆకవరపు రమేష్ ,దానం రామేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఆకస్మిక పాఠశాల తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



సిద్ధిపేట, ఫిబ్రవరి 20: సిద్దిపేట లోకల్ గైడ్ తెలంగాణ :సిద్దిపేట జిల్లాలోని కొండపాక మండలంలోని వెలికట్టే గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం ప్రక్రియను పరిశీలించారు.అన్నం, పప్పు, ఆలుగడ్డ టమాటా కూరను పరిశీలించిన కలెక్టర్, మెనూ ప్రకారం సాంబారు ఎందుకు చెయ్యలేదని ప్రశ్నించారు. రోజువారీ మెనూ పాటిస్తున్నారా అని అసహనం వ్యక్తం చేశారు. కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని, లేని యెడల కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.వచ్చే ఏడాదిలో గ్రామాల్లో తిరిగి ఎక్కువ మొత్తంలో అడ్మిషన్లు పెంచాలని ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ హైమావతి ఆదేశించారు.

# రంజాన్ నేపథ్యంలో బాలానగర్‌లో శాంతి కమిటీ సమావేశం

**-బాలానగర్ ఏసిపి..నరేష్ రెడ్డి**



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): రంజాన్ పండుగను పురస్కరించుకుని బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ముస్లిం మత పెద్దలు, మసీదు కమిటీ సభ్యులతో కలిసి పోలీసులు శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి బాలానగర్ ఏసీపీ నరేష్‌రెడ్డి హాజరై అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ నరేష్‌రెడ్డి మాట్లాడుతూ..భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ భారతదేశం ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు. అదే స్ఫూర్తితో రంజాన్ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. అన్ని కులాలు, మతాల ప్రజలు సోదరభావంతో మెలగడం మన సమాజానికి మంచి సంప్రదాయమని పేర్కొన్నారు.ముస్లింలకు రంజాన్ మాసం అత్యంత పవిత్రమైనదని పేర్కొంటూ, నమాజ్ సమయాలలో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీసు శాఖ తరఫున ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏవైనా సమస్యలు తలెత్తిన పక్షంలో వెంటనే పోలీసుల దృష్టికి తీసుకు రావాలని మత పెద్దలను కోరారు. అదేవిధంగా రంజాన్ మాసం మొత్తం ముస్లిం మత పెద్దలు, పోలీసుల సమన్వయం తో ప్రత్యేక పీస్ కమిటీ ఏర్పాటు చేసి పరస్పరం సమాచారాన్ని పంచుకోవాలని ఏసీపీ సూచించారు. ఈ సమావేశంలో బాలానగర్ ఇన్‌స్పెక్టర్, ఇతర పోలీసు అధికారులు, స్థానిక మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి కి హిందూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి 20. (లోకల్ గైడ్) నల్గొండ నగర మేయర్ గ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి లను వారి స్వగృహంలో హిందూ ఫౌండేషన్ తరపున శాలువా కప్పి పూలమొక్కను అందించి శుభాకాంక్షలు తెలుపారు. అనంతరం వారు గీతామాలిక ఆవిష్కరణ గావించారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ రమేష్ నేత, జిల్లా అధ్యక్షురాలు ఉమాభారతి, రాపోలు సంధ్య, అక్కెనపల్లి రేణుక, పున్న శ్రీలక్ష్మి, పగిళ్ల పద్మ తదితరులు పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా జరపాలి

**బీజేపీ హుస్నాబాద్ మండల అధ్యక్షుడు భూక్య సంపత్ నాయక్ డిమాండ్**



హుస్నాబాద్ ,ఫిబ్రవరి 20 లోకల్ గైడ్:సంత్‌సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా జరపాలని బీజేపీ హుస్నాబాద్ మండల అధ్యక్షులు భూక్య సంపత్ నాయక్ డిమాండ్ చేశారు.మంత్రి పొన్నం ప్రభాకర్ ని హుస్నాబాద్ బంజారాలు అక్కున చేర్చుకొని, బంజారాలు తమ ఓట్లతో గెలిపించారని, అయితే వారిని మరచి, ఫిబ్రవరి 20 వ తారీకు వరకు నియోజక వర్గంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా జరపలేదని విమర్శించారు.ఫిబ్రవరి 15వ తారీకు కాకుండా వేరే రోజున అధికారికంగా జయంతి జరిపితే ఊరుకునేది లేదని, మా(బంజారాల) ఓట్లతోనే గెలిచి మా ఆరాధ్యదైవాన్ని (సేవాలాల్ మహారాజ్)ను,మా ఆత్మబిమానం, మనోభావాల మీద దెబ్బ కొడితే ఖబర్దార్ మంత్రి పొన్నం ప్రభాకర్ అని హెచ్చరించారు.మంత్రి పొన్నం ప్రభాకర్ బంజారాల మనోభావాలతో చెలగాట మాడుతున్నారని విమర్శిం చారు. సంవత్సరం కిందటే బంజారా భవన్ పూర్తి చేసి, ఫిబ్రవరి 15, 2026 లో అన్ని హంగులతోబంజారా భవన్ పూర్తి చేస్తానని హామీ ఇచ్చి హామీ ఇప్పటివరకు నెరవేర్చలేక పోయారని విమర్శించారు. సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి అంటే కనీసం స్పందించని మంత్రి ప్రభాకర్,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 2023వ సంవత్సరంలో అధికారంలో రావడానికి దాదాపు 45 నియోజక వర్గాలలో మా బంజారాలను ఓటేస్తేనే గద్దె నెక్కి కూర్చు న్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుంచి బంజారాలను అనేక విధాలుగా ఇబ్బంది పెడుతూనే ఉందని, ఇప్పటివరకు బంజారా బిడ్డలకు కనీసం మంత్రి పదవి ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. క్యాబినెట్ హోదా కల్పించిన కూడా ఇప్పటివరకు ప్రమాణ స్వీకారం కూడా చేయించని ద్వంద వైఖరి అవలంభి స్తుందని ఆయన విమర్శించారు. మా ఆత్మ అభిమానం మీద దెబ్బ కొడితే పొన్నం ప్రభాకర్ కు కాంగ్రెస్ పార్టీకి రాబోయే రోజుల్లో బంజారా బిడ్డ లందరం తప్పకుండా తగిన రీతిలో బుద్ధి చెప్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా సిద్దిపేట మాజీ జిల్లా అధ్యక్షులు నునావత్ మోహన్ నాయక్, బీజేపీ నాయకులు, మాజీ సర్పంచ్ రాజు నాయక్, కెప్టెన్ చౌడు తండ ఉపసర్పంచ్ అర్జున్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబానికి అండగా కాంగ్రెస్ ఉండగా



ఖమ్మం జిల్లా,కారేపల్లి :లోకల్ గైడ్, ఫిబ్రవరి 20 : మానవత్వానికి నిలువుటద్దంగా, కష్టాల్లో ఉన్న ఒక పేద కుటుంబాన్ని ఆదుకోవడానికి స్థానిక నాయకులు ముందుకు వచ్చారు. సింగరేణి మండల కేంద్రంలోని విశ్వనాధపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల లింగం బంజరా గ్రామానికి చెందిన మెట్టల రవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ విషాద సమయంలో మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, వారికి ఆర్థిక భరోసానిచ్చే కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు తక్షణ సహాయంవైరా నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు, బాధిత కుటుంబానికి తక్షణ సహాయం అందించారు. బొక్కలతండా ఉమ్మడి విశ్వనాధపల్లి మాజీ ఎంపీటీసీ అజ్మీరా నారాయణ స్వయంగా తన చేతుల మీదుగా రూ. 5,000/- ఆర్థిక సహాయాన్ని అందజేశారు.అదేవిధంగా, విశ్వనాధపల్లి సర్పంచ్ ఇస్లావత్ రాజు నాయక్ కూడా మానవత్వంతో స్పందించి, మృతుడి కుటుంబానికి రూ. 4,000/- నగదును అందించారు. మొత్తం 9 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతుడి కుమారునికి అందజేసి, వారికి ధైర్యం చెప్పారు.ఈ సేవా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుసురవరపు విష్ణువర్ధన్ రెడ్డి,మాలోత్ బావుసింగ్, వాంకుడోత్ గన్య, బానోత్ హతిరంజర్నలిస్ట్ హాట్కార్ రాంబాబు నాయక్,కమర్ మల్లయ్య, ఎస్కే సొందు, కాంచన వెంకన్న, గోవర్ధన్‌తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని రవి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా ఆ కుటుంబానికి అండగా ఉంటామని ఈ సందర్భంగా నాయకులు హామీ ఇచ్చారు.

# ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చొరవతో సీ సీ రోడ్డు



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 20 : కారేపల్లి మండలం అప్పాయిగూడెం పంచాయతీ బిక్యతండా గ్రామం నందు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చొరవతో గుగులోత్ మనోజ్ ఇంటి వద్ద నుండి గుగులోత్ వినోద్ ఇంటీ వరకు అదేవిధంగా గుగులోత్ వినోద్ ఇంటినుండి వంకుడోత్ లకుపతి ఇంటీ వరకు రోడ్డు మరమ్మతు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ముఖ్య అనుచరులైన ఎస్ ఎన్ నాయక్, బిక్యతండా గ్రామ వాసులు. ఈ సందర్భంగా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ జై రాందాస్ నాయక్ కు కృతజ్ఞతలు తెలిపినారు.

# పగడాల నాగరాజు కు ఇరువురు పరామర్శ

**ఖమ్మం పట్నం బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు ను కలిసిన కారేపల్లి బి ఆర్ ఎస్ నాయకులు**



ఖమ్మం జిల్లా, కారేపల్లి :లోకల్ గైడ్, ఫిబ్రవరి 20 : బి ఆర్ ఎస్ పార్టీ వ్యవస్థాపకులు తెలంగాణ జాతిపిత తెలంగాణ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ను జనవరి లో సిట్ విచారణ పేరుతో అవమానించటానికి నోటీస్ జారీ చేయడం జరిగింది. కె సీ ఆర్ చట్టం మీద నమ్మకంతో చట్టాన్ని గౌరవిస్తూ సిట్ విచారణకు హాజరైనారు. ఆ సందర్భంలో బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఖమ్మం పట్టణంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమంలో భాగంగా దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా యాదవ్ ముద్దుబిడ్డ పగడాల నాగరాజు ను ఫిబ్రవరి 1వ తారీఖు నాడు అక్రమంగా అరెస్టు చేసి 20 రోజులు పాటు జైల్లో ఉంచ్చడం జరిగింది. శుక్రవారం ఉదయం 7 గంటలకు బెయిల్ పై విడుదలైన పగడాల నాగరాజన్నను కారేపల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కలిసి పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మారబోయిన రమేష్ యాదవ్, మారబోయిన ఉపేందర్ యాదవ్, సింగరేణి మండల యువజన నాయకులు తెలంగాణ ఉద్యమకారుడు సోమందుల నాగరాజు, జడల కళ్యాణ్ తన ఇంటి వద్ద కలవడం జరిగింది.

# టెన్త్ క్లాస్ ఇంటర్నల్ మర్క్స్ వెరిఫికేషన్ కు రెండు టిమ్స్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 20 : కారేపల్లి (సింగరేణి ) మండలం లో గల గవర్నమెంట్ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలల పదవ తరగతి ఇంటర్నల్ మార్క్స్ వెరిఫికేషన్ కొరకు రెండు



టీంలను విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు నియమించడం జరిగింది. 1వ తేజావత్ శారద జడ్పీహెచ్ఎస్ కోమట్ల గూడెం,2 వ ఎం. వేణుమాధవరావు జడ్పీ హెచ్ ఎస్ బాజు మల్లాయిగూడెం. ఈ రెండు టీములు సింగరేణి మండలంలో గల పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల యొక్క నోట్ పుస్తకాలను పరిశీలించి మార్కులను, ఇంటర్నల్ మార్కులు గా ధ్రువీకరిస్తారు. ఈ కార్యక్రమం లో భాగంగా మరుసటి రోజు కూడా కొన్ని పాఠశాలలో నిర్వహించడం జరుగుతుంది అనీ... మండల విద్యాశాఖ అధికారి తెలియజేసినాడు.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం ఘనంగా



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 20 : సింగరేణి మండలం భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీలో నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం ఘనంగా నిర్వహించడం జరిగింది. గ్రామపంచాయతీ పరిధిలో నీ వాంకుడోత్ అల్లు ప్రసాద్ అనూష దంపతుల నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గ్రామపంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్ , యువజన కాంగ్రెస్ సింగరేణి మండల అధ్యక్షుడు గుగులోత్ హచ్చు (హర్ష నాయక్) హాజరై దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపినారు.ఈ సందర్భంగా వాంకుడోత్ అల్లు ప్రసాద్ అనూష దంపతులు పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్నీ శాలువతో తో ఘనంగా సతక్కరించుకున్నారు.అనంతరం అతిథులు మాట్లాడుతూ , పేదలకు సొంతింటి కల నెరవేర్చేలా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్న తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అలాగే ఇంటి నిర్మాణానికి సహకరించిన వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు వాంకుడోత్ కౌలియా, యువజన నాయకులు గుగులోత్ సాయి, పంచాయతీ వర్కర్ గుగులోత్ రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ.శ్రీ.శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలు



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 20 : సింగరేణి మండలం మాణిక్యారాం పంచాయతీ గుడితండ లో శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి ఉత్సవాలు, బోగ్ బండారో కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది .గుడితండ ప్రజలు ఆయురారోగ్యాలతో పడి పంటలు బాగా ఉండాలని ఈ కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో తండా నాయకుడు కారుభారీ భూక్యా హుస్సేన్ నాయక్, ధారావత్ రాములు నాయక్, మాజీ సర్పంచ్లు ధారావత్ కిషన్, భూక్యా రంగారావు, ధారవత్ వికాస్, భూక్యా కిషన్, ధారావత్ వస్రం, భూక్యా సురేష్, ధారవత్ బాలు, శివ, లాలు, రవి, అజ్మీర్ నాగేష్, ధారవత్ మహేష్, రాజేష్, భూక్యా తరుణ్, భూక్యా రమేష్, ఈశ్వర్, నరేష్, హరి, సందీప్, సంజయ్, తండా మహిళ నాయకులు, తండా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం..




బెల్లంపల్లి (లోకల్ గైడ్)శాంభవి ఐ విజన్ సెంటర్ సహకారంతో బెల్లంపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత కంటి పరీక్షా శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో సుమారు 60మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించగా,11మంది శస్త్రచికిత్సకు అర్హులుగా గుర్తించబడ్డారని ప్రముఖ కంటి వైద్య నిపుణులు కొంకటి అంజయ్య తెలిపారు.అర్హులైన వారికి స్థానిక లయన్ ఐ ఆసుపత్రిలో ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేయిస్తామని నిర్వాహకులు తెలిపారు.అదేవిధంగా జనవరి నెలలో నిర్వహించిన శిబిరంలో గుర్తించిన రోగులకు సైతం ఈ నెలలో ఉచిత శస్త్రచికిత్సలు నిర్వహించినట్లు నిర్వాహకులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి కార్యదర్శి ఆదర్శ్ వర్ధన్ రాజు,మాజీ అధ్యక్షురాలు ఎర్ర సువర్ణ,జయచందర్ లు పాల్గొన్నారు.

# జెమిని 3.1 ప్రో.. రెట్టింపు మేధస్సు.. అద్భుత ఫలితాలు!




న్యూఢిల్లీ: ప్రముఖ టెక్ దిగ్గజం గూగుల్ తన కృత్రిమ మేధ (ఏఐ)విభాగంలో తాజాగా మరో భారీ అప్‌డేట్‌ను ప్రకటించింది. జెమిని శ్రేణిలో అత్యంత శక్తివంతమైన 'జెమిని 3.1 ప్రో' మోడల్‌ను కంపెనీ ఆవిష్కరించింది. ఇది గతంలో ఉన్న మోడల్ కంటే రెండు రెట్లు మెరుగైన సామర్థ్యాన్ని కలిగి ఉంటుందని సంస్థ తెలిపింది. 'జెమిని 3.1 ప్రో'ను కేవలం టెక్ట్స్ జనరేషన్ మాత్రమే కాకుండా, సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్, ఫైనాన్స్ వంటి రంగాల్లో సంక్లిష్టమైన సమస్యలను పరిష్కరించేలా తీర్చిదిద్దారు. గత నవంబర్‌లో విడుదలైన జెమిని 3 సిరీస్‌ను మెరుగుపరుస్తూ, రూపొందించిన జెమిని 3.1 ప్రో.. మేధస్సులో ఒక కొత్త మైలురాయిని దాటిందని గూగుల్ తెలిపింది. సంస్థ నిర్వహించిన అంతర్గత పరీక్షల ప్రకారం కఠినమైన తార్కిక సమస్యలను పరిష్కరించే 'ఏఆర్‌సీ- ఏజీఐ-2' బెంచ్‌మార్క్‌లో ఈ మోడల్ 77.1% స్కోరును సాధించింది. ఇది గతంలోని 3.0 ప్రో మోడల్ పనితీరు కంటే రెట్టింపు కంటే ఎక్కువే కావడం విశేషం. లాజిక్ నమూనాలను విశ్లేషించి, పరిష్కరించడంలో ఈ మోడల్ అసాధారణ ప్రతిభను కనబరుస్తుందని గూగుల్ వెల్లడించింది. డెవలపర్లు, డిజైనర్ల కోసం జెమిని 3.1 ప్రో అద్భుతమైన ఫీచర్లను తీసుకువచ్చింది. కేవలం టెక్ట్స్ ప్రాంప్ట్ ఇస్తే చాలు, వెబ్‌సైట్లలో నేరుగా ఉపయోగించుకోదగ్గ యానిమేటెడ్ ఎస్‌వీజీ (ఎస్‌వీజీ) ఫైళ్లను ఇది సృష్టించగలదు. ఇవి కోడింగ్ ఆధారంగా రూపొందుతాయి. అంతేకాకుండా, హ్యాండ్ ట్రాకింగ్ ద్వారా నియంత్రించే సంక్లిష్టమైన 3డీ సిమ్యులేషన్లను, వాటికి అనుగుణంగా రియల్ టైమ్ ఆడియోను కూడా ఇది రూపొందించగలదు. వేల పేజీల సాంకేతిక పత్రాలను, లేదా మొత్తం సాఫ్ట్‌వేర్ కోడ్ మొత్తాన్ని ఒకేసారి విశ్లేషించగలగడం 'జెమిని 3.1 ప్రో' ప్రత్యేకత. 2026, ఫిబ్రవరి 20 నుండి జెమిని 3.1 ప్రో మోడల్ అందుబాటులోకి రానున్నదని గూగుల్ తెలిపింది. గూగుల్ ఏఐ స్టూడియో, గూగుల్ యాంటీగ్రావిటీ వంటి ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా డెవలపర్లకు, గూగుల్ ఏఐ ప్రో అల్ట్రా సబ్‌స్క్రైబర్లకు జెమిని యాప్ ద్వారా ఇది అందుబాటులో ఉండనుంది.

# మాకు ఎక్కువ ఆప్షన్లు లేవు.. సూపర్-8లో కఠిన సవాలు: టీమిండియా కోచ్



టీమిండియా అజేయంగా టీ20 ప్రపంచకప్-2026 టోర్నమెంట్‌లో సూపర్-8 దశకు చేరుకుంది. గ్రూప్-ఎలో అమెరికా, నమీబియా, పాకిస్తాన్, నెదర్లాండ్స్‌లను ఓడించి టాపర్‌గా తదుపరి దశకు అర్హత సాధించింది. అయితే, నమీబియా, పాకిస్తాన్‌లపై అలవోకగా విజయం సాధించిన సూర్యకుమార్ సేనకు.. పసికూనలు అమెరికా, నెదర్లాండ్స్ మాత్రం గట్టి సవాలు విసిరాయి. కష్టమ్మీద అమెరికాను 29 పరుగుల తేడాతో ఓడించిన భారత్.. నెదర్లాండ్స్‌పై 17 పరుగుల తేడాతో గట్టెక్కింది. నిజానికి ఏకపక్ష విజయాలు సాధిస్తుందనుకున్న మ్యాచ్‌లలోనే టీమిండియా తడబడటం గమనార్హం.

### ముగ్గురూ లెఫ్టాండర్లే

ఇక ఓపెనర్ అభిషేక్ శర్మ ఆడిన మూడు మ్యాచ్‌లలో డకౌట్ అయ్యాడు. అతడికి తోడుగా ఉన్న మరో లెఫ్టాండర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ అదరగొడుతుండటం సానుకూలాంశం కాగా.. మరో ఎడమ చేతి వాటం బ్యాటర్, వన్‌డౌన్‌లో వచ్చే తిలక్ వర్మ మాత్రం క్రీజులో కుదురుకునేందుకు చాలా సమయం తీసుకుంటున్నాడు. ఈ నేపథ్యంలో సూపర్-8లో టీమిండియా కఠిన సవాళ్లు ఎదుర్కోవడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ విషయాన్ని అసిస్టెంట్ కోచ్ ర్యాన్ డస్కాటే సైతం అంగీకరించాడు. టీమిండియా ప్రధానంగా రెండు సమస్యలు ఎదుర్కొంటోందని తెలిపాడు.

### ప్రధానంగా రెండు సమస్యలు

టాపార్డర్‌లో ముగ్గురూ లెఫ్టాండర్ బ్యాటర్లే ఉండటం ఒక సమస్య అయితే.. ఫింగర్ స్పిన్నర్లను ఎదుర్కోవడంలో తడబాటు మరో సమస్య అని డస్కాటే పేర్కొన్నాడు. "టాప్-3లో మాకు ఎక్కువగా ఆప్షన్లు లేవు. సంజూ బెంచ్ మీద ఉన్నాడు. కాబట్టి ముగ్గురూ ఎడమచేతి వాటం బ్యాటర్లే కొనసాగుతున్నారు. అయితే, మా బ్యాటర్లలో చాలా మంది ఫింగర్ స్పిన్‌ను ఎదుర్కోవడంలో ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి సూపర్-8లో వెస్టిండీస్, సౌతాఫ్రికా మాపై ఇలాంటి బౌలర్లను ప్రయోగించడం ఖాయమే. అయితే, మాకు అత్యుత్తమ బ్యాటర్లు ఉండటం కలిసి వచ్చే అంశం.

### 14 ఓవర్ల పాటు ఫింగర్ స్పిన్

పాకిస్తాన్ కూడా గత మ్యాచ్‌లో 14 ఓవర్ల పాటు ఫింగర్ స్పిన్ వేయించింది. ఆఫ్ స్పిన్ కంటే ఫింగర్ స్పిన్‌నే ఎక్కువగా వాళ్లు నమ్ముకున్నారని నేను అంటాను. కొలంబో వంటి స్లో పిచ్‌లపై ఇలాంటివి వర్కౌట్ అవుతాయి. అయితే, మా వాళ్లు అలాంటి చోట సమస్యను అధిగమించారు. కాబట్టి మరీ అంతగా ఆందోళన చెందాల్సిన పనిలేదు" అని డస్కాటే చెప్పుకొచ్చాడు. కాగా ఆఫ్ స్పిన్నర్లు బంతిని టర్న్ చేసే క్రమంలో మణికట్టు కదలికల (కుడి నుంచి ఎడమకు)పై ఆధారపడితే.. ఫింగర్ స్పిన్నర్లు చూపుడు లేదంటే మధ్యవేలును ఉపయోగించి బంతి దిశను మార్చేందుకు ప్రయత్నిస్తారు. ఈ చిన్న తేడా తప్ప రెండు దాదాపుగా ఒకే విధమైన బౌలింగ్ శైలి అని చెప్పవచ్చు. కాగా సూపర్-8లో భారత్ వరుసగా సౌతాఫ్రికా, జింబాబ్వే, వెస్టిండీస్‌లతో తలపడుతుంది.

# నిజంగా భారత్ ఏఐని నిర్మిస్తుందా? అనుసరిస్తుందా?

న్యూఢిల్లీలో ఇటీవల జరిగిన ఏఐ సమ్మిట్ భారతీయ స్టార్టప్‌లైన సర్వం , జ్ఞాని, భారత్‌జెన్ స్వదేశీ ఏఐ మోడల్స్‌ను ప్రదర్శించి కొత్త ఆశలు రేకెత్తించాయి. ప్రపంచ టెక్ దిగ్గజాలు భారత్ పాత్రను కొనియాడుతూ భారీ పెట్టుబడుల ప్రకటనలు గుప్పించినప్పటికీ అసలు ప్రశ్న అలాగే ఉంది.. ప్రపంచ ఏఐ పరిణామ క్రమంలో భారత్ స్థానం ఎక్కడ? ఎన్విడియా సీఈఓ జెన్సన్ హువాంగ్ ప్రతిపాదించిన 'ఐదు అంచెల ఏఐ స్టాక్' ప్రాతిపదికన భారత్ స్థితిగతులను విశ్లేషిస్తే వాస్తవాలు కింది విధంగా ఉన్నాయి.


### ఏఐ ఐదు అంచెల్లో భారత్ స్థానం ఇదేనా?

ఇంధనం.. ఏఐ డేటా సెంటర్లకు నిరంతర నాణ్యమైన విద్యుత్ అవసరం. భారత్‌లో విద్యుత్ ధరలు తక్కువే అయినప్పటికీ గ్రిడ్ విశ్వసనీయత, పంపిణీ లోపాలు సవాలుగా మారాయి.

కంప్యూటింగ్ సదుపాయాలు.. ప్రస్తుతం భారత్ పూర్తిగా దిగుమతి చేసుకున్న చిప్స్, జీపీయూలపైనే ఆధారపడుతోంది.

ఫౌండేషన్ మోడల్స్.. అమెరికా (ఓపెన్‌ఏఐ, జెమిని, మైక్రోసాఫ్ట్ కోపైలట్..), చైనా (డీప్‌సీక్) ఈ రంగంలో దూసుకుపోతున్నాయి. భారత్ వద్ద మల్టీమోడల్ డేటా ఉన్నప్పటికీ ప్రపంచ స్థాయి మోడల్స్ ఇంకా రూపుదిద్దుకోవాల్సి ఉంది.

ప్లాట్‌ఫారమ్స్.. మన దగ్గర భారీ డెవలపర్ బేస్ ఉన్నప్పటికీ ప్రపంచాన్ని శాసించే ఏఐ ప్లాట్‌ఫారమ్స్ లేవు.




అప్లికేషన్ లేయర్.. ఇందులో భారత్‌కు మంచి పట్టు ఉంది. తక్కువ ఖర్చుతో ఏఐ పరిష్కారాలను అందించగల సామర్థ్యం మనకుంది. అయితే మేధో సంపత్తిని కాపాడుకోవడమే అసలు సవాలు.

### గ్లోబల్ టెక్ దిగ్గజాలకు భారత్ ఎందుకు అవసరం?

అమెరికా కంపెనీలు భారత్‌పై ఇంతలా దృష్టి సారించడానికి ప్రధాన కారణాలు ఉన్నాయి. చైనా తన డేటాను బయట ప్రపంచానికి ఇవ్వదు. కానీ భారత్ వద్ద చెల్లింపులు, ఈ-కామర్స్, వ్యవసాయం వంటి రంగాల నుంచి అపారమైన డేటా ఉంది. భారత్ ఒక ఉచిత డేటా పూల్‌గా మారింది. విదేశీ సంస్థలు ఇక్కడి డేటాతో తమ మోడల్స్‌ను తయారు చేసి తిరిగి మనకే అధిక ధరలకు అమ్ముతాయి. చాట్‌జీపీటీకి ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మార్కెట్ భారత్. రాబోయే రోజుల్లో 50 కోట్ల ఏఐ వినియోగదారులు భారత్ నుంచే వస్తారని అంచనా. అమెరికా వైట్ హౌస్ సలహాదారులు సైతం ప్రపంచం అమెరికన్ ఏఐ మోడల్స్‌నే వాడాలని కోరుకుంటున్నారు.

### భారత ఏఐ భవిష్యత్తు ఎలా ఉండాలంటే..

భారత్ కేవలం ఒక ఏఐ వినియోగదారు దేశంగా మిగిలిపోకుండా ఉండాలంటే తక్షణమే కొన్ని చర్యలు చేపట్టాలి.

### డేటాపై పూర్తి అధికారం

భారతీయ డేటా స్థానిక అవసరాలకే ప్రాధాన్యతనివ్వాలి. ఫిబ్రవరి 6 నాటి భారత్-అమెరికా సంయుక్త ప్రకటనలోని 'డిజిటల్ ట్రేడ్ రూల్స్' భారత్ తన డేటాను నియంత్రించే శక్తిని తగ్గించే ప్రమాదం ఉంది. గతంలో ఆటోమొబైల్ రంగాన్ని రక్షించుకున్నట్లే ఏఐ రంగంలోనూ డేటా ప్రవాహంపై స్పష్టమైన నిబంధనలు ఉండాలి.

### స్వదేశీ మౌలిక సదుపాయాల కల్పన

చైనా, ఫ్రాన్స్, దక్షిణ కొరియా వంటి దేశాలు సొంత జాతీయ ఏఐ వ్యవస్థలను నిర్మిస్తున్నాయి. భారత్ ఇండియా ఏఐ మిషన్ ద్వారా ఈ మేరకు చర్యలు చేపడుతున్నప్పటికీ మన స్టార్టప్‌లకు నిధుల కొరత ఉంది. ఐటీ దిగ్గజ కంపెనీలు అమెరికా క్లయింట్ల కోసం కాకుండా సొంతంగా ఏఐ మోడల్స్ నిర్మించే దిశగా అడుగులు వేయాలి.

### నైపుణ్యం కలిగిన మానవ వనరులు

ఏఐ వల్ల సంప్రదాయ కోడింగ్, టెస్టింగ్ ఉద్యోగాలు తగ్గే అవకాశం ఉంది. కానీ, క్లౌడ్ ఆధునీకీకరణ, ఏఐ గవర్నెన్స్, సైబర్ సెక్యూరిటీ వంటి విభాగాల్లో కొత్త అవకాశాలు వస్తాయి. మన ఇంజినీరింగ్ విద్యావ్యవస్థను ఏఐకి అనుగుణంగా మార్చడం అత్యవసరం.

# ఇంటర్నెట్ నుంచి ఇంటెలిజెన్స్ యుగానికి

- లక్షల కోట్లతో భారత్ బిగ్ ఎంట్రీ
- గ్లోబల్ గేమ్ ఛేంజర్‌గా అవతరణ
- జియో నుంచి ఇంటెలిజెన్స్ వైపు భారీ పెట్టుబడులతో సిద్ధమవుతున్న అంబానీ
- విద్యుత్, క్లౌడ్ కంప్యూట్ వ్యూహంతో ముందుకొస్తున్న అదానీ
- ఏఐ నైపుణ్యాలు అందరికీ అందేలా సరి?టఫికేషన్ కోర్సు రెడీ చేసిన గూగుల్




న్యూఢిల్లీ: భారత టెక్నాలజీ భవిష్యత్తును పూర్తిగా మార్చేలా కృత్రిమ మేధస్సు (ఏఐ) పై దేశీ కార్పొరేట్ దిగ్గజాలు భారీ దృష్టి సారించాయి. భారత్ 'ఇంటెలిజెన్స్ ఎరా'లోకి అడుగుపెట్టాల్సిందేనని స్పష్టం చేస్తూ, దేశీయ ఏఐ మౌలిక సదుపాయాల నిర్మాణం, డేటా సార్వభౌమత్వం, హైపర్ ప్రోగ్రెస్ దిశగా ముందుకెళ్లాలని ప్రముఖ పారిశ్రామిక వేత్తలు, గ్లోబల్ టెక్ నేతలు పిలుపునిచ్చారు. డేటా విప్లవం తర్వాత ఇప్పుడు ఏఐ విప్లవం దిశగా భారత్ దూసుకెళ్తోందని, స్వదేశీ మౌలిక వసతులు, చౌక డేటా వినియోగంతో 'ఇంటెలిజెన్స్ సెంచరీ'లో గ్లోబల్ లీడర్‌గా ఎదగాలనే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని రిలయన్స్ అధినేత అంబానీ, అదానీ గ్రూప్ ఈడీ జీత్ అదానీ, గర్నీగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ ఏఐ సదస్సులో తెలిపారు. మొబైల్, ఇంటర్నెట్ తరహాలోనే కృత్రిమ మేధను (ఏఐ) చౌకగా అందరికీ అందుబాటులోకి తెచ్చేందుకు వచ్చే ఏడేళ్లలో రూ. 10 లక్షల కోట్లు ఇన్వెస్ట్ చేయనున్నట్లు రిలయన్స్ ఇండస్ట్రీస్ సీఎండీ ముకేశ్ అంబానీ వెల్లడించారు. ప్రతి పౌరుడు, వ్యాపారం, ప్రభుత్వ సర?వసులను ఏఐతో అనుసంధానం చేస్తామని ఆయన చెప్పారు. జామ్‌నగర్‌లో గిగావాట్ స్థాయి ఏఐ--రెడీ డేటా సెంటర్ల ఏర్పాటు, 10 గిగావాట్ల వరకు హరిత విద్యుదుత్పత్తి, అతి తక్కువ లేటెన్సీతో దేశవ్యాప్తంగా ఏఐని అందించేలా ఎడ్జ్--కంప్యూట్ వ్యవస్థను నెలకొల్పేందుకు జియో ఇంటెలిజెన్స్ ఈ మొత్తాన్ని వెచి?ంచనున్నట్లు వివరించారు. డీప్‌టెక్, తయారీ, అసంఘటిత రంగం కోసం ఏఐని అందుబాటులోకి తేవడం, ప్రపంచ స్థాయి బహుభాషా ఏఐని రూపొందించడం, అత్యధిక నైపుణ్యాలు అవసరమయ్యే ఉద్యోగాలను కల్పించడంలాంటి అయిదు మార్గదర్శక సూత్రాల ఆధారంగా జియో ఇంటెలిజెన్స్ పని చేస్తుందని చెప్పారు. "భారత్‌ను జియో ఇంటర్నెట్ యుగానికి అనుసంధానం చేసింది. ఇప్పుడు ఇంటెలిజెన్స్ యుగానికి అనుసంధానం చేస్తుంది. జియో, రిలయన్స్ కలిసి వచ్చే ఏడేళ్లలో రూ. 10 లక్షల కోట్లు ఇన్వెస్ట్ చేస్తాయి. ఇవేవో స్పెక్యులేటివ్ లేదా వేల్యుయేషన్లపరమైన పెట్టుబడులు కావు. రాబోయే అనేక దశాబ్దాల పాటు ఆర్థికంగా ప్రయోజనం చేకూరుస్తాయి. దేశం ఎలాంటి పరిస్థితులనైనా తట్టుకుని నిలబడగలిగే సత్తాను సాధించేందుకు దోహదపడతాయి. డేటా తరహాలోనే ఏఐ ఖర్చుని కూడా మేము గణనీయంగా తగ్గిస్తాం. అద్దె మేధస్సుతో భారత్ ముందుకెళ్లలేదు" అని అంబానీ స్పష్టం చేశారు.

### ఏఐ వ్యూహానికి 3 కీలకాంశాలు: జీత్ అదానీ

భారతదేశపు సార్వభౌమత్వాన్ని ఏఐ సరికొత్త నిర్వచనం ఇస్తుందని అదానీ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జీత్ అదానీ చెప్పారు. దేశ కృత్రిమ మేధ వ్యూహానికి విద్యుత్, కంప్యూట్--క్లౌడ్, సర్వీసులనే మూడు అంశాలు ప్రదానంగా ఉంటాయన్నారు. "ఏఐని కోడింగ్ చేస్తారు. కానీ అది పని చేయాలంటే విద్యుత్ భద్రత సాధించడం అవసరం. ఈ విషయంలో పర్యావరణహితమైన విద్యుత్ కీలకంగా ఉంటుంది. క్రిటికల్ ఏఐ వర్క్‌లోడ్‌లను భారత్ స్వదేశంలోనే హోస్ట్ చేయాలి. స్టార్టప్‌లు, విద్యా, రక్షణ, ఆరోగ్య సంరక్షణ, తయారీ రంగాలకు అత్యుత్తమ కంప్యూట్ సామర్థ్యాలు అందుబాటులో ఉండాలి. ఏఐ అనేది ముందుగా దేశ ప్రజలకు సేవలందించేందుకు ఉపయోగపడాలి" అని ఆయన పేర్కొన్నారు. హరిత విద్యుత్ ఆధారిత ఏఐ ప్లాట్‌ఫాం ఏర్పాటునకు అదానీ గ్రూప్ 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టేందుకు కట్టుబడి ఉందన్నారు. "ప్రస్తుతం ఇంటెలిజెన్స్ శతాబ్దంలో భారత్ కూడా పాలు పంచుకుంటుందా లేదా అనేది ప్రశ్న కాదు. ఏఐ సెంచరీలో మౌలిక సదుపాయాలు, మేధస్సు, ప్రమాణాలు, విలు వలపై ఎంత వరకు తన ముద్ర వేస్తుందనేదే ప్రశ్న. కానీ నిస్సందేహంగా భారత్ దీన్ని సాధించగలదు" అని చెప్పారు.

### హైపర్ పురోగతి శకం: గూగుల్ సుందర్

హైపర్ పురోగతి శకానికి కృత్రిమ మేధ నాంది పలికిందని అమెరికన్ టెక్ దిగ్గజం గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ చెప్పారు. వర్ధమాన దేశాలు నిదానంగా ఉండే సంప్రదాయ వృద్ధి బాటలో కాకుండా ఎకాయెకిన వేగంగా పైకి ఎదిగేందుకు ఏఐ ఉపయోగపడుతుందని తెలిపారు. ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం మొదలైన విభాగాల్లో ఏఐ వినియోగం పెరుగుతోందన్నారు. "ఏఐ వల్ల ఉద్యోగ విధుల్లో నిస్సందేహంగా గణనీయ మార్పులు వస్తాయి. కొన్ని ఆటోమేట్ అవుతాయి. మరికొన్ని ఉద్యోగాల స్వరూపం మారుతుంది. పూర్తిగా సరికొత్త కెరియర్లు వస్తాయి. ఈ నేపథ్యంలోనే ఏఐ ఆధారిత మార్పులను అందిపుచ్చుకునేలా వర్కర్ల కోసం గూగుల్ ఏఐ ప్రొఫెషనల్ సరి?టఫికెట్‌ని ప్రవేశపెట్టాం. 10 కోట్ల మందికి డిజిటల్ నైపుణ్యాల్లో శిక్షణనిచ్చాం" అని సుందర్ చెప్పారు.

# అభిషేక్ ప్లేస్‌లో సంజూకు చాన్స్ ఇస్తారా




మొట్ట మొదటి టి20 ప్రపంచకప్ ఆడుతున్న టీమిండియా విధ్వంకర ఓపెనర్ అభిషేక్ శర్మ తర్వాతి మ్యాచ్‌ల్లో ఆడతాడా, లేదా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. లీగ్ మ్యాచ్‌ల్లో తీవ్రంగా నిరాశపరిచిన ఈ లెఫ్ట్ హ్యాండర్ బ్యాటర్‌కు సూపర్- 8 మ్యాచ్‌ల్లో ఆడే అవకాశం రాకపోవచ్చన్న వార్తలు వస్తున్నాయి. అతడి స్థానంలో సంజూ శామ్సన్‌ను తీసుకుంటారని క్రీడా విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. వరుసగా మూడుసార్లు డకౌట్ కావడంతో అభిషేక్‌పై వేటు తప్పదని భావిస్తున్నారు. లీగ్ దశలో నమీబియాతో జరిగిన మ్యాచ్‌కు అభిషేక్ దూరం కావడంతో సంజూకు అవకాశం దక్కింది. ఈ మ్యాచ్‌లో 8 బంతుల్లో 22 పరుగులు చేశాడు శామ్సన్. అయితే వరల్డ్‌కప్ టీమ్‌లో చోటు దక్కించుకున్న తర్వాత సంజూ ఇంపాక్ట్ చూపించలేకపోయాడు. వచ్చిన ఒక అవకాశాన్ని కూడా సద్వినియోగం చేసుకోలేకపోయాడు. గత కొన్నాళ్లుగా భారీ స్కోరు చేయడంలో విఫలమవుతున్నాడు. అయితే అభిషేక్ వైఫల్యం సంజూకు కలిసొచ్చే అవకాశం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు వరుస వైఫల్యాలతో సతమతవుతున్న అభిషేక్ కంటే సంజూయే కాస్త బెటరన్న వాదనలు విన్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 22న అహ్మదాబాద్‌లో దక్షిణాఫ్రికాతో జరిగే మ్యాచ్‌లో సంజూకు చాన్స్ రావొచ్చని ఆశిస్తున్నారు. కాగా, టాపార్డర్‌లో ముగ్గురు లెఫ్టాండర్ బ్యాలర్లే ఉండడం సమస్యేనని టీమిండియా అసిస్టెంట్ కోచ్ ర్యాన్ డస్కాటే అంగీకరించడం గమనార్హం. ఈ నేపథ్యంలో టీమ్ మేనేజ్‌మెంట్, హెడ్ కోచ్ గంభీర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచిచూడాలి. అటు బౌలింగ్‌లోనూ వరుణ్ చక్రవర్తి మినహా మిగతా స్పిన్నర్లు స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోయారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సూపర్-8 మ్యాచ్‌ల్లో బౌలర్లు సమిష్టిగా రాణిస్తేనే టీమిండియా ఆధిపత్యం కొనసాగుతుందని విశ్లేషకులు అంటున్నారు. తర్వాతి మ్యాచ్‌కు వాషింగ్టన్ సుందర్ స్థానంలో అక్షర్ పటేల్ (ూఇఖతీ్ాఫవశ్రీ) జట్టులోకి వచ్చే అవకాశముంది. రింకు సింగ్ స్థానంలో వాషింగ్టన్ సుందర్‌ను ఆడిస్తే ఎలా ఉంటుందన్న చర్చ కూడా క్రీడాభిమానుల్లో నడుస్తోంది. బౌలింగ్‌తో పాటు లోయర్ ఆర్డర్‌గా బ్యాటింగ్ చేయగల సత్తా వాషింగ్టన్ సుందర్‌కు ఉంది.

**భారత జట్టు అంచనా: అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్, రింకు సింగ్, జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి.**

## అమెరికా బెదిరింపులు ఆపకుంటే ప్రతీకార దాడులు తప్పవు




జెనీవా : అమెరికా బెదిరింపులు ఆపకుంటే ప్రతీకార దాడులు తప్పవని ఇరాన్ ఘాటుగా సమాధానమిచ్చింది. అమెరికా తన బెదరింపులను, దాడులను ఆపకుంటే, ఆ దేశ సైనిక స్థావరాలు, మౌలికసదుపాయాలు, ఆస్తులు 'చట్టబద్ధమైన లక్ష్యాలు' అవుతాయని ఇరాన్ హెచ్చరించింది. గురువారం ఐక్యరాజ్యసమితిలో ఇరాన్ రాయబారి అమీర్ సయీద్ ఇరావానీ, అధ్యక్షుడు ఆంటోనియో గుటెరస్, భద్రతామండలి (యుఎన్ఎస్‌సి) అధ్యక్షుడికి రాసిన లేఖలో ఈ వ్యాఖ్యలు చేసినట్లు స్థానిక మీడియా తెలిపింది. మధ్యప్రాచ్యంలో అమెరికా యుద్ధ విమానాలు, యుద్ధ నౌకలు మరియు సైనికులను మోహరించిన సంగతి తెలిసిందే. అయితే తాము ఈ చర్యలను అనుసరించబోమని స్పష్టం చేశారు. "ఇరాన్ ఒప్పందం చేసుకోకూడదని నిర్ణయించుకుంటే హిందూమహాసముద్ర ద్వీపంలోని ఒక ద్వీపంతో సహా బ్రిటన్ సైనిక స్థావరాలను అమెరికా వినియోగించాల్సి వుంటుంది" అని బుధవారం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సోషల్ మీడియా పోస్ట్‌ను ఉదహరించినట్లు లేఖ పేర్కొంది. "ఇటువంటి యుద్ధోన్మాద ప్రకటన, సైనిక దురాక్రమణ నిజమైన ప్రమాదాన్ని సూచిస్తుంది. ఈ పరిణామాలు ఈ ప్రాంతానికి విపత్కరం మరియు అంతర్జాతీయ శాంతి మరియు భద్రతకు తీవ్ర ముప్పుగా పరిణమిస్తాయి" అని ఆయన లేఖలో పేర్కొన్నారు. ఐక్యరాజ్యసమితి అత్యున్నత నిర్ణయాధికార సంస్థ అయిన భద్రతా మండలి అమెరికా తన చట్టవిరుద్ధమైన బెదిరింపులను వెంటనే నిలిపివేసేలా చూసుకోవాలని పిలుపునిచ్చారు. ఇరాన్ "దౌత్యపరమైన పరిష్కారాలకు" మరియు "పరస్పర ప్రాతిపదికన, తమ శాంతియుత అణుకార్యక్రమానికి సంబంధించిన అస్పష్టతలను పరిష్కరిస్తూ కట్టుబడి ఉందని లేఖలో పేర్కొన్నారు. ఇరాన్ సైనిక దురాక్రమణను ఎదుర్కొంటే, "ప్రతిస్పందనగా అమెరికాలోని అన్ని సైనిక స్థావరాలు, మౌలికసదుపాయాలు మరియు ఆస్తులు చట్టబద్ధమైన లక్ష్యాలుగా ఉంటాయి" అని హెచ్చరించారు. ఇరాన్ ఒప్పందం కుదుర్చుకోవడానికి గరిష్టంగా 15 రోజుల సమయం ఉందని ట్రంప్ గురువారం పేర్కొన్నారు. ఒప్పందంలో విఫలమైతే అమెరికా దాడి చేస్తుందని హెచ్చరించారు.

## కనీస వేతనంలో 23.7 శాతం పెంచిన పెట్రో

### ఈ శతాబ్దంలో ఇదే అత్యధిక పెంపు




బోగొటా : కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో గురువారం కనీస వేతనంలో 23.7 శాతం పెంచుతూ కొత్త డిక్రీపై సంతకం చేశారు. దేశంలోని అత్యున్నత న్యాయస్థానం జారీ చేసిన ఆదేశాన్ని పెట్రో అమలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'ఇది మేము డిసెంబర్ 2025లో డిక్రీ చేసినది అదే. మేము వెనక్కి తగ్గలేదు. దీనిపై మేము సంతకం చేశాము. అది కౌన్సిల్ ఆఫ్ స్టేట్‌కు అందజేశాము. ఈ కనీస వేతనం పెంపు వల్ల గౌరవప్రదమైన జీవితాన్ని పొందుతారు. స్త్రీ, పురుష కార్మికులు తమ ఇళ్లకు అవసరమైన కనీస అవసరాలను తీర్చుకోవడానికి ఉపయోగపడుతుంది అని ఆయన అన్నారు. ఈ పెంపుదలతో ఆ దేశ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కాగా, ప్రభుత్వ అధికారులు, వ్యాపార సంఘాలు, కార్మిక సంఘాలతో కూడిన త్రైపాక్షిక కమిషన్ వేతన సర్దుబాటుపై ఒక ఒప్పందానికి రాకపోవడంతో గతేడాది డిసెంబర్‌లో పెట్రో కనీస వేతన పెరుగుదల 23.7 శాతంగా విధించింది. అంటే నెలకు రెండు మిలియన్ పెసోలుగా (సుమారు 546 డాలర్లు) కనీస వేతనంగా నిర్ణయించింది. ఇందులో రవాణా సహాయం కూడా ఉంది. ఈ కనీస వేతన పెంపుపై పెట్రో ప్రభుత్వం పరిపాలనా కోర్టును ఆశ్రయించగా.. కోర్టు కూడా వేతన పెంపుకు ఆదేశాలిచ్చింది. తాజాగా పెట్రో పెంచిన కనీస వేతన పెంపుదల ఈ శతాబ్ది కాలంలో ఇదే అతిపెద్ద వేతన పెరుగుదలగా రికార్డు సృష్టించింది. అయితే ఇరవై శాతం పైగా కనీస వేతనాన్ని పెంచినందుకు వ్యాపార సంఘాలు, ఆర్థిక విశ్లేషకులు పెట్రో నిర్ణయాన్ని విమర్శించారు. ఉపాధిపై తీవ్ర ప్రభావం పడుతుందని వారు హెచ్చరించారు.

## విశ్వగురు మోడీ ప్రపంచ జ్ఞానాన్ని అందించడంలో బిజీగా ఉన్నారు : జై రామ్ రమేష్



న్యూఢిల్లీ : ఢిల్లీలో జరిగిన ఎఐ సదస్సు గురించి కాంగ్రెస్ నేత జైరాం రమేష్ మోడీపై పరోక్షంగా విమర్శలు చేశారు. స్వయం ప్రకటిత విశ్వగురు (మోడీ) ప్రపంచానికి సంక్షిప్తాల ద్వారా జ్ఞానాన్ని అందించడంలో బిజీగా ఉన్నారు అని జై రాం రమేష్ ఎక్స్ పోస్టులో తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అలాగే గురువారం వాషింగ్టన్ డీసిలో బోర్డ్ ఆఫ్ పీస్ కార్యక్రమంలో పాకిస్తాన్ ప్రధాని షెహబాస్ షరీఫ్, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పాల్గొన్నారు. దీనిపై రమేష్ స్పందించారు. 'అమెరికా, పాకిస్తాన్ మధ్య ప్రేమాయణం నిరంతరాయంగా కొనసాగుతోంది. నిన్న వాషింగ్టన్ డీసిలో ఇది మరోసారి ప్రదర్శితమైంది. 2025 ఏప్రిల్ 22న జరిగిన పెహల్గామ్ ఉగ్రవాద దాడికి పాల్పడినందుకు పాకిస్తాన్ ప్రపంచం వేదికపై ఎటువంటి మూల్యం చెల్లించలేదు. ఈ విషయం మోడీ ప్రభుత్వ స్పందన లేదు. మోడీ ప్రభుత్వ దౌత్యంపై నిరుత్సాహకరమైన వ్యాఖ్యానం తప్ప మరేమి చేయలేము. దీనిని ఎంతటి మోసపూరిత చర్యల ద్వారానైనా తుడిచిపెట్టలేము. ఇది చాలా స్పష్టంగా ఉంది. ఇంతలో స్వయం ప్రకటిత విశ్వగురు (మోడీ) తన సంక్షిప్త పదాల ద్వారా ప్రపంచానికి జ్ఞానాన్ని అందించడంలో, కార్పొరేట్ సిఇఓలను తనతో తమ సంఘీభావాన్ని ప్రదర్శించడానికి తన చేయి పట్టుకోవాలని బలవంతం చేయడంలో బిజీగా ఉన్నారు. ఇలాంటి చర్యలు విఫలమైన మోడీ ప్రభుత్వ నమూనా అని రమేష్ ఎక్స్‌పోస్టులో ఎత్తిచూపారు.

## 16.54లక్షలకు పైగా ఓట్ల తొలగింపు..!

తిరువనంతపురం : కేరళపై ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర పరిశీలన (ఎస్ఐఆర్) ప్రభావం భారీగా పడింది. ఎస్ఐఆర్ తర్వాత సుమారు 16.54 లక్షలకు పైగా ఓటర్లను తొలగించినట్లు సిపిఐ(ఎం) ప్రతినిధి ఎం.వి.జయరాజన్ తెలిపారు. ఓట్ల తొలగింపుపై అధికారికంగా సమాచారం రావాల్సి వుంది. కేరళలో ఎస్ఐఆర్ తుది జాబితా శనివారం అధికారికంగా ప్రచురించబడుతుందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి రథన్ యు. కేల్కర్ తెలిపారు. తుది జాబితా ప్రకారం రాష్ట్రంలో 2.69 కోట్లకు పైగా ఓటర్లు ఉన్నారు. మొత్తం 2,69,53,644 మంది ఓటర్లలో 1,38,27,319 మంది మహిళలు, 1,31,26,048 మంది పురుషులు మరియు 277మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు. 2,23,558 మంది విదేశీ ఓటర్లు, 54,110మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారు. కొత్త ఓటర్లు లేదా 18-19సంవత్సరాల వయస్సు గల ఓటర్ల సంఖ్య 4,24,518. 85ఏళ్ల వయస్సు పైబడిన ఓటర్లు 2,04,608మంది. విభిన్న ప్రతిభావంతులు కేటగిరీలోని ఓటర్ల సంఖ్య 2,43,698. అయితే శనివారం ప్రచురించే ఇసిఐ జాబితాలో, 2025 డిసెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికల కోసం కేరళ రూపొందించిన ఓటర్ల జాబితా కంటే 16.54 లక్షలకు పైగా ఓటర్లు తక్కువగా ఉన్నారు. కేరళ రూపొందించిన జాబితాలో 2,86,07,658 మంది ఓటర్లు ఉన్నారు. అక్టోబర్ 2025లో స్పెషల్ సమ్మరీ రివిజన్ (ఎస్ఎస్ఆర్)తో నవీకరించబడిన ఓటర్ల జాబితా కంటే ఇసిఐ తుది జాబితాలో 8.97 లక్షల మంది ఓటర్లు తక్కువగా ఉన్నారు. అక్టోబర్‌లో ఇసిఐ జాబితాలో 2,78,50,855మంది ఓటర్లు ఉన్నారు. ఈ గణాంకాలను అనుసరించి అర్హత కలిగిన ఓటర్లు ఇసిఐ జాబితా నుండి తొలగించబడ్డారని స్పష్టమైందని సిపిఐ(ఎం) ప్రతినిధి ఎం.వి.జయరాజన్ తెలిపారు. గతేడాది డిసెంబర్ 23న ఇసిఐ ప్రచురించిన ముసాయిదా ఎస్ఐఆర్ జాబితాలో మొత్తం 2,54,42,352మంది ఓటర్లు ఉన్నారు.

# బిల్ గేట్స్... మన నైతికత!



దాదాపు 48 గంటల ఊగిసలాట తర్వాత ఎట్టకేలకు ఢిల్లీలో భారీ యెత్తున జరుగుతున్న కృత్రిమ మేధ (ఎఐ) శిఖరాగ్ర సదస్సులో గురువారం కీలక ప్రసంగం చేయాల్సిన మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ వెనక్కి తగ్గారు. చిన్నారులపై లైంగిక నేరాలకు పాల్పడ్డాడని ఆరోపణలొచ్చి, ఒక కేసులో శిక్ష కూడా పడి జైల్లో ఆత్మహత్య చేసుకున్న జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో సాన్నిహిత్యం ఉందని వెల్లడైనప్పటి నుంచి గేట్స్‌పై నీలినీడలు కమ్ముకున్నాయి. అందుకే ఈ భంగపాటు. గురువారం నాటి ఏఐ సదస్సు కార్యక్రమం గురించి నిర్వాహకులు వెబ్‌సైట్‌లో మంగళవారం ఉంచిన జాబితాలో గేట్స్ పేరు లేదు. ఇక అక్కడినుంచి మొదలైంది ప్రహసనం! ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ప్రస్తావన ఉంది గనుక ఆయన హాజరు కాబోరని ప్రభుత్వ వర్గాలు చెప్పడం, అదేం కాదు... వస్తున్నారంటూ గేట్స్ ఫౌండేషన్ వివరణ, ఆ వెంటనే వెబ్‌సైట్‌లో మళ్లీ ఆయన పేరు దర్శనమీయటం, కేంద్ర సమాచార మంత్రి అశ్వినీ వైష్ణవ్ సైతం తప్పించుకునే ధోరణిలో జవాబీయటం పెద్ద చర్చకు దారితీసింది. తెరవెనుక ఏం జరిగిందోగానీ... గేట్స్ హాజరు కాబోరని చివరి నిమిషంలో నిర్ధారణ అయింది. చిత్రమేమంటే... ఈలోగా సోమవారం ఆయన విశిష్ట అతిథిగా అమరావతిలో ప్రత్యక్షం కావటం, చంద్రబాబు పాలనను చూసి పొంగిపోయి ఉదారంగా ప్రశంసలు కురిపించటం పూర్తయిపోయింది. ఆయన్ను 'తీసుకు రాగలినందుకు' కూటమి పక్షాలన్నీ చంద్రబాబును పొగడ్తలతో ముంచెత్తుతున్న తరుణంలోనే పిడుగుపాటులా ఏఐ సదస్సు ఎపిసోడ్ వెల్లడై పరువు పాతాళానికి పడిపోయింది. అలాంటి వ్యక్తిని ఆహ్వానించినందుకు సామాజిక మాధ్యమాల్లో చీవాట్లు మొదలయ్యాయి. ఆయన నేపథ్యాన్ని గమనించకుండా తీసుకొచ్చి పొగిడించుకున్నంత మాత్రాన భ్రమల్లో పడేదెవరు? 'అమ్మ పుట్టిల్లు మేనమామ కెరుక...' అన్న నానుడి బాబు మరిస్తే ఎలా? అయిదేళ్ల క్రితం ఆత్మహత్య చేసుకున్నా, ఇప్పటికీ ఎప్‌స్టీన్ ప్రేతాత్మ అనేకుల్ని వెన్నాడుతోంది. 30 లక్షల పేజీలున్న 'ఎప్‌స్టీన్ ఫైల్స్'ను అమెరికా న్యాయశాఖ గత నెలలో బట్టబయలు చేసినప్పటినుంచీ పీఠాలు కదులుతున్నాయి. శిఖరాలు కూలుతున్నాయి. ఇందులో ఆడ, మగ కూడా ఉన్నారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, మాజీ అధినేత క్లింటన్, ఇజ్రాయెల్ మాజీ ప్రధాని ఎహుద్ బరాక్ తదితరుల పేర్లున్నాయి. బ్రిటన్ రాజు చార్లెస్ సోదరుడు ప్రిన్స్ ఆండ్రూ గురువారం అరెస్టయ్యారు. బ్యాంకింగ్ దిగ్గజం గోల్డ్‌మాన్ శాక్స్ న్యాయ సలహాదారు క్యాథరిన్ రుమెల్లర్ పదవికి రాజీనామా చేశారు. ఎంతో అయిష్టంగా ఆమె రాజీనామాను ఆమోదిస్తున్నానన్నందుకు ఆ సంస్థ చీఫ్ డేవిడ్ సోలొమాన్‌కు చీవాట్లు పడుతున్నాయి. ప్రముఖ నౌకా రవాణా నిర్వహణ సంస్థ డీపీ వరల్డ్ చీఫ్ సుల్తాన్ అహ్మద్ బిన్ సులేయమ్ తప్పుకున్నారు. అమెరికా ప్రముఖ న్యాయ సహాయ సంస్థ పాల్‌వీస్ చీఫ్ బ్రాడ్ కార్ప్ రాజీనామా చేశారు. ఇంకా బ్రిటన్ మాజీ రాయబారి, ఎంపీ లార్డ్ పీటర్ మాండెల్సన్, శత కోటీశ్వరురాలైన బ్యాంకర్ అరియానే డి రోత్స్, ఆర్థికవేత్త లారీ సమ్మర్స్, గూగుల్ సహ వ్యవస్థాపకుడు సెర్గీ బ్రిన్ వగైరాల పేర్లున్నాయి. ఆఖరికి మన కేంద్ర మంత్రి హర్‌దీప్‌సింగ్ పురి అమెరికాలో రాయబారిగా ఉండగా ఆయనతో సంభాషించినందుకు ఈ ఫైల్స్‌లోకెక్కారు. వీరంతా ఎప్‌స్టీన్ నేరాల్లో భాగస్వాములని కాదు. ఈ మెయిళ్లలో అతన్ని 'విలాస పురుషుడి'గా ప్రశంసించినవారు మొదలుకొని, అతగాడు అడిగిన పనులు చేసిపెట్టినవారి వరకూ ఎందరో ఉన్నారు. ఎవరినుంచి అయినా సమాజం నైతిక విలువలు ఆశిస్తుంది. అవి లోపించాయని గ్రహిస్తే ఎంతటివారినైనా తృణీకరిస్తుంది. బిల్ గేట్స్‌కు ఏపీలో నీరాజనాలు పట్టడం చూసినా, ఏఐ సదస్సులో ఆయన పాల్గొనటంపై బాహాటంగా బయటపడిన ఊగిసలాట గమనించినా ఈ విషయంలో మనం పాశ్చాత్య దేశాలకన్నా వెనకబడి ఉన్నామా అన్న సంశయం ఏర్పడి విచారం కలిగిస్తుంది. మన పురాణాలు, ఇతిహాసాలు మాత్రమే కాదు... మన రాజ్యాంగం సైతం మహిళల పట్ల ఎంత బాధ్యతాయుతంగా మెలగాలో చెబుతుంది. కానీ బిల్ గేట్స్ ఎపిసోడ్ ఆ విషయంలో మనకంతగా పట్టింపులేదన్న అభిప్రాయం కలిగిస్తుంది.

# అప్పులే ఆధారం!



నగరాలు అంబరాన్నంటుతాయని ఊరించి, అప్పుల కుప్పలుగా మార్చేదే అర్బన్ ఛాలెంజ్ ఫండ్. నగరాలను ఆర్థిక వృద్ధి కేంద్రాలుగా తీర్చిదిద్ది, వాటిని వర్తమాన అవసరాలకు తగినట్టు పునర్నిర్మిస్తామంటూ కేంద్రం ప్రకటించిన ఈ పథకం ప్రజలపై భారాలు వేసే ప్రపంచబ్యాంకు ఆదేశిత కార్యక్రమమే. నగరాలను, పట్టణాలను మరింత బలహీనంగా, రుణగ్రస్థంగా పౌరసేవలన్నిటికీ యూజర్ ఛార్జీలు తప్పనిసరి చేసే కుట్ర ఇది. నగరాలను ఆర్థిక వృద్ధి కేంద్రాలుగా తీర్చిదిద్ది వాటిని వర్తమాన అవసరాలకు తగినట్టు పునర్నిర్మించడానికి లక్ష కోట్ల రూపాయల అర్బన్ ఛాలెంజ్ ఫండ్‌ను తీసుకొచ్చినట్టు కేంద్రం ఘనంగా ప్రకటించింది. ఈ కొత్త పథకం కాలపరిమితి 2030-31 వరకూ ఉంటుంది. దీనికింద ఎంపిక చేసిన ప్రాజెక్టులను పూర్తి చేయడానికి 2033-34 వరకూ గడువు ఇస్తారు. నాలుగు లక్షల కోట్ల ఈ ప్రాజెక్టులో రాష్ట్రాలు 25 శాతం వాటాగా లక్ష కోట్లు సర్దుబాటు చేయాలి. బాండ్లు, రుణాలు, ప్రభుత్వ -- ప్రైవేటు భాగస్వామ్యం (పిపిపి) ఆధారంగా మరో రెండు లక్షల కోట్లు నగరాలు సమకూర్చుకోవాల్సి ఉంది. గతంలో స్మార్ట్ సిటీల మాదిరిగానే మౌలిక వసతులు, తాగునీరు, పారిశుధ్య వ్యవస్థను తీర్చిదిద్దేందుకు రాష్ట్రాలు ఉపయోగించుకోవచ్చని, ఇప్పటివరకూ గ్రాంట్లపై ఆధారపడుతున్న పట్టణాభివృద్ధి... ఇక నుంచి మార్కెట్, సంస్కరణల ఆధారంగా మారుతుందని కేంద్రం చెబుతోంది. సంక్షేమ పథకాల అమలుకే అవస్థ పడుతున్న రాష్ట్రాలపై కొత్తగా తీసుకొచ్చిన విబి గ్రామ్ జి పథకం సహా అనేక భారాలు మోపి, నగరాల అభివృద్ధికి ఇవ్వాల్సిన గ్రాంట్లకు కోతపెట్టి, ఇప్పుడు 25 శాతం వాటా భరించమనడం అసమంజసం. నగరాలు, పట్టణాలు సమకూర్చుకున్న 50 శాతం నిధులు తిరిగి చెల్లించడానికి యూజర్ ఛార్జీలు, రోడ్ ట్యాక్సులు... తదితర రూపాల్లో ప్రజలపై భారాలు వేయడం అనివార్యం. గతంలో అమలైన జవహర్‌లాల్ నెహ్రూ నేషనల్ అర్బన్ రెన్యువల్ మిషన్ (జెఎన్ఎన్‌యుఆర్‌ఎం) 2015లో మోడీ ప్రభుత్వ హయాంలో స్మార్ట్ సిటీస్ మిషన్ (ఎస్‌సిఎం)గా రూపాంతరం చెందింది. విమానాశ్రయాలు, భారీ రహదారులు, ఇతర కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌తో సంబంధం కలిగిన కొత్త సిలికాన్ వ్యాలీలుగా ఐదేళ్లలో వంద నగరాలను తీర్చిదిద్దుతామన్న కేంద్రం ప్రకటనలను గోడీ మీడియా ఊదరగొట్టింది. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం (పిపిపి) ఆధారంగా ప్రవేశపెట్టిన ఈ మిషన్‌తో ప్రైవేటు సంస్థలకు ఈక్విటీ భాగస్వామ్యం కల్పించడంతోపాటు యూజర్ ఛార్జీలు విధించే హక్కు కూడా ఇచ్చారు. ఇంతచేసినా... పదేళ్లు దాటినా... 18 నగరాల్లోని ప్రాజెక్టులే పూర్తయ్యాయని లెక్కలు చెబుతున్నాయి. స్మార్ట్ సిటీల్లో ఒకటి, బిజెపి పాలిత మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో తాగునీటి కాలుష్యంతో పదుల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోయిన ఉదంతం వీటిలోని డొల్ల తనానికి నిదర్శనం. అమృత్, స్వచ్ఛ భారత్ మిషన్ అర్బన్ 2.0 వంటి మార్కెట్ ఆధారిత పథకాలు లక్ష్యాలు సాధించిన దాఖలాల్లేవు. కేంద్రం పబ్లిక్ సపోర్ట్ కోసం ఇవ్వాల్సిన వాటాను 2014 నుంచి గణనీయంగా తగ్గించి, ప్రైవేట్ ఫైనాన్స్‌పై ఆధారపడేలా ఒత్తిడి చేస్తోంది. ఇప్పటికే యూనివర్సిటీలు అప్పుల ఊబిలో కూరుకు పోయాయి. ఫీజుల పెంపు పేద విద్యార్థులకు ఉన్నతవిద్యను మరింత దూరం చేస్తోంది. నిధుల కొరతతో ప్రభుత్వ వైద్యరంగం క్షీణిస్తుండగా... ఆరోగ్యశ్రీ లాంటి పథకాలు కార్పొరేట్, ప్రైవేటు వైద్యరంగానికి భారీగా నిధులు సమకూరుస్తున్నాయి. విద్యుత్ రంగ ప్రైవేటీకరణను చూస్తున్నాం. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోణంలో కాకుండా... ప్రైవేటు, కార్పొరేట్లకు లబ్ధి చేకూర్చడమే లక్ష్యంగా కేంద్రం షరతులు పెట్టడం అత్యంత ప్రమాదకరం. నగరాలు, పట్టణాలు అప్పుల ఊబిలో కూరుకుపోయి, కార్పొరేట్ హస్తగతం కావడానికి మినహా ప్రజలకు ఉపయోగపడేలా అర్బన్ ఛాలెంజ్ ఫండ్ లేదు. పౌర సేవలన్నింటినీ కొనుక్కోవలసిన దుస్థితిని తెచ్చే ఈ పథకాన్ని ప్రజలు వ్యతిరేకించాలి. అందుకు విశాల ఐక్య ఉద్యమాలే మార్గం.

# పత్తి రైతులు, పరిశ్రమకు ముప్పు మోడీ-ట్రంప్ ఒప్పందం

అమెరికా మన దేశంతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం మన ఎగుమతులపై 18శాతం దిగుమతి పన్ను విధిస్తారు. అదే బంగ్లాదేశ్‌తో చేసుకున్న అవగాహన ప్రకారం దిగుమతి చేసుకొనే దుస్తులపై అమెరికా ఎలాంటి పన్ను విధించదు. ఈ అంశం మన దేశ వస్త్రపరిశ్రమ,వాణిజ్యవేత్తలలో ఆందోళనకు గురిచేసింది. దాంతో కేంద్ర మంత్రి రంగంలోకి దిగారు.మనకూ అలాంటి సౌకర్యం ఉందన్నారు. ఉంటే అమెరికా జారీ చేసిన ప్రకటనలో ఆ వివరం ఎందుకు లేదు! అదంతే, మనకా రాయితీ ఎలా వస్తుందంటే మనం కూడా అమెరికా పత్తి దిగుమతి చేసుకుంటే ఎలాంటి పన్నులూ ఉండవని, ఈ అంశాన్ని సంతకాల సమయానికి ఒప్పందంలో భాగంగా చేర్చుతామని చెప్పారు. ఖాళీ చెక్కు మీద సంతకం చేసినపుడు ఎంతమొత్తమైనా రాసుకోవచ్చు. అమెరికాతో అలాంటి అవగాహనకు వచ్చినందున ఇంకా ఇలాంటి వాటిని మరెన్నింటిని చేర్చుతారో! ఆ నిబంధన రైతాంగానికి నష్టం కదా అంటే కాదని సెలవిచ్చారు. ఎందుకటా, అమెరికాలో పత్తి పరిమితంగానే పండుతుంది గనుక అన్నారు. ఎప్పటికెయ్యది అప్పటికా మాటలాడి తప్పించుకు తిరిగేందుకు చూస్తున్నారు గనుకనే అడుగడుగునా అనుమానించాల్సిందే. ప్రపంచ పత్తి ఉత్పత్తి వివరాలను చూస్తే చైనాలో 7.5, భారత్‌లో 5.1, బ్రెజిల్ 4.1, అమెరికాలో 3, పాకిస్తాన్‌లో 1.1 మిలియన్ టన్నుల పత్తి పండిందని 2025 అంచనా. బ్రెజిల్‌లో ప్రతి మనిషికి 0.19మి.ట, అమెరికాలో 0.088, చైనాలో 0.052, మన దేశంలో 0.032 మి.టన్నులు ఉంది. ఈ వివరాలన్నీ తెలియకుండానే గోయల్ అమాత్యగిరీ వెలగబెడుతున్నారని అనుకోవాలా? 2024 వివరాల ప్రకారం ప్రపంచంలో 90 లక్షల టన్నుల ఎగుమతి జర్గ్గా బ్రెజిల్ 27.74, అమెరికా 24.91, మన దేశం 4.65 లక్షల టన్నులు ఎగుమతి చేసింది. రెండవ స్థానంలో ఉన్న మనం అంత తక్కువ, నాలుగవదిగా ఉన్న అమెరికా అంత ఎక్కువ ఎందుకు ఎగుమతి చేస్తున్నట్లు! మనకంటే ఎక్కువగా పండిస్తున్నప్పటికీ చైనా ఎందుకు దిగుమతి చేసుకొంటోందంటే అక్కడ వస్త్ర పరిశ్రమకు అవసరం, తద్వారా విదేశాలకు ఎగుమతి చేసి లబ్ధి పొందుతోంది. మన దేశంలో ఐదు కోట్లకు పైగా కదుళ్లు (స్పిండిళ్లు) ఉండగా చైనా పది కోట్లు కలిగి ఉంది, వాటితో అక్కడి జనాభాకు పని కల్పిస్తోంది. అమెరికాతో వాణిజ్య ఒప్పందంతో నిమిత్తం లేకుండానే పిలుపులు ఇచ్చిన మన మేకిన్, మేడిన్ ఇండియా, ఆత్మనిర్భర భారత్ సంగతేమిటి? ఒక మౌలిక ప్రశ్న ఏమంటే వస్త్ర ఎగుమతులకు నిజంగా అంత అవకాశం



ఉంటే మోడీ సర్కార్ 12 సంవత్సరాలపాటు అలాంటి ఒప్పందాలను ఎందుకు చేసుకోలేదు? లక్షలాది మందికి ఉపాధి ఎందుకు కల్పించలేదు ? మన రైతాంగం, పరిశ్రమ బంగ్లాదేశ్ గురించి ఎందుకు భయపడాలి? బంగ్లాదేశ్ ప్రధాన ఉత్పత్తి వస్త్రాలు, రెడీమేడ్ దుస్తులు. అక్కడ పత్తి పెద్దగా పండదు, దిగుమతి చేసుకోవాల్సిందే. ప్రస్తుతం ప్రపంచంలో అదే ఎక్కువగా ఇతర దేశాల నుంచి తెచ్చుకుంటున్నది. వస్త్ర ఉత్పత్తులతో చైనా, భారత్, వియత్నాం వంటి దేశాలను సవాలు చేస్తున్నది. తాజా ఒప్పందం ప్రకారం అమెరికా నుంచి నూలు, పత్తి దిగుమతి చేసుకొని దుస్తులను తమకు ఎగుమతి చేస్తే ఎలాంటి పన్నులు ఉండవు అన్న వెసులుబాటు అమెరికా కల్పించింది. నిజానికి అది తమ పత్తి కొనుగోలు చేయాలనే షరతును రుద్దింది. ఒక దశలో షేక్ హసీనా పదవీచ్యుతురాలు గాకముందు మన పత్తి, నూలు ఎగుమతుల్లో 70 శాతం బంగ్లాదేశ్‌కే జరిగాయి. పైకి ఎన్ని చెప్పినప్పటికీ ఇప్పుడు అక్కడ మనకు వ్యతిరేకమైన బిఎన్‌పి అధికారానికి వచ్చింది. అక్కడి నుంచి అమెరికాకు ఎగుమతి చేసే రెడీమేడ్ దుస్తులలో 70 శాతం అమెరికా ముడి సరకుల్ల ఉంటే ఎలాంటి దిగుమతి పన్ను ఉండదు. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం పత్తి సంవత్సరం 2025-26 (అక్టోబరు నుంచి సెప్టెంబరు వరకు) బంగ్లాదేశ్ 84 లక్షల బేళ్ల పత్తి దిగుమతి చేసుకోవాలని నిర్ణయించింది. బ్రెజిల్ నుంచి 19 (22 శాతం) భారత్ 14 (15 శాతం) బెనిన్ 10.6, కామెరూన్ 6.2, అమెరికా, ఆస్ట్రేలియాల నుంచి 5.95 లక్షల బేళ్ల వంతున దిగుమతి చేసుకోవాలని తలపెట్టింది. ఇప్పుడు తాజా ఒప్పందంతో అమెరికా నుంచి దిగుమతులు భారీగా పెరుగుతాయని భావిస్తున్నారు. మన పత్తి కంటే అమెరికా సరకు రేట్లు తక్కువ, ఎందుకని? 2026లో ఒక పౌను (453 గ్రాములు) దూదికి ప్రభుత్వ సాయంగా 55 సెంట్లు, మన నగదులో రూ.50 ఇస్తుంది. అంత మొత్తం సబ్సిడీ పొందుతున్న తరువాత ప్రపంచానికి చౌకధరలకు పత్తి ఎగుమతులు చేయకుండా ఎలా ఉంటుంది. పైసా పైసా లాభాన్ని లెక్క వేసుకొనేవారు అమెరికా పత్తికి ఎగబడరా? బంగ్లాదేశీయులు దూరంగా ఉంటారా? ట్రంప్ విధించిన పన్నులతో మన ఎగుమతిదారులు అమెరికన్లకు చౌకగా దుస్తులు అందించలేకపోతున్నారని, అచ్చే దిన్‌కు దూరం చేస్తున్నారనే 'జాలి గుండె'తో నరేంద్ర మోడీ సర్కార్ అక్కడి నుంచి దిగుమతి చేసుకొనే పత్తిపై 11 శాతం పన్ను తగ్గించింది. పొడవు పింజ పత్తిని మాత్రమే దిగుమతికి అనుమతించామంటారు. రెండు తెలుగు రాష్ట్రాలు, దక్షిణాదిన పండేది అదే గనుక మన రైతులకు క్వింటాకు వెయ్యి నుంచి రెండు వేల వరకు నష్టం వచ్చింది. అయితేనేం అమెరికన్లకు తక్కువ ధరలకు దుస్తులను అందించినందుకు మన బిజెపి నేతలు తమ భుజాలను తామే చరుచుకున్నారు. ఇప్పుడు కూడా అమెరికా నుంచి దిగుమతులు చేసుకోవాలని పియూష్ గోయల్ చెబుతున్నారు. అంటే ఈ ఏడాది కూడా పత్తి రైతుల నోట్లో మట్టి కొట్టేందుకు పూనుకున్నారు. ముందే చెప్పుకున్నట్లు పైకి చెబుతున్నది ఒకటి. లోపల జరుగుతున్నది మరొకటి. అమెరికా నుంచి పప్పుధాన్యాలను కూడా దిగుమతి చేసుంటారని ట్రంప్ యంత్రాంగం "వాస్తవాల పత్రం"లో చెప్పింది. మన రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం కావటంతో మాట మార్చింది. ఫిబ్రవరి పన్నెండు కార్మికుల సార్వత్రిక సమ్మె సందర్భంగా రైతులు మద్దతు ప్రకటించి నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అలాగే ఐదేళ్ల పాటు ప్రతి ఏటా వంద బిలియన్ డాలర్ల అమెరికన్ వస్తువులు, ఇంధనాన్ని కొనుగోలు చేసేందుకు భారత్ అంగీకరించినట్లు తొలుత చెప్పారు. తరువాత మాట మార్చి అంగీకారం కాదు వాంఛిస్తున్నదని సవరించారు. డిజిటల్ సేవలపై పన్నులు ఎత్తివేసేందుకు మోడీ సర్కార్ అంగీకరించిందని తొలుత ప్రకటించారు. తరువాత దానికి సంబంధించిన పేరాను తొలగించారు. దాని బదులు డిజిటల్ వాణిజ్య సేవల గురించి సంప్రదింపులు జరిపేందుకు అంగీకరించిదని మార్చారు. ఇలా అమెరికా రోజుకొక మాట చెబుతున్నా మోడీ నోరు విప్పటం లేదు. ఇదేమని అడిగిన వారిని అభివృద్ధి నిరోధకులు, దేశ వ్యతిరేకులని ముద్ర వేస్తున్నారు. మార్చి నెలలో సంతకాలు జరుగుతాయని చెబుతున్న ఒప్పందంలో ఇంకెన్ని చేరుస్తారో, ఆ తరువాత చేర్చటానికి మరెన్ని షరతులకు అంగీకరిస్తారో, రైతాంగాన్ని ఎలా నట్టేట ముంచేందుకు చూస్తున్నారో తలచుకొంటే ఆందోళన కలుగుతోంది, జనం ఎలా స్పందిస్తారో చూద్దాం!

# శిక్షణ పూర్తి చేసుకొన పోలీస్ జాగిలం

జిల్లాకు కేటాయించబడిన పోలీస్ జాగిలం ఆర్యతో, డాగ్ హ్యాండిలర్ భీమేష్, ఎ.ఆర్.పిసి - 2929, డాగ్ స్క్వాడ్ ఇన్చార్జి రవికుమార్, ఎ.ఆర్.పిసి - 2721, ఆర్.ఐ. లు నరేష్, వెంకటేష్ లు మర్యాదపూర్వకంగా జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, కలవడం జరిగినది.ఐఐటిఏ మొయినాబాద్ నందు ఎనిమిది నెలల బేసిక్ ట్రైనింగ్ ను పూర్తి చేసుకున్న ఆర్య జోగులాంబ గద్వాల జిల్లాకు కేటాయించినట్లు, ఆర్య ప్రేలుడు పదార్థాలు కనుగొనడంలో ప్రత్యేకంగా శిక్షణ పొందినట్లు ఆర్.ఐ. నరేష్ ఎస్పీ కి తెలిపారు. అనంతరం పోలీస్ జాగిలానికి హ్యాండిలర్ గా వ్యవహరిస్తున్న ఎ.ఆర్ కానిస్టేబుల్ భీమేష్ ఆర్డర్ ప్రకారం పోలీస్ జాగిలం ఆర్య, జిల్లా ఎస్పీ కి రిపోర్ట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాకు కేటాయించబడిన ఎక్స్ ప్లోసివ్ డిటెక్టర్ జాగిలం ఆర్య తో పాటు ఒక నార్కోటిక్ జాగిలం జిమ్మీ రెండు ట్రాకర్స్ చార్లీ, హనీ జాగిలాలు ఉన్నట్లు తెలిపారు. జాగిలాలకు వసతి ఏర్పాట్లలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, కాలానుగుణంగా తగిన జాగ్రత్తలు తీసుకుంటూ సంరక్షించాలని డాగ్ హ్యాండిలర్, డాగ్ స్క్వాడ్ ఇన్చార్జి లకు తెలిపారు. అలాగే నూతనంగా చేరిన ఎక్స్ ప్లోసివ్ డిటెక్టర్ ఆర్యతో జోగులాంబ గద్వాల జిల్లా పోలీస్ విభాగం మరింత అప్రమత్తంగా సమర్థవంతంగా సేవలందించేందుకు సిద్ధంగా ఉందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, తో పాటు అదనపు ఎస్పీ కె. శంకర్ రిజర్వ్ ఇన్స్పెక్టర్లు నరేష్, వెంకటేష్ స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి , డాగ్ హ్యాండ్లర్ భీమేష్, డాగ్ స్క్వాడ్ ఇన్చార్జి రవికుమార్ పాల్గొన్నారు

# ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి భూమిపూజ

:శంకరపట్నం మండలం ధర్మారం గ్రామ ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి శుక్రవారం గ్రామ సర్పంచ్ చింత రెడ్డి పద్మ, ఉపసర్పంచ్ ఎల్కపల్లి (కనకం) నాగేశ్వరి భూమిపూజ నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఈజీఎస్ నిధులతో వార్డు సభ్యుల సమక్షంలో నిర్మాణ పనులు ప్రారంభించారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలనే ఉద్దేశంతో గతంలో అమ్మబడి కార్యక్రమం ద్వారా టాయిలెట్లు, తాగునీటి సౌకర్యం, ఫ్యాన్లు తదితర సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తాజాగా నూతన పాలకవర్గం ఏర్పడిన తర్వాత ప్రహరీ గోడ నిర్మాణానికి ప్రభుత్వం మళ్లీ నిధులు కేటాయించడంతో పనులు వేగవంతం చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వీర ప్రతాప్, వార్డు సభ్యులు దేవునూరి రేణుక, శంకర్, మల్లేష్ తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్ పర్సన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన దమయంతి గోవర్ధన్ రెడ్డి..

### దేవరకద్ర మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం.. ఎమ్మెల్యే జిఎంఆర్..

: దేవరకద్ర మున్సిపాలిటీ కార్యాలయంలో శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ గా దమయంతి గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ గా యుగేందర్ రెడ్డి, పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని వారిని శాలవతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవరకద్ర మున్సిపాలిటీ అభివృద్ధి కోసం తాను అన్ని విధాల కృషి చేస్తానని ఆయన తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసం చైర్మన్ కు ప్రతి ఒక్క వార్డ్ కౌన్సిలర్ కూడా సహాయ సకరాలు అందించాలని అప్పుడే అభివృద్ధి జరిగితుందని ఆయన అన్నారు. రాజకీయాలకు అతీతంగా తాను దేవరకద్ర మున్సిపాలిటీ ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి తీరుతామని ఆయన అన్నారు. ప్రతి కౌన్సిలర్ను శాలువతో ఘనంగా సన్మానం చేశారు. అంతకుముందు మున్సిపల్ చైర్ పర్సన్ గదిని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు, టీపిసిసి అరవింద్ కుమార్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి లక్ష్మీకాంత్ రెడ్డి, అంజన్ కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సయ్యద్ ఫారుక్ అలీ, వెంకటేష్, బాలస్వామి, సుదర్శన్, వేణుగోపాల్ రెడ్డి జగన్మోహన్ రెడ్డి, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యానికి యోగ ఎంతో అవసరం..

ఆరోగ్యానికి యోగ ఎంతో అవసరం అని యోగ యోగ మాస్టర్ రాఘవేందర్ అన్నారు. శుక్రవారందేవరకద్ర ఎంపీడీవో ఆఫీస్ దగ్గర ఉన్న స్కూల్లో ధ్యానం క్లాసు చెప్పడం జరిగింది. కర్నూల్ నుంచి వచ్చిన రాఘవేంద్ర మాస్టారు పిల్లలందరికీ ధ్యానం నేర్పించడం జరిగింది. అలాగే బైక్ హైస్కూల్ లో కూడా క్లాసు నిర్వహించాము బసవయ్య పల్లి గ్రామంలో పై మరి స్కూల్ హైస్కూల్లో కూడా ధ్యానం క్లాసులు నిర్వహించడం జరిగింది. ప్రతిరోజు ఉదయము యోగ ఆసనాలు చేయడం వల్ల ఆరోగ్యము ఎంతో మంచిగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బస్వాయపల్లి పారిజాత ఆధ్వర్యంలో విద్యార్థులకు క్లాసులు నిర్వహించడం జరుగుతుంది.

# సిపిఎస్ ఉద్యోగుల పెండింగ్ డీఏ వాయిదాల బకాయిలను వెంటనే చెల్లించాలి...

తెలంగాణ రాష్ట్ర సీపీఎస్ ఉద్యోగులకు రావాల్సిన డిఏ వాయిదాల బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్స్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు శుక్రవారం ధర్మపురి మండలం లోని దొంతపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జరుగుతున్న పాఠశాల సముదాయ సమావేశం లో నిరసన తెలిపి మండల విద్యాధికారి ఎస్ సీత లక్ష్మి కి వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మ్యాన పవన్ కుమార్ మాట్లాడుతూ సిపిఎస్ ఉద్యోగులకు రావాల్సిన డీఏలను వాయిదాల రూపంలో చెల్లించడం బాధాకరమని, ప్రభుత్వం సకాలంలో వీటిని చెల్లించకుండా వాయిదాల సంఖ్యను పెంచుకుంటూ పోవడం వల్ల వాయిదాల ద్వారా రావలసిన మొత్తం సుమారు 1200 కోట్లకు చేరడం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతి నెల విడుదల చేస్తున్న 700 కోట్ల నిధులలో భాగంగా ఫిబ్రవరి నెల తప్పనిసరిగా సీపీఎస్ బకాయిల కోసం కేటాయించాలని కోరారు. అలాగే గత ఎన్నికల హామీ మేరకు ప్రభుత్వం వెంటనే స్పందించి తెలంగాణలో పాత పెన్షన్ విధానాన్ని ( ఓ పి ఎస్ ) అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్మినేని ప్రభాకర్ టిఎస్ సిపిఎస్ఈయు నాయకులు సందుపట్ల రమేష్,సందరికారి రాజేష్,బండారి రాజు,బైరి మల్లేష్, మోటూరి నరేష్,చంద్ర కళ,రజిత, సింధుజ,సునీత, సీనియర్ ఉపాధ్యాయ సంఘ నాయకులు దాసరి భీమయ్య, బుగ్గారాపు హరీష్, పులి రమేష్,అసం శ్రీనివాస్, సాదు శ్రీకాంత్, మెరుగు రమేష్, వొజ్జల మహేష్,బండి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్.. వైస్ చైర్మన్.. కౌన్సిలర్లను సన్మానించిన సిబ్బంది..

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ చైర్ పర్సన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లను మున్సిపల్ సిబ్బంది వారు శాలువతో ఘనంగా సన్మానం చేశారు. మున్సిపల్ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని వారు కోరారు.

# కౌన్సిలర్లను సన్మానించిన విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు....

ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన మొదటి వార్డ్ కౌన్సిలర్ చెట్టే గంగాధర్, 7వార్డ్ కౌన్సిలర్ కోరు కంటి రాము ,37 వార్డు కౌన్సిలర్ కొక్కు అనిత గంగాధర్ లను జగిత్యాల పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు శుక్రవారం పట్టణ సంఘ భవనంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లకు శాలువా కప్పి అభినందించారు. అనంతరం ఇటీవల జగిత్యాల పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం ఎన్నికల్లో గెలుపొందిన నూతన కార్యవర్గాన్ని సంఘ సభ్యులు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కోరు కంటి రాము, ఉపాధ్యక్షుడు ఏనుగుర్తి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి తునికి సదాచారి, కోశాధికారి ఇల్లంతకుంట రమణాచారి, కార్యవర్గ సభ్యులు కోరుగంటి బీమ్ రాజ్, గుగ్గిళ్ళ శ్రీనివాస్, కోరుకంటి చంద్రమౌళి, సత్యనారాయణ చారి,రవి, కృష్ణ కుమార్, వేణుగోపాల్, నారాయణ, నాగసముద్రం అనంత రాములు,కొత్తపల్లి విశంబర్ తదితరులు పాల్గొన్నారు.

# బొలెరో బోల్తా... డ్రైవర్‌కు స్వల్ప గాయాలు

శంకరపట్నం మండలం కేశవపట్నం నుంచి ముత్తారం వైపు వెళ్తున్న ఓ సీడ్ కంపెనీకి చెందిన బొలెరో వాహనం మార్గమధ్యంలో మక్త గ్రామ శివారులో అదుపుతప్పి పంటపొలాల్లోకి దూసుకెళ్లి బోల్తా పడింది. ఈ ఘటనలో డ్రైవర్‌కు స్వల్ప గాయాలు కాగా, స్థానికులు వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టారు. అనంతరం సీడ్ కంపెనీ యాజమాన్యం క్రేన్ సహాయంతో బోల్తా పడ్డ వాహనాన్ని బయటకు తీశారు.

# అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు చూస్తుంటే సొమ్మొక్కడిది...

సోకొకడిదిలా ఉంది -మైలార్దేవ్ పల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి.

తన హయాంలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయిస్తే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపనలు చేయడం విడ్డురంగా ఉంది.

గత పదేళ్లుగా లేని అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ( జీ హెచ్ ఎం సీ కౌన్సిల్ ముగిశాకా ) ఇప్పుడు గుర్తుకు వచ్చాయా...?

ఇక నుంచి ఎమ్మెల్యేగా నీవెన్ని నిధులు తెస్తావో... ఏమి అభివృద్ధి చేస్తావో మేము చూస్తాం - మాజీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి.

తాను కార్పొరేటర్ గా మైలార్దేవ్ పల్లి డివిజన్లో వివిధ అభివృద్ధి పనులకు రూ. 114 కోట్లు మంజూరు చేయించాను.



రాజేంద్రనగర్ ఫిబ్రవరి 20, (లోకల్ గైడ్ ): మైలార్దేవ్ పల్లి డివిజన్ పరిధిలో స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేస్తున్న శంకుస్థాపన చూస్తుంటే సొమ్మొకడిదీ... సోకొకడిదీలా ఉందని, తన ఐదేళ్ల కార్పొరేటర్ పదవీ కాలంలో మంజూరైనరూ 114 కోట్ల అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు చేస్తున్నారని మహిళార్దేవ్ పల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. గత పదేళ్ల కాలంలో లేని అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జిహెచ్ఎంసి కౌన్సిల్ ముగిశాక గుర్తుకు వచ్చాయా అని ప్రశ్నించారు. శుక్రవారం కాటేదాన్లోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తన కార్పొరేటర్ పదవీకాలంలో వివిధ అభివృద్ధి పనుల కోసం ఎంతో కష్టపడి స్థానిక ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో 114 కోట్ల రూపాయలను మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఆయా నిధుల్లో ఇప్పటికే 60 శాతం పనులు ముగిశాయి. మరికొన్ని పనులు టెండర్ ప్రాసెస్ లో ఉన్నాయి, కొందరు కాంట్రాక్టర్లు పనులు ప్రారంభించకపోగా పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. అప్పుడు మంజూరు చేయించిన నిధులు చేపట్టిన అభివృద్ధి పనులను స్థానిక ఎమ్మెల్యే అంతా తానే నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తున్నట్లు శంకుస్థాపనలు చేయడం సిగ్గుచేటన్నారు. నీకు దమ్మంటే ఇప్పుడు ఎన్ని నిధులు మంజూరు చేయిస్తావో, ఏం అభివృద్ధి పనులు చేస్తావో మేము చూస్తామన్నారు. గత పదేళ్లుగా గుర్తుకు రాని అభివృద్ధి పనులు జిహెచ్ఎంసి కౌన్సిల్ ముగిశాక గుర్తుకు వచ్చాయా అని ప్రశ్నించారు. శిలాఫలకాలమైన తన పేరు ఉండకూడదని ఆలోచనతోనే ఈ శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు అని ఎద్దేవా చేశారు. శంకుస్థాపనల శిలాఫలకాలపై తన పేరు లేనంత మాత్రాన ఏమీ కాదని, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా తాను చేసిన అభివృద్ధి పనులు ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ఉంటే చాల న్నారు. తన ఐదేళ్ల పదవీకాలంలో తన దష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించానన్నారు. ప్రజలు అర్ధరాత్రి సమస్య ఉందని వచ్చిన వారికి అండగా నేను, నా నాయకులు, కార్యకర్తలు అండగా నిలిచారని గుర్తు చేశారు. తనకు పదవి ఉన్న పదవి లేకున్నా అనునిత్యం ప్రజల్లో ఉండి ప్రజల సమస్యల పట్ల అభిరాళంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తమ దృష్టిలో అధికారం ( పదవీ ) అనేది కేవలం అలంకరణ మాత్రమేనన్నారు. భవిష్యత్ లో కూడా బస్తీలు, కాలనీల్లో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడుతామని ఆయన స్పష్టం చేశారు. ప్రతిపక్షంలో ఉండి కూడా కౌన్సిల్లో పోరాడి, ధర్నాలు చేసి నిధులు తీసుకువచ్చామో అంతే బాధ్యతగా ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సహకారంతో మరింత ప్రజలకు సేవ చేస్తూ ఏ అధికారితోనైనా మాట్లాడి నిధులు మంజూరు చేసేందుకు కషి చేస్తామన్నారు.

**మైలార్ జూపల్లి డివిజన్లో ఊహించని అభివృద్ధి చేశా..**

. రెండు భిన్నమైన పార్టీలు ఉన్నప్పటికి కూడా ప్రతిపక్ష బీజేపీ పార్టీలో ఉంటూ బాధ్యతగా ఏ ప్రభుత్వాలు ఉన్నప్పటికి కూడా ఎంతమంది అధికారులు మారినప్పటికి కూడా సమస్యలను వారి దష్టికి తీసుకువెళ్లి కోట్ల అభివద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. డివిజన్లో 114 కోట్ల పనుల్లో జీహెచ్ఎంసీ ద్వారా సీసీ రోడ్లు, బాక్స్ డ్రైన్లు, నాలాలకు సంబంధించి, పార్కులు, యూత్ క్లబ్‌లు, కమ్యూనిటీహాల్స్, మహిళా బిల్డింగ్‌లకు సంబంధించి ఇలా అనేక అంశాల్లో అన్ని రంగాల్లో డివిజన్‌ను అభివద్ధి చేసేందుకు దాదాపు 338 పనులు సుమారుగా 86.93 కోట్ల నిధుల జీహెచ్ఎంసీ నుంచి తీసుకురావడం జరిగిందన్నారు. అందులో 254 పనులు అంటే 53.72 కోట్ల రూపాయల పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. అదే విధంగా దాదాపు 84 పనులు 33.21 కోట్ల పనులు సంబంధించి టెండర్ ప్రక్రియలో ఉన్నాయన్నారు. కొన్ని అభివృద్ధి పనులు టెండర్ ప్రాసెస్‌లో, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో, గతంలో ప్రభుత్వాలు బిల్లులు చెల్లించకపోవడం వల్ల పనులు నిలిచిపోయాయన్నారు. ఈ పనులు సైతం మరో మూడు నెలల్లో పూర్తి అవుతాయన్నారు. జీహెచ్ఎంసీ ప్రాజెక్టు విభాగం ద్వారా కూడా దాదాపు 21 కోట్ల రూపాయలను మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఎవరు ఏ పనులు చేసినా ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్అధ్యక్షులు పాండుయాదవ్, రావుల భాస్కర్, బుచ్చిరెడ్డి, సంతుగౌడ్, మాజీ అధ్యక్షులు అడికే జనార్ధన్, ఎల్.వి.రెడ్డి, శ్రీకాంత్రెడ్డి, బబ్లూ, ఎన్ను శంకర్రెడ్డి, మధుసూధన్రెడ్డి, సి.హెచ్.ప్రభుదాస్ తదితరులున్నారు.

# రోడ్డుపై కెనాల్ నీరు.. అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆవేదన

శంకరపట్నం మండల కార్యాలయానికి వెళ్లే ప్రధాన రహదారిపై కెనాల్ కాల్వ నీరు పొంగిపొర్లుతూ రోడ్డుమీద చెరువును తలపించేలా నిల్వ ఉండడం ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తోంది. నీరు నిల్వ ఉండటంతో వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొంది.సంబంధిత అధికారులు సమస్యను పట్టించుకోకపోవడంతో మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే చర్యలు తీసుకుని రహదారిపై నిల్వ నీటిని తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

# అక్షర సేద్యంలో అమీర్ భాష చేయూత పాఠశాల అభివృద్ధికి రూ. 25,000 విరాళం

మాకొడికి(శెట్టూరు )విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే దేవాలయాలైన పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని మాకొడికి గ్రామానికి చెందిన ప్రముఖులు అమీర్ భాష పిలుపునిచ్చారు. గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల సౌకర్యాల మెరుగుదల కోసం ఆయన తన స్వచ్ఛంద నిర్ణయంతో రూ. 25,000/- నగదును విరాళంగా అందజేశారు.మానవత్వమే పరమార్థంచదువుకున్న పాఠశాల బాగుంటేనే, రేపటి తరం విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందని అమీర్ భాష ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు దాతలు ముందుకు రావడం శుభపరిణామమని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.దాత,అమీర్ భాష (మాకొడికి గ్రామం).విరాళం మొత్తం: రూ. 25,000/-లక్ష్యం,ఉన్నత పాఠశాల అభివృద్ధి మరియు వసతుల కల్పన.గ్రామస్తుల అభినందనలుతమ గ్రామంలోని విద్యా సంస్థపై మక్కువతో, ఆర్థిక సాయం అందించిన అమీర్ భాష ని పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామ పెద్దలు ప్రత్యేకంగా అభినందించారు. ఆయన స్ఫూర్తితో మరికొంతమంది దాతలు ముందుకు రావాలని వారు ఆకాంక్షించారు.

## శాసనసభ్యుల పిలుపుకు స్పందన: పాఠశాల అభివృద్ధికి విజయ్ నాయక్ రూపాయలు 25000విరాళం

కళ్యాణదుర్గం,విద్యారంగ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, దాతలు ఇచ్చే ప్రోత్సాహం ఎంతో విలువైనదని మాకొడికి గ్రామస్తులు చాటిచెప్పారు. స్థానిక శాసనసభ్యులు సురేంద్ర బాబు పిలుపు మేరకు, పాఠశాలల బలోపేతానికి యువత ముందుకు రావడం శుభపరిణామం.విరాళం అందజేతమాకొడికి గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త విజయ్ నాయక్, తన వంతు బాధ్యతగా పాఠశాల అభివృద్ధి కోసం 25,000 /- రూపాయల నగదును విరాళంగా ప్రకటించారు. ఈ మొత్తాన్ని ఆయన పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు కి అందజేశారు.స్ఫూర్తి,ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చాలని ఎమ్మెల్యే సురేంద్ర బాబు ఇచ్చిన పిలుపుతో విజయ్ నాయక్ ఈ నిర్ణయం తీసుకున్నారు.ఉద్దేశం,విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడం మరియు పాఠశాల ప్రగతికి తోడ్పడటం.ప్రశంసలు,స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళం అందజేసిన విజయ్ నాయక్ సేవలను గ్రామస్తులు మరియు ఉపాధ్యాయ బృందం కొనియాడారు.చదువుకునే రోజుల్లోనే విద్యార్థులకు మంచి వసతులు కల్పిస్తే, వారు భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదుగుతారు. ఎమ్మెల్యే ఆశయాలకు అనుగుణంగా నా వంతు చిన్న సహాయం చేశాను.విజయ్ నాయక్ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, గ్రామ ప్రముఖులు పాల్గొని విజయ్ నాయక్‌ను అభినందించారు.

## పిఠాపురం ఆదిత్య విద్యాలయంలో 12 వ వార్షికోత్సవం

పిఠాపురం రాజవారి కోట ఆవరణంలో గల ఆదిత్య విద్యాలయంలో 12వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆదిత్య విద్య సంస్థల ఫౌండర్ నల్లమిల్లి శేషారెడ్డి మరియు రీజనల్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ బీ.వీ మురళీకృష్ణ, డాక్టర్ జోగ వీర బాలాజీ కొంతమంది ప్రముఖులు విచ్చేసారు.ముఖ్య అతిథులు మాట్లాడుతూ భవిష్యత్తుకు ఉన్నత బాట ఏర్పడాలంటే బాల్యం నుంచే సరైన నడవడిక ఏకాగ్రత క్రమశిక్షణ వంటివి చిన్నప్పటి నుంచే అలవర్చుకోవాలని దాన్నిబట్టి మన జీవితం ఆధారపడి ఉంటుందని అన్నారు.ఈ సందర్భంగా ఆదిత్య ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ ఎన్.శృతిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువులలో ఉన్నత స్థానాలకు ఎలా చేరాలో సూచించారు. విద్యారంగంలో ఆదిత్య విద్య సంస్థలు మొదటి స్థానంలో ఉందని, ఆదిత్య విద్యాలయాల్లో చదివిన అనేకమంది విద్యార్థులు ఇప్పుడు ఉన్నతంగా స్థిరపడ్డారని తెలిపారు.ఆదిత్య విద్య సంస్థ చదువుల తల్లి సరస్వతి దేవికి నిలయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ ఎన్.శేషారెడ్డి, ఆదిత్య స్కూల్ ప్రిన్సిపాల్ విజయ్ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

:మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పోలీస్ శాఖ అధికారులు, ముఖ్యంగా సిఐ నాగబాబు, విద్యార్థులకు లోని యాప్, పిఓసి యంత్రాల వినియోగం, స్టాక్ మార్కెట్ పెట్టుబడుల పేరుతో జరిగే మోసాలు, ఏపికే లింక్

## లబ్ధిదారులకే నేరుగా సీఎంఆర్ఎఫ్ సాయం అందాలి: ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ

:సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎలాంటి అక్రమాలు జరిగినా కఠిన చర్యలు తీసుకుంటామని మానకొండూరు ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ హెచ్చరించారు. శంకరపట్నం మండలం కేశవపట్నం రైతు వేదికలో శుక్రవారం లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందిన పేదలకు ప్రభుత్వం అందించే సీఎంఆర్ఎఫ్ సాయం నిజమైన లబ్ధిదారులకు నేరుగా చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చెక్కుల పంపిణీలో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే కేసులు నమోదు చేయిస్తామని స్పష్టం చేశారు.అనంతరం మండలంలోని చింతలపల్లె, ముత్తారం గ్రామాల్లో నూతన గ్రామపంచాయతీ భవనాలను ప్రారంభించారు. అలాగే లింగాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సురేఖ, ఎంపీడీవో కృష్ణ ప్రసాద్, ఏఈ మల్లేశం, ఎంపీఓ ప్రభాకర్, మాజీ జడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, సర్పంచులు రాజేంద్రప్రసాద్, మారవిని రాజయ్య, చింతల లావణ్య శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, మత్స్యగిరి స్వామి ఆలయ చైర్మన్ కోరం రాజిరెడ్డి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్, మాజీ సర్పంచులు పల్లె పాపిరెడ్డి, పల్లె సంజీవరెడ్డి, కాంగ్రెస్ నాయకుడు ఊకంటి మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా ను పాత పద్ధతిలోనే పంపిణీ చేయాలి. వ్యవసాయ డైరెక్టర్ ను కోరిన టీజెఎస్ నాయకులు...

:యూరియా పంపిణీ ని పాత పద్ధతిలోనే కొనసాగించాలని వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి ని టీజెఎస్ నాయకులు కోరారు. శుక్రవారం తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు, జిల్లా నాయకులు మాదాసు శ్రీనివాసరావు, బీ.రాజేందరా నాయక్ లు హైద్రాబాద్ లోని డైరెక్టర్ ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా శంకర్రావు మాట్లాడారు.ప్రభుత్వం తీసుకొచ్చిన యూరియా పంపిణీ యాఫ్ వలన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. యాఫ్ ను తొలిగించి పాత పద్ధతిలో ఆధార్ కార్డు, పహాని ద్వారా యూరియా ను అందించాలని డిమాండ్ చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యాఫ్ విధానంను,ఎత్తివేయకపోతే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని హెచ్చరించారు. తమ విన్నపం పై సంచాలకులు సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు.


## ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మణుగూరులో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గురువారం లబ్ధిదారులకు అందజేశారు. మొత్తం 15 మంది లబ్ధిదారులకు సుమారు 6 లక్షల 75 వేల రూపాయల విలువైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అత్యవసర వైద్య అవసరాలు మరియు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద కుటుంబాలకు ప్రభుత్వ సహాయం ఎంతో ఉపశమనాన్ని అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరువ కావాలని ఆయన ఆకాంక్షించారు. ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, సీఎంఆర్ఎఫ్ ద్వారా అందిస్తున్న ఆర్థిక సహాయం పలువురి జీవితాల్లో మార్పు తెస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన లబ్ధిదారులకు సూచించారు.

# రైతులకు నోటీసులు ఇవ్వటం సిగ్గుచేటు..!

:రైతులకు సొసైటీల ద్వారా నోటీసులు ఇవ్వటం సిగ్గుచేటు అని బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పేర్కొన్నారు. నేలకొండపల్లి మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎన్నికల సమయంలో రూ.2 లక్షల రుణాలు మాఫీ చేస్తామని మాట ఇచ్చి ప్రభుత్వం మాట తప్పిందని అన్నారు. రుణాలు చెల్లించాలని ప్రభుత్వం రైతులకు నోటీసులు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్చి లోపు చెల్లించకపోతే ఆస్తులు జప్తు చేస్తామని రైతులను బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులకు ఇచ్చిన నోటీసులను వెంటనే వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో ఆందోళనలు తీవ్రతం చేస్తామని హెచ్చరించారు. సహకార సంఘాల అధికారులు రైతుల ఇళ్ల వద్దకు వచ్చి బలవంతంగా రుణాలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. రైతుల జోలికి వస్తే సహించేది' లేదని హెచ్చరించారు. ఈ విలేకర్ల సమావేశంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మల్లేబోయిన గోవిందరావు, కందరబోయిన గోపి, రామచారీ తదితరులు పాల్గొన్నారు.

## టి ఎన్జీఓ సంఘం భవన నిర్మాణానికి మంత్రి హామీ



నారాయణపేట ఫిబ్రవరి 20:(లోకల్ గైడ్) నారాయణపేట జిల్లా టీఎన్జీఓ సంఘం భవనానికి రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి హామీ ఇచ్చారు.నూతనంగా ఎన్నికైనా కార్యవర్గ సభ్యులు శుక్రవారం రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, క్రీడలు మరియు యువజన సేవల శాఖ మంత్రి శ్రీ వాకిటి శ్రీహరి ఆయన క్యాంప్ కార్యాల యంలో మర్యాద పూర్వ కంగా కలిశారు. ఈ సంద ర్భంగా జిల్లా టీఎన్జీఓ యూనియన్ అధ్యక్షులు నరసింహ రెడ్డి మంత్రి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.మంత్రి నూతన కార్యవర్గ సభ్యులందరినీ శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని కీలక అంశాలను ప్రస్తావించారు:జిల్లాలో మొదటిసారిగా టీఎన్జీఓ యూనియన్ ఏర్పాటు కావడం పట్ల మంత్రి సంతోషం వ్యక్తం చేశారు.జిల్లా కేంద్రంలో టీఎన్జీఓ సంఘ భవనాన్ని ఏర్పాటు చేయడానికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఉద్యోగుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా కృషి చేయాలని, జిల్లా అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు.పాల్గొన్న ముఖ్యులు: ఈ కార్యక్రమంలో పాలమూరు జిల్లా అధ్యక్షులు రాజీవ్ రెడ్డి, కార్యదర్శి చంద్రు నాయక్, కృష్ణ మోహన్ జిల్లా సెక్రెటరీ దామోదర్, మరియు నూతనంగా ఎన్నికైన సభ్యులు, బాలరాజు, సిద్దిరామరెడ్డి, శివకుమార్, సుజాత, మునవర్ అలీ, శ్రీధర్, మునియప్ప తదితరులు పాల్గొన్నారు.

## బుగ్గ దేవాలయ హుండీ ఆదాయం12లక్షల 63వేలు



బెల్లంపల్లి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని కన్నాల గ్రామపంచాయతీలో గల బుగ్గ రాజేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం అధికారులు,పాలకమండలి సమక్షంలో హుండీ లెక్కింపు నిర్వహించారు.మహా శివరాత్రి జాతర సందర్భంగా ఆలయానికి వచ్చిన ఆదాయం వివరాలను ఆలయ కార్యనిర్వహణ అధికారి తెలిపారు.అభిషేకం ద్వారా 34వేల 900,బహిరంగవేళంలో 3లక్షల79వేల300,కల్యాణకట్నాలు 21వేల020,హుండీ ఆదాయం 4లక్షల83వేలు రాగా మొత్తం12లక్షల63వేల278 రూపాయల ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి తెలిపారు.అదేవిధంగా అదేవిధంగా వెండి 0.164,మిశ్రమ బంగారం 0.3.5 గ్రాములు స్వామి వారి హుండీలో కానుకలుగా లభించినట్లు ఆయన పేర్కొన్నారు.

## సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి.

### గిరిజన నాయకులతో సమావేశం. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ ఫిబ్రవరి 20 (లోకల్ గైడ్ తెలంగాణ) శుక్రవారం సాయంత్రం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి - ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందుఅల్ ఇండియా బంజారా సేవా సంఘం నియోజకవర్గం అధ్యక్షులు కొర్ర నాగు నాయక్ అధ్యక్షతన ఫిబ్రవరి 23 సోమవారం నాడు నిర్వహించే గిరిజన ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 277వ జయంతిలి ఉత్సవాలను విజయవంతం చేయాలని..మిర్యాలగూడ నియోజకవర్గం గిరిజన సర్పంచులు, గిరిజన నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది... ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో నిర్వహించబోయే శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు గిరిజనుల ఐక్యతకు నిదర్శనంగా అందరూ కలిసి మెలసి ఘనంగా నిర్వహించాలి అని అన్నారు.. ఈ కార్యక్రమం సోమవారం ఉదయం 9:00 గంటలకు మిర్యాలగూడ ఎంపీడీవో కార్యాలయం నుండి మొదలై



సేవాలాల్ మహారాజ్ స్వామి వారి విగ్రహంతో బంజారా భవన్ వరకు ఉత్సవ ర్యాలీ నిర్వహించి.అనంతరం బంజారా భవన్ నందు గిరిజన సంప్రదాయ బద్ధంగా భోగ్ బండార్ నిర్వహించి ప్రత్యేక పూజల .. అనంతరం మినీ రవీంద్ర భారతి నందు సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుంది అని అన్నారు.. మిర్యాలగూడ నియోజకవర్గంలో ఉన్న గిరిజన నాయకులు, ఉద్యోగులు, వ్యాపారస్థులు, గిరిజన సోదర సోదరిమణులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు..

## కాంగ్రెస్ దౌర్జన్యాలు ఎంతోకాలం సాగవు...

### సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్.




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్,సీపీఐ ఉమ్మడి అభ్యర్థులుగా పోటీ చేసిన14మందిని క్యాతనపల్లి మున్సిపల్ ప్రజలు అఖండ మెజారిటీతో గెలిపించుకున్నారని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నికను 2సార్లు కావాలనే వాయిదా వేశారని,బబ్బెర స్వర్ణలతను అడ్డుకునేందుకు కాంగ్రెస్ శ్రేణులు తీవ్రంగా ప్రయత్నించి మహిళ అని చూడకుండా దాడికి పాల్పడడం అప్రజాస్వామికమని సిపిఐ జిల్లా కార్యదర్శి రాముదు లక్ష్మణ్ తీవ్రంగా ధ్వజమెత్తారు.శు క్రవారం కేతనపల్లిలోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ గుండాలే పోలీస్ ట్రాఫిక్ కోన్లను విసిరేస్తు అలజడి సృష్టించిన దృశ్యాలు వీడియోల్లో స్పష్టంగా కనిపిస్తున్నాయని,డిసిసి అధ్యక్షుడు మున్సిపల్ కార్యాలయం ముందు కూర్చుని అధికారులను బెదిరించడం గమనార్హం అని అన్నారు.సీపీఐ అభ్యర్థులు పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నారని,వారిని మభ్యపెట్టే ప్రయత్నాలు విఫలమయ్యాయని,వారు ఇప్పటికీ మాతోనే ఉన్నారని అన్నారు.రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కూణంనేని సాంబశివరావు కూడా ఈ పొత్తుకు కట్టుబడి ఉండాలని స్పష్టమైన మద్దతు తెలిపారని అన్నారు.కూటమి పిలుపునిచ్చిన బంద్‌కు స్వచ్ఛందంగా సహకరించిన ప్రజలు,వ్యాపారులు,పాఠశాలల యాజమాన్యాలు,ఆటో డ్రైవర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తులో మనుగడ ఉండాలంటే,ప్రజా తీర్పును గౌరవించి చైర్మన్ పీఠాన్ని కూటమికి వదిలిపెట్టాలని హితవు పలికారు. సమావేశంలో పలువులు సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లావోస్ లో ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడిన నలుగురు

### నాలుగు సెల్ ఫోన్లు,
### కీలక పత్రాలు స్వాధీనం
### విదేశీ ఉద్యోగాల పేరుతో యువతను మభ్యపెట్టే వారిపై కఠిన చర్యలు




జగిత్యాల జిల్లా ప్రతినిధి , ఫిబ్రవరి 20 ( లోకల్ గైడ్ ) :సైబర్ ఫ్రాడ్ ఉద్యోగాల పేరుతో యువతను మోసం చేసి లావోస్ దేశానికి అక్రమంగా తరలించిన ముఠా ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం ఓబులాపూర్ తండా కు చెందిన ఇస్లావత్ విజయేందర్ ఏ ఆంధ్రూ, సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామానికి చెందిన మీసాల రాజశేఖర్, రంగ పేట వడ్డెర కాలనీ దండుగుల కళ్యాణ్ రమేష్, ధర్మపురి కి చెందిన శ్యామ్ రావు రాజశేఖర్ లను అరెస్టు చేసినట్లు మరొక వ్యక్తి వైజాగ్ కు చెందిన రాజు లావోస్ లో ఉన్నాడని ఎస్పీ తెలిపారు.నిందితుడు విజయేందర్ 2024 నవంబర్‌లో లావోస్ వెళ్లి అక్కడి సైబర్ ఫ్రాడ్ నెట్‌వర్క్‌లో చేరాడు. ప్రతి వ్యక్తిని లావోస్‌కు రప్పిస్తే ఒక్కొక్కరికి 13,000 యువాన్లు సుమారు 1.75 లక్షలు




కమిషన్ ఇస్తామని చెప్పడంతో జగిత్యాల పరిసర ప్రాంతాల యువతను రిక్రూట్ చేయడం ప్రారంభించాడు. బ్యాంకాక్ కాల్ సెంటర్ ఉద్యోగం పేరుతో ఒక్కొక్కరి నుండి 75,000 నుండి 1,05,000 వరకు వసూలు చేసి, ముందుగా టూరిస్టు వీసాపై థాయిలాండ్ బ్యాంకాక్ కు రప్పించి, అక్కడి నుండి ఏజెంట్ల ద్వారా సరిహద్దు అక్రమంగా దాటి లావోస్ దేశంలోని గోల్డెన్ ట్రయాంగిల్ ప్రాంతానికి తరలించేవారు. అక్కడ చైనా కంపెనీల ఆధ్వర్యంలో నడుస్తున్న సైబర్ కాల్ సెంటర్లలో పని చేయమని బలవంతం చేసేవారు.అమెరికా ఇన్ఫ్లుయెన్సర్ల పేర్లతో నకిలీ సోషల్ మీడియా ఖాతాలు సృష్టించి, ముఖ్యంగా అమెరికాలో నివసిస్తున్న భారతీయులను లక్ష్యంగా చేసుకుని ఆన్‌లైన్ మోసాలు చేయించేవారు. పని చేయనని చెప్పిన వారికి పాస్‌పోర్టులు ఇవ్వకుండా రోజుల తరబడి బంధించి బెదిరింపులకు పాల్పడేవారని ఎస్పీ తెలిపారు. మోసపోయిన ఒక బాధితుని ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడు విజయేందర్‌పై లుక్ అవుట్ సర్క్యులర్ జారీ చేయగా, ఫిబ్రవరి 17 న శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ లో అరెస్ట్ చేసి జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విచారణలో మిగతా ముగ్గురు నిందితుల వివరాలు వెలుగులోకి రావడంతో వారిని అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి 4 సెల్ ఫోన్లు, కీలక పత్రాలు, విదేశీ ప్రయాణాలకు సంబంధించిన డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు.విదేశీ ఉద్యోగాలు, త్వరితగతిన వీసాలు కల్పిస్తామని చెప్పే అనుమానాస్పద ఏజెంట్లను నమ్మకూడదని, ఏ సంస్థ ద్వారా అయినా ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకునే ముందు అధికారిక వెబ్‌సైట్లు, ప్రభుత్వ గుర్తింపు వివరాలు తప్పనిసరిగా పరిశీలించాలని ఎస్పీ సూచించారు. మోసాలకు గురైతే వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్ లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని కోరారు.ఇలాంటి మోసాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, బాధితులకు న్యాయం చేయడంలో పోలీస్ శాఖ ఎప్పుడూ ముందుంటుందని ఎస్పీ అశోక్ కుమార్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో సైబర్ క్రైమ్ డీఎస్పి వెంకటరమణ, రూరల్ ఇన్స్పెక్టర్ సుధాకర్, ఎస్ఐలు ఉమాసాగర్, దినేష్ పాల్గొన్నారు.

# తెలంగాణలో కొత్త సీఎస్ పోస్ట్ కోసం పలువురు ఐఏఎస్ లు పోటీపడుతున్నారా?

### ప్రస్తుత సీఎస్ రామకృష్ణారావు పదవి కాలం ముగియనుందా?. దీంతో ఇప్పటి నుంచే పలువురు ఐఏఎస్ లు లాబీయింగ్ మొదలు పెట్టారా?. సీఎస్ రేసులో ఉన్నదెవరు?.



లోకల్ గైడ్: ప్రస్తుత సీఎస్ రామకృష్ణారావు పదవి కాలం ముగియనుందా?. దీంతో ఇప్పటి నుంచే పలువురు ఐఏఎస్ లు లాబీయింగ్ మొదలు పెట్టారా?. సీఎస్ రేసులో ఉన్నదెవరు?. ప్రస్తుత సీఎస్ రామకృష్ణారావు పదవీ కాలం మార్చి 31తో ముగియనుండడంతో.. తదుపరి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎవరనేది ఆసక్తికరంగా మారింది. ప్రస్తుత సీఎస్ పదవీ కాలాన్నే పొడిగిస్తారా? లేక కొత్తవారిని ఎంపిక చేస్తారా? అనే చర్చ సెక్రెటరియట్ వర్గాల్లో జోరుగా సాగుతున్నది. రామకృష్ణారావు గతేడాది ఆగస్టు నెలాఖరులో రిటైర్డ్ కాగా.. కేంద్రం ఆయన పదవీ కాలాన్ని ఏడు నెలల పాటు పొడిగించింది. అయితే ఈ మార్చి నెలాఖరుకు రామకృష్ణారావు పదవి కాలం ముగుస్తుంది. అయినప్పటికీ మరి కొంతకాలం తనను పొడిగించాలంటూ ప్రస్తుత సీఎస్... సీఎం రేవంత్ రెడ్డినీ కోరుతున్నారు. ఇదిలా ఉంటే... మరోవైపు సీఎస్ పదవిని దక్కించుకునేందుకు ఐఏఎస్ లు పెద్ద ఎత్తున లాబీయింగ్ చేస్తున్నట్లు తెలిసింది.1991 బ్యాచ్ కు చెందిన సిఎస్ రామకృష్ణారావు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఆర్థిక శాఖ బాధ్యతలు నిర్వహించారు. గత ఏడాది ఆగస్టులో ఆయన రిటైర్ అయ్యారు. ఆర్థిక శాఖలో ఆయన చేసిన సేవలు, ఆర్థికంగా రాష్ట్రాన్ని ముందుకు నడిపించడంలో తనకున్న అనుభవం తోడ్పడుతుందన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఆయనను కాంగ్రెస్ ప్రభుత్వం సీఎస్‌గా నియమించింది. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హయాంలో రామకృష్ణారావు కలెక్టర్ గా సైతం పనిచేశారు. తెలంగాణ ప్రభుత్వం బీఆర్ఎస్, కాంగ్రెస్ హయాంలో రాష్ట్ర బడ్జెట్ ను 14సార్లు అసెంబ్లీలో ప్రవేశ పెట్టడంలో ఫైనాన్స్ ప్రిన్సిపాల్ సెక్రెటరీగా కీలకమైన పాత్ర పోషించారు సిఎస్ రామకృష్ణారావు. గత ఏడాది అక్టోబర్ 1 నుంచి 7 నెలల పాటు అంటే... ఈ మార్చి 31 వరకు సీఎస్ గా రామకృష్ణారావు కొనసాగుతున్నారు. పరిపాలనపరంగా చర్యలు చేపట్టిన రాష్ట్రానికి కావలసినంత రెవెన్యూ రాబట్టడంలో ఆశించిన స్థాయిలో రామకృష్ణారావు పనిచేయలేకపోయారని భావనతో రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు ఉన్నట్టు సమాచారం.ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ప్రభుత్వం కొత్త సీఎస్ ను నియమించబోతుంది. దీంతో పోటీలో సీనియర్లు ఉన్నారు. ఇక్కడ సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రులకు సైతం సన్నిహితంగా ఉంటూ... ఢిల్లీలో కూడా లాబీయింగ్ చేస్తున్నారు. మరోవైపు సీఎస్ పీఠాన్ని దక్కించుకునేందుకు సీనియర్ ఐఏఎస్ అధికారులు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. కొందరైతే రామకృష్ణారావు పదవీ కాలాన్ని పొడగించవద్దని గతంలో, ఇప్పుడు ఫిర్యాదులు చేసినట్లు తెలిసింది. మరికొందరు పదవిని తమకు ఇవ్వాలని పెద్ద ఎత్తున లాబీయింగ్ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతున్నది. ప్రస్తుతం స్పెషల్ సీఎస్ లు 1992 బ్యాచ్ కు చెందిన జయేశ్ రంజన్, సభ్యసాచి ఘోష్, వికాస్ రాజ్ రేసులో ఉన్నట్లు తెలిసింది. ఇందులో ఓ ఆఫీసర్ ఈ మధ్య ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ లోని పలువురు నేతలను కలిసి సీఎస్ పదవి ఇప్పించాలని కోరినట్లు సమాచారం. వికాస్ రాజ్ 2023 లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలను అత్యంత సమర్థవంతంగా నిర్వహించిన ఘనతను దక్కించుకున్నారు. ఎక్కడ కూడా వివాదాస్పద లేకుండా తన పరిధిలో ఆయా శాఖలో మార్పులు తీసుకొస్తూ పరిపాల సౌలభ్యాన్ని మెరుగుపరిచారు సీనియర్ ఐఏఎస్ అధికారి వికాస్ రాజ్. 2028 మార్చ్ వరకు అంటే 2 ఏళ్ల పదవి కాలం ఉంది. అనుభవపరంగా , సీనియారిటీ పరంగా రాష్ట్ర పరిస్థితులు తెలిసిన వ్యక్తికి, ఆర్థికంగా రాష్ట్రాన్ని ముందుకు నడిపించడంలో వ్యూహాలను కలిగి ఉన్న సీనియర్ ఐఏఎస్ అధికారికి ఈసారి సిఎస్ గా అవకాశం దక్కుతుందని చర్చ జరుగుతోంది.

## సెక్యూరిటీ టెండర్లలో నిబంధనల ఉల్లంఘన....

### సిపిఐ మందమర్రి పట్టణ కార్యదర్శి కామెర దుర్గ రాజ్...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియాలో 90మంది అవుట్ సోర్సింగ్ సెక్యూరిటీ గార్డుల కేటాయింపు కోసం నిర్వహించిన టెండర్లలో భారీ అక్రమాలు జరుగుతున్నాయని సిపిఐ పట్టణ కార్యదర్శి కామెర దుర్గ రాజ్ ఆరోపించారు.రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి అర్హత లేని సంస్థలకు టెండర్లు కట్టబెట్టేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారని ఆయన విమర్శించారు.శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతు మాధవ్ సెక్యూరిటీ సర్వీస్,తిరంగ సెక్యూరిటీ అండ్ అవుట్ సోర్సింగ్ సర్వీసెస్ సంస్థలకు సరైన ధృవీకరణ పత్రాలు లేవని పేర్కొన్నారు.అధికార పార్టీకి చెందిన మంత్రులు,నేతల అండతో అధికారులపై ఒత్తిడి తెచ్చి ఫైళ్లను వేగంగా కదిలిస్తున్నారని ఆరోపించారు.ఎల్1 కాంట్రాక్టర్ టెండర్ డ్రా పద్ధతిలో ఎంపికైన తర్వాత హోమ్ డిపార్ట్మెంట్ కు చెందిన పసరా లైసెన్స్ ను ఒక్క రోజులోనే సృష్టించి సమర్పించారని తెలిపారు.వర్క్ ఆర్డర్ తేదీలు,జీఎస్టి వివరాలు పొంతన లేకుండా ఉన్నాయని,ఈఎస్ఐ,పిఎఫ్ బిల్లులు,బ్యాంక్ స్టేట్మెంట్లను నిశితంగా పరిశీలించాలని డిమాండ్ చేశారు.ఎల్2 కాంట్రాక్టర్ కు సంబంధించి ఫైళ్ళను సంబంధిత అధికారులు నిశితంగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న సర్పంచ్ మేదరి వీరప్రతాప్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 20 :ఇఫ్తార్ విందులో పాల్గొన్న సర్పంచ్ మేదరి వీరప్రతాప్ ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 20 : కారేపల్లి లో పవిత్ర రంజాన్ మాసంలో మొదటి శుక్రవారం సందర్భంగా కారేపల్లి లోని జామా మసీదులో స్థానిక ముస్లిం సోదరులకు సర్పంచ్ మేదరి టోనీ ఒక పొద్దు తర్వాత పండ్లను ఇఫ్తార్ విందులో ఇచ్చి ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ లో పాల్గొని ఆ అల్లా ఆశీర్వాదము మన గ్రామం పై , గ్రామ ప్రజల అందరిపై ఉండాలని ప్రార్థనలో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో జామే మసీద్ చైర్మన్ మునీర్ పటేల్, శంషుద్దీన్, మైనార్టీ మండల అధ్యక్షుడు తాజుద్దీన్, బాబురావు సార్,ఏడవ వార్డు మెంబర్ యాకూబ్ అలీ, కైరుద్దీన్, తదితర ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ముస్లిం సోదరి సోదరులకు శుభాకాంక్షలు..

ముస్లింలకు అత్యంత పవిత్రమైన రంజాన్ మాసం ఫిబ్రవరి 19వ తేదీ నుండి ప్రారంభమవుతున్న సందర్భంగా పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకురాలు శాప్ డైరెక్టర్ కొవ్వాసు. జగదీశ్వరి, నియోజకవర్గంలోని ముస్లిం సోదర సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసం ఆధ్యాత్మికత, నియమ నిష్ఠలు, దాతృత్వం, పరస్పర సహకారం వంటి మహోన్నత విలువలకు ప్రతీక అని శాప్ డైరెక్టర్ కొవ్వాసు. జగదీశ్వరి, పేర్కొన్నారు. నెల రోజులపాటు ఉపవాస దీక్షలు పాటించడం ద్వారా స్వీయ నియంత్రణ, సహనం, వినయం పెంపొందుతాయని, ఇది మనిషిలోని చెడు ఆలోచనలను తొలగించి మంచి మార్గంలో నడిపిస్తుందని ఆయన తెలిపారు. ఉపవాసం కేవలం ఆహార నియమం మాత్రమే కాకుండా మనసును, ఆత్మను శుద్ధి చేసుకునే ప్రక్రియ అని చెప్పారు. సమాజంలో శాంతి, సామరస్యాలు నెలకొనేందుకు రంజాన్ మాసం ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు. పేదల పట్ల కరుణ చూపడం, అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడం, అన్నదానం, సేవా కార్యక్రమాలు నిర్వహించడం వంటి సద్గుణాలు ఈ పవిత్ర మాసం ద్వారా బలపడతాయని పేర్కొన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, nearApple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499